RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ తల్లి



ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :254 గురువారం, జనవరి 08, 2026, పేజీలు -20 వెల :5/-

# సంక్రాంతి సందర్భంగా కైట్ అండ్ స్వీట్ ఫెస్టివల్

- అన్ని చెరువుల వద్ద కైట్ ఫెస్టివల్
- ప్రపంచ పర్యాటకంగా తెలంగాణ అభివృద్ధి
- అధికారులతో కలసి సమీక్షించిన మంత్రి జూపల్లి

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** ఈ సంక్రాంతి పండుగను సంప్రదాయం, సంస్కృతి పరిరక్షణకు అనుగుణంగా ఘనంగా జరుపుతున్నామని తెలంగాణ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. రాష్ట్ర టూరిజాన్ని ప్రమోట్ చేయడానికి ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. జనవరి 13 నుంచి 17 వరకు 'కైట్ అండ్ స్వీట్ ఫెస్టివల్' పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ ఫెస్టివల్‌లో 19 దేశాల నుంచి 40 మంది అంతర్జాతీయ కైట్ ప్లయర్స్, అదేవిధంగా మన దేశంలోని 15 రాష్ట్రాల కైట్ ప్లయర్స్ పాల్గొంటున్నారని తెలిపారు. ఈ ఉత్సవంలో వివిధ రాష్ట్రాలకు చెందిన స్వీట్ స్టాల్‌లు కూడా ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. జనవరి 16 నుంచి 18 వరకు హాట్ ఎయిర్ బెలూన్ షో కోసం ఏవియేషన్ అనుమతి ఇప్పటికే తీసుకున్నామన్నారు. ఈ బెలూన్ షో బుకింగ్ కోసం ఆన్‌లైన్ సౌకర్యం కూడా ఏర్పాటు చేశామని తెలిపారు. గచ్చిబౌలి స్టేడియంలో పగలు గోల్ఫ్ కోర్స్, పరేడ్ గ్రౌండ్‌లో నైట్ డ్రోన్ షోలు కూడా ఉంటాయన్నారు. -మిగతా2లో






# ఖమ్మం జిల్లా మంత్రులపై కేటీఆర్ తీవ్ర ఆగ్రహం



జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు కమీషన్లు వసూలు చేస్తున్నారని ఆరోపణ

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన రెండేళ్లకు సర్పంచ్ ఎన్నికలు జరిగాయని వెల్లడి

బీఆర్ఎస్ 40 శాతం సర్పంచ్‌లను గెలుచుకుందని వెల్లడి

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** ఖమ్మం జిల్లాకు చెందిన మంత్రులపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఖమ్మం జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు 30 శాతం కమీషన్లు వసూలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. -మిగతా2లో

# హామీలను విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం

- 'బాకీ కార్డుల'ను ఆవిష్కరించిన శ్రీనివాసగౌడ్



**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** మహబూబ్‌నగర్ జిల్లా హన్వాడ మండల కేంద్రంలో మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్ 'బాకీ కార్డుల'ను ఆవిష్కరించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చాక అమలు చేయకుండా విఫలమైనదని ఆరోపించారు. మహిళలకు, వృద్ధులకు, వికలాంగులకు పెన్షన్లు, కళ్యాణ లక్ష్మి, -మిగతా2లో

# ఐ బొమ్మ రవికి కోర్టులో చుక్కెదురు

- ఐదు కేసుల్లో బెయిల్‌ను తిరస్కరించిన నాంపల్లి కోర్టు

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** పైరసీ వెబ్‌సైట్ 'ఐబొమ్మ' నిర్వాహకుడు ఇమంది రవికి నాంపల్లి కోర్టులో చుక్కెదురైంది. అతడి బెయిల్ పిటిషన్లను న్యాయస్థానం కొట్టివేసింది. హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఐదు కేసుల్లో బెయిల్ ఇవ్వాలని రవి కోర్టును ఆశ్రయించాడు. కేసు ప్రస్తుతం దర్యాప్తు దశలో ఉందని పోలీసులు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. అతడికి విదేశాల్లో పౌరసత్వం ఉందని..బెయిల్ ఇస్తే 2




# గిరిజన సంక్షేమానికి కృషి

ఎప్పుడూ లేనంతగా నిధుల కేటయింపు

రాష్ట్రస్థాయి క్రీడా పోటీలను ప్రారంభించిన సీతక్క



**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** గిరిజనలు సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తోందని, గతంలో ఎప్పుడూ లేని విధంగా రేవంత్ నాయకత్వంలోని ఇందిరమ్మ ప్రభుత్వం పాటుపడుతోందని మంత్రి సీతక్క అన్నారు. ములుగు జిల్లా ఏటూరు నాగారం ఐటీడీఏ పరిధిలో గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలను నిర్వహిస్తున్నారు. ఈ పోటీలను మంత్రి సీతక్క ముఖ్య అతిథిగా హాజరై క్రీడలకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని అన్నారు. చదువులతో పాటు క్రీడల్లోనూ రాణించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ పీవో చిత్రామిశ్రా, స్థానిక డీడీ దబ్బకట్ల -మిగతా2లో

# మున్సిపల్ ఎన్నికల్లో బిజెపిని ఆదరించండి

కేంద్రమంత్రి బండి సంజయ్ వినతి



**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** బిజెపితోనే రాష్ట్రంలో అభివృద్ధి సాధ్యమని, డబుల్ ఇంజిన్ సర్కార్ వల్లనే రాష్ట్రం పురోగమనిస్తుందని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. నరేంద్రమోడీ నాయకత్వంలో భారత్ ఉజ్వలంగా ఉందన్నారు. తెలంగాణలో కూడా భవిష్యత్ బాగుండాలని కోరుకుంటున్నామని అన్నారు. జమ్మికుంట, హుజురాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో భాజపాకు అవకాశం ఇవ్వాలని,అభివృద్ధి చేసి చూపిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఇటీవలి పంచాయితీ ఎన్నికల్లో పలుచోట్ల బిజెపి బలం చాటిందన్నారు. మున్సిపల్ ఎన్నికల్లోనూ బిజెపిని ఆశీర్వదించాలన్నారు. -మిగతా2లో

# వీధి కుక్కల కేసు విచారణలో సుప్రీం కీలక వ్యాఖ్యలు



- కుక్క ఏ మూడ్ లో ఉందో ఎవరూ ఊహించలేరన్న సుప్రీం ధర్మాసనం
- కరిచినా, కరవకున్నా కుక్కల వల్ల రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని వ్యాఖ్య
- వీధుల్లో, స్కూల్స్, విద్యా సంస్థల పరిసరాల్లో కుక్కలు ఉండాల్సిన అవసరమేంటని ప్రశ్న

2

# ఫిబ్రవరి1న బడ్జెట్‌పై సందిగ్ధం

ఆదివారం కావడంతో కొంత చర్చ

త్వరలోనే దీనిపై స్పష్టత వచ్చే అవకాశం

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** పార్లమెంట్ బడ్జె సమావేశాలు జనవరి 31 నుంచి ప్రారంభం కానున్నాయి. అలాగే బడ్జెట్ ప్రతిపాదనలను ఫిబ్రవరి1న ప్రవేశ పెడతారు. ఈ ఏడాది కేంద్ర బడ్జెట్ ఫిబ్రవరి 1వ తేదీ ఆదివారం రావడంతో అదే రోజు ప్రవేశపెడతారా?అనే చర్చ జరుగుతోంది. -మిగతా2లో

# విషాదాంతం అయిన ప్రేమజంట జీవితం

- ఉరేసుకుని ప్రేమికురాలు బలవన్మరణం
- తట్టుకోలేక ప్రియుడు కూడా ఆత్మహత్య
- ఇరు కుటుంబాల్లో పెను విషాదం

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** ప్రియురాలి మరణాన్ని తట్టుకోలేక ప్రియుడు పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన హయత్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బ్రాహ్మణపల్లె గ్రామంలో చోటుచేసుకుంది. మంగళవారం రంగారెడ్డి జిల్లా యాచారం మండలం మేడిపల్లిలో పూజ అనే 17 ఏళ్ల యువతి ఉరి వేసుకొని -మిగతా2లో



# ఢిల్లీలో కాలుష్యానికి తోడు చలి తీవ్రత

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** ఢిల్లీలో గాలి నాణ్యతలు పడిపోయాయి. చలి తీవ్రత కూడా పెరిగింది. బుధవారం ఉదయం, మధ్యాహ్నం దట్టమైన పొగమంచు కురవడంతో భారత వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్‌ని జారీ చేసింది. బుధవారం ఉదయం ఢిల్లీలో ఎక్యూఐ 336 స్థాయి వద్ద నమోదైంది.దీంతో వీటి స్థాయిల్ని కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి 2



# 50 కోట్ల జిఎస్టీ పన్ను ఎగవేత

ఆరెంజ్ డైరెక్టర్ సునీల్ కుమార్ అరెస్ట్

ట్రిలియన్ లీడ్ ఫ్యాక్టరీ ఎంపి చేతన్ కూడా అరెస్ట్

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** జీఎస్టీ పన్ను ఎగవేత కేసులపై డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ జీఎస్టీ ఇంటెలిజెన్స్ హైదరాబాద్ జోనల్ యూనిట్ దాడులను మరింత ముమ్మరం చేసింది. డేటా అనలిటిక్స్, అంతర-ఏజెన్సీ సమన్వయంతో సేకరించిన ప్రత్యేక సమాచారంతో, -మిగతా2లో



# మసీదు కూల్చివేతపై ఒవైసీ ఆగ్రహం

-శంభాజీనగర్‌లో వక్ఫ్ భూమిలో ఉన్న మసీదు కూల్చివేతపై ఒవైసీ ఆగ్రహం

-ఢిల్లీలోని మసీదు సమీపంలో కూల్చివేతలను కూడా తప్పుబట్టిన వైనం

-వక్ఫ్ గెజిట్ నోటిఫికేషన్ ను కోర్టుకు సమర్పించాలని వక్ఫ్ బోర్డుకు సూచన

2

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నినాదం



# సంక్రాంతి సందర్భంగా కైట్ అండ్ స్వీట్ ఫెస్టివల్

**-మొదటిపేజీ తరువాయి:** చెరువుల పరిరక్షణ లక్ష్యంగా నగరంలోని అన్ని చెరువుల వద్ద కైట్ ఫెస్టివల్ కార్యక్రమం జరుగుతుందని మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు. పర్యాటకం అంటే కేవలం వినోదం కాదు, ఇది రాష్ట్ర ఆర్థిక రంగానికి చుక్కాని. ఇది ప్రత్యక్షంగా, పరోక్షంగా వాణిజ్య కార్యకలాపాలకు ఊతమిస్తూ రెవెన్యూను, విదేశీ మారక ద్రవ్యాన్ని ఆర్జిస్తుంది. పర్యాటకం ప్రత్యక్షంగా, పరోక్షంగా వివిధ రంగాలను ప్రభావితం చేస్తుంది. స్థానికులకు ఉద్యోగ, ఉపాధి కల్పనకు అవకాశమిస్తుంది. ప్రపంచాన్ని కొత్తగా చూడటం ఎలాగో నేర్పుతుంది. హోటళ్లు, రవాణా, రిటైల్ షాపులు దీనివల్ల భారీగా లబ్ది పొందుతాయి. అంతేకాదు.'క్రాస్ కల్చరల్ ఇంటరాక్షన్'- అంటే వివిధ సంస్కృతులు, సంప్రదాయాలు, నేపథ్యాలు ఉన్నవారి మధ్య బంధం బలపడేలా చేస్తుందని మంత్రి అభిప్రాయపడ్డారు. పర్యాటకుల కోసం ఏర్పాటు చేసే రహదారులు, ఎయిర్‌పోర్టులు, తాగునీరు, పారిశుధ్య సేవల అభివృద్ధి స్థానిక ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తుంది. నూతన పర్యాటక విధానం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రవ్యాప్త సమతుల్య అభివృద్ధి కోసం 27 ప్రత్యేక పర్యాటక ప్రాంతాలను గుర్తించాం అని జూపల్లి అన్నారు. టూరిజం కాంక్లేవ్, గ్లోబల్ సమ్మిట్ ద్వారా 22,324 కోట్ల పెట్టుబడి ఒప్పందాలు జరిగాయి. దీని ద్వారా సుమారు 90,000 ఉద్యోగాల కల్పనే మా లక్ష్యం అన్నారు. బతుకమ్మ ఉత్సవాల్లో 19.44 మీటర్ల అతిపెద్ద బతుకమ్మ, 1,354 మంది మహిళలతో నృత్యం ద్వారా రెండు గిన్నిస్ రికార్డులు సాధించి తెలంగాణ ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేశామన్నారు. మిస్ వరల్డ్ వేడుకలు, గ్లోబల్ సమ్మిట్‌ల నిర్వహణతో తెలంగాణ పెట్టుబడులకే కాదు, వ్యాపారానికి, పర్యటనకు అత్యంత 'సురక్షితమైన రాష్ట్రం' అని నిరూపించాం అన్నారు. మన పండుగలు ప్రపంచ పర్యాటకులను ఆకర్షిస్తున్నాయి. ఈ సంక్రాంతికి 'అతిథి దేవోభవ' అనే ఆత్మీయ సంస్కారంతో ఆతిథ్య రంగం సిద్ధంగా ఉందన్నారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో జరిగే ఈ ఉత్సవంలో ఇండోనేషియా, ఆస్ట్రేలియా, కెనడా, శ్రీలంక, కంబోడియా, థాయిలాండ్, కొరియా, జపాన్, పోర్చుగల్, వియత్నాం, మలేషియా, ఇటలీ, స్విట్జర్లాండ్, అల్జీరియా, సింగపూర్, రష్యా, ఉక్రెయిన్ / ఫ్రాన్స్ వంటి 19 దేశాలకు చెందిన 40 మంది అంతర్జాతీయ కైట్ ఫ్లయర్స్, అలాగే భారతదేశంలోని 15 రాష్ట్రాల నుండి 55 మంది జాతీయ కైట్ ఫ్లయర్స్ పాల్గొంటారు. రాత్రి వేళ ఆకాశంలో వెలుగులు విరజిమ్మే 'నైట్ ఫ్లయింగ్'కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణ కానుందని అన్నారు. తెలంగాణ స్థానిక సంస్కృతిని ప్రోత్సహించేలా రాష్ట్ర సాంప్రదాయ కళా రూపాలతో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడతాయి. వేదిక వద్ద సుమారు 100 చేనేత, హస్తకళల స్టాల్స్, తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాల రుచులతో కూడిన 60 ఫుడ్ కోర్టులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. కల్చర్ లాంగ్వేజ్ ఇండియన్ కనెక్షన్స్ సహకారంతో జరిగే ఈ ఉత్సవంలో ఇతర రాష్ట్రాలు, దేశాల నుండి వచ్చి హైదరాబాద్ లో స్థిరపడిన వారు తమ ఇళ్లలో తయారు చేసిన 1,200 కంటే ఎక్కువ రకాల మిఠాయిలనుప్రదర్శిస్తారని అన్నారు. పర్యాటక శాఖ ఆధ్వర్యంలో జనవరి 16 నుండి 18 వరకు నిర్వహించ బడుతుందన్నారు. ఐరోపా దేశాలకు నుంచి వచ్చే ప్రతినిధులతో అంతర్జాతీయ స్థాయి 15 బెలూన్లతో ప్రదర్శన. ఉదయం పూట హైదరాబాద్ శివార్లలో, సాయంత్రం వేళ పరేడ్ గ్రౌండ్స్‌లో 'నైట్ గ్లో బెలూన్స్' ప్రదర్శన ఉంటుందన్నారు. జనవరి 16 / 17 తేదీల్లో గచ్చిబౌలి స్టేడియంలోఅత్యాధునిక డ్రోన్లు, మల్టీ-కలర్ ఎఇడి లైట్లు, గగనతల విన్యాసాలతో ఈ షో సాగనుంది. ఇది భారతీయ సాంస్కృతిక వారసత్వం నుండి ఆధునిక ఆవిష్కరణల వరకు సాగిన ప్రయాణాన్ని ప్రతిబింబిస్తుంది. హైదరాబాద్ - సోమశిల - శ్రీశైలం సర్క్యూట్‌లో పూర్తిస్థాయి హెలీ టూరిజం సేవలు అందుబాటులోకి వస్తాయి. నాగార్జున సాగర్, సోమశిల, బస్వాపూర్ ప్రాంతాలను ప్రపంచ స్థాయి వెడ్డింగ్ డెస్టినేషన్లుగా తీర్చిదిద్దడం లక్ష్యంగా పెట్టుకుందని అన్నారు. హైదరాబాద్‌ను గ్లోబల్ మెడికల్ టూరిజం హబ్‌గా మార్చడానికి ప్రత్యేక సొసైటీ స్థాపన చేస్తున్నామని అన్నారు. పర్యాటకుల భద్రత కోసం 'టూరిస్ట్ పోలీస్' అందుబాటులోకి వస్తుందన్నారు. పర్యాటకం అంటే కేవలం సందర్శన కాదు, అది ఒక అనుభూతి. అది మనల్ని మూసధోరణుల నుంచి బయటపడేలా చేసి, మానసిక వికాసానికి, ఉత్సాహానికి దోహదపడుతుంది. వారసత్వ కట్టడాల పరిరక్షణ, వన్యప్రాణుల సంరక్షణ మా ప్రభుత్వ బాధ్యత. మన పర్యాటకానికి యువత, టెక్కీలు, మీడియా, సెలబ్రిటీలు మరియు ఇన్‌ఫ్లుయెన్సర్లు రాయబారులుగా మారి... 'తెలంగాణ జరూర్ ఆనా' అంటే తెలంగాణకు తప్పక రండి అనే ఆత్మీయ పిలుపును ప్రపంచానికి చాటాలని కోరుతున్నట్లు వెల్లడించారు. పర్యాటకంపై అధికారులతో మంత్రి సమీక్షించి వివరాలు వెల్లడించారు.

# వీధి కుక్కల కేసు విచారణలో సుప్రీం కీలక వ్యాఖ్యలు

**-మొదటిపేజీ తరువాయి:** వీధి కుక్కలు ఎప్పుడు కరుస్తాయనే విషయం ఎవరూ ఊహించలేరని, వాటి మూడ్ ను అర్థం చేసుకోలేరని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. వీధుల్లో సంచరించే కుక్కలు తరచూ వాహనాలకు అడ్డుపడి ప్రమాదాలకు కారణమవుతున్నాయని గుర్తుచేసింది. ఈ మేరకు జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతా, జస్టిస్ ఎన్వీ అంజారియాలతో కూడిన సుప్రీం ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. ఢిల్లీలో వీధి కుక్కలను షెల్టర్ హోంలకు తరలించాలంటూ గతంలో ఇచ్చిన ఆదేశాలపై దాఖలైన పిటిషన్ ను ధర్మాసనం ఈ రోజు విచారించింది. ఈ సందర్భంగా పిటిషనర్ తరఫున సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ వాదనలు వినిపిస్తూ.. వీధుల్లో తిరిగే కుక్క కరుస్తుందని భావించినపుడు స్థానికులు అధికారులకు సమాచారం అందించాలని చెప్పారు. అధికారులు ఆ శునకాన్ని తీసుకువెళ్లి స్టెరిలైజ్ చేసి వదిలిపెడతారని అన్నారు. దీనిపై ధర్మాసనం స్పందిస్తూ.. స్టెరిలైజ్ చేశాక మనుషులను కరవకుండా వాటికి కౌన్సిలింగ్ ఇవ్వాలని చెప్పడం మర్చిపోయినట్టున్నారని వ్యాఖ్యానించింది. మనుషులను కరవడం మాత్రమే కాదు.. వీధుల్లో కుక్కలు పరిగెత్తడం వల్ల వాహన ప్రమాదాలు జరిగే అవకాశం కూడా ఉందని ధర్మాసనం గుర్తు చేసింది. ప్రమాదం జరిగాక చికిత్స తీసుకోవడం కన్నా ముందే జాగ్రత్త పడడం మంచిదని ధర్మాసనం అభిప్రాయపడింది. వీధుల్లో, స్కూళ్లు, విద్యాసంస్థల చుట్టుపక్కల కుక్కలు సంచరించాల్సిన అవసరం ఏంటని ధర్మాసనం ప్రశ్నించింది. వీధుల్లో సంచరించే ప్రతీ కుక్క మనుషులను కరవకపోవచ్చు కానీ రోడ్లపై అవి అడ్డదిడ్డంగా పరుగులు పెట్టడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం మాత్రం ఉందని ధర్మాసనం పేర్కొంది.

# ఫిబ్రవరి 1న బడ్జెట్‌పై సందిగ్ధం

**-మొదటిపేజీ తరువాయి:** అలా కానట్లయితే 2న ప్రవేశ పెట్టే అవకాశం కూడా ఉంటుంది. అయితే దీనిపై స్పష్టత రావాల్సి ఉంది. వారాంతాల్లో బడ్జెట్ ప్రవేశపెట్టడం కొత్తేమీ కాదు. తొలిసారిగా 2016లో అప్పటి ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ వార్షిక బడ్జెట్‌ను ఆదివారమే ప్రవేశపెట్టారు. ఆ తరువాత 2025లోనూబడ్జెట్‌ను నిర్మలా సీతారామన్ శనివారం ప్రవేశపెట్టారు. 2020లో కరోనా సమయంలోనూ, అంతకు ముందు 2012 మే 13న ఆదివారం పార్లమెంట్ సమావేశం జరిగింది. ఈ లెక్కన పార్లమెంటరీ సంప్రదాయాలను అనుసరిస్తే, ఆదివారం కూడా బడ్జెట్‌ను ప్రవేశపెట్టే అవకాశం లేకపోలేదు. గతంలో కేంద్ర బడ్జెట్‌ను ఫిబ్రవరి చివరిరోజున సమర్పించేవారు. దీనివల్ల బడ్జెట్ ఆమోద పక్రియ ఆలస్యమయ్యేది. దీంతో కొత్త ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికానికి ప్రభుత్వ ఖర్చుల కోసం కన్సాలిడేటెడ్ ఫండ్ నుంచి నిధులను ఉపసంహరించు కునేందుకు వీలుగా పార్లమెంట్ 'ఓట్ ఆన్ అకౌంట్'ను ఆమోదిం చాల్సి వచ్చేది. పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీలు శాఖాపరమైన డిమాండ్లను వివరంగా పరిశీలించిన తరువాత, మిగిలిన సంవత్సరానికి పూర్తి బడ్జెట్‌ను ఆమెదించే వారు. ఇది తీవ్ర జాప్యాలకు దారితీస్తుండ టంతో.. దీన్ని నివారించేందుకు 2017లో అప్పటి ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ బడ్జెట్ తేదీని ఫిబ్రవరి 1కి మార్చారు. దీనివల్ల ఏప్రిల్ 1న ఆర్థిక సంవత్సరం ప్రారంభానికి ముందే అంటే మార్చి 31లోపే బడ్జెట్ ఆమోద పక్రియ పూర్తి చేయడానికి పార్లమెంటుకు తగినంత సమయం లభిస్తుంది. ఈక-రమంలో ఈ యేడాది కూడా ఫిబ్రవరి 1ననే బడ్జెట్ ప్రవేశ పెట్టడానికి అభ్యంతరం ఉండకపోవచ్చు. ఇకపోతే ఇప్పటికే ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ బడస్జెట్ కసరత్తు మొదలు పెట్టారు. వివిధ శాఖలనుంచి నివేదికలు తెప్పించుకున్నారు.

# విషాదాంతం అయిన ప్రేమజంట జీవితం

**-మొదటిపేజీ తరువాయి:** తమ బిడ్డ ఆత్మహత్యకు కారణం అదే గ్రామానికి చెందిన సిద్దగోని మహేష్ అని మృతురాలి బంధువులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో బుధవారం మహేష్ కూడా ఆత్మహత్య చేసుకున్నాడు. రంగారెడ్డి జిల్లా బ్రాహ్మణపల్లె సమీపంలో ఒంటిపై పెట్రోల్ పోసుకొని.. నిప్పంటించుకుని తీవ్ర గాయాలతో మృతి చెందాడు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. గతంలో కూడా వీరిద్దరు పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నంకు పాల్పడి కోలుకున్నారు. గత కొంతకాలంగా మహేష్, పూజ ప్రేమించుకున్నట్లు సమాచారం. ఇలా ప్రేమ కారణంగా అనేక మంది యువతీ యువకులు క్షణికావేశంలో ప్రాణాలు తీసుకుంటున్నారు. కొందరు హత్య చేస్తుండగా.. మరికొందరు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ప్రేమలో మోసపోయామని కొందరు, పెద్దలు ఒప్పుకోలేదని మరికొందరు ఇలా తమ నూరేళ్ల జీవితాన్ని అర్ధాంతరంగా ముగిస్తున్నారు. :వారిద్దరు ఒకరినొకరు ప్రేమించుకున్నారు. జీవితాంతం కలిసి జీవించాలని కలలు కన్నారు. అందుకు పెద్దలు ఒప్పుకోలేదు. దీంతో ఒకరు లేకుండా మరొకరు ఉండలేక చావే శరణ్యమని భావించారు. ఉరేసుకొని ప్రియురాలు పెట్రోల్ పోసుకొని నేడు ప్రియుడు ఇద్దరు బలవన్మరణానికి పాల్పడ్డారు. క్షణికావేశంతో రెండు నిండు ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి. దీంతో రెండు కుటుంబాల్లో తీవ్ర విషాదం నెలకొంది.రంగారెడ్డ జిల్లా యాచారం మండల పరిధిలోని మేడిపల్లి గ్రామంలో పోతురాజు అలివేలు కూతురు పోతురాజు పూజ (16)అనే విద్యార్థిని ఇబ్రహీంపట్నంలోని కార్తికేయ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నది. పూజా తండ్రి పదహారేళ్ల క్రితం మృతి చెందడంతో అప్పటినుంచి తన తల్లి అలివేలు కుమారుడు కుమార్తె ఇరువురిని పెంచి పోషించింది. అదే గ్రామానికి చెందిన సిద్ధగోని యాదయ్య కుమారుడు సిద్ధగోని మహేష్ (20) గత నాలుగు ఐదు నెలలుగా ఒకరినొకరు ప్రేమించుకుంటున్నారు. విషయం ఇరు కుటుంబాల్లో తెలవడంతో వీరిని గత కొన్ని రోజులుగా కలుసుకోకుండా చేశారు. దీంతో ఇటీవలే మహేష్ పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకోవాలనుకున్నాడు. కొన్ని రోజులు దవాఖానాలో చికిత్స పొంది ప్రాణాలతో బయటపడ్డాడు. మహేష్ పురుగుల మందు తాగిన విషయాన్ని తెలుసుకున్న పూజ సైతం మందు తాగి ఆత్మహత్య చేసుకోవడానికి యత్నించింది. ఆమె సైతం ప్రాణాలతో బయటపడింది. పెళ్లి చేసుకోకుంటే చస్తానని మహేష్ ఫోన్ చేసి చెప్పడంతో...పూజ మానసిక ఒత్తిడికి గురైంది. తన ప్రియుడు ఆత్మహత్య చేసుకుంటాడేమోనని దిగులుతో తానే మంగళవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉదయం ఎనిమిది గంటలకు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. పూజ మృతి చెందడంతో గ్రామంలో కొద్దిసేపు ఆందోళన నెలకొంది. పోలీసుల రంగప్రవేశంతో పూజ మృతదేహాన్ని ఇబ్రహీంపట్నం మార్చురూకి తరలించి పోస్టుమార్టం నిర్వహించారు. సాయంత్రం మృతదేహాన్ని తీసుకొచ్చి పూడ్చిపెట్టారు. పూజ ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న విషయాన్ని తెలుసుకున్న మహేష్ బుధవారం హయత్ నగర్ పరిధిలో ఒంటిపై పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. దీంతో అటు పూజ ఇటు మహేష్ ఆత్మహత్య చేసుకుని చనిపోవడంతో మేడిపల్లి గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది. ఇరు కుటుంబాలలో రోదనలు మిన్నంటాయి. ఈ మేరకు కేసు దర్యాప్తులో ఉంది.

# మసీదు కూల్చివేతపై ఒవైసీ ఆగ్రహం

**-మొదటిపేజీ తరువాయి:** మహారాష్ట్రలోని శంభాజీనగర్‌లో వక్ఫ్ భూమిలో ఉన్న మసీదు కూల్చివేతపై ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ తీవ్రంగా స్పందించారు. అలాగే ఢిల్లీలోని తుర్క్‌మాన్ గేట్ దగ్గర ఫైజ్-ఎ-ఇలాహి మసీదు సమీపంలో జరిగిన కూల్చివేతలను కూడా ఆయన ఖండించారు. ఆ భూమి పూర్తిగా వక్ఫ్ బోర్డుదే అని స్పష్టం చేశారు.ఆర్ఎస్ఎస్ నేపథ్యం ఉన్న 'సేవ్ ఇండియా ఫౌండేషన్' పిటిషన్‌పై నవంబర్ 12న ఢిల్లీ హైకోర్టు తీర్పు ఇచ్చిందని, కానీ కోర్టు ఆదేశించిన సర్వేలో వక్ఫ్ బోర్డును ఒక పార్టీగా చేర్చకపోవడం ఆశ్చర్యకరమని ఒవైసీ అన్నారు. ఢిల్లీ వక్ఫ్ బోర్డు ఈ కేసులో జోక్యం చేసుకుని, వక్ఫ్ గెజిట్ నోటిఫికేషన్‌ను కోర్టుకు సమర్పించాల్సిందని సూచించారు. రివ్యూ పిటిషన్ వేయకపోవడంతో కోర్టు తప్పుడు నిర్ణయం తీసుకుందని, దీంతో వక్ఫ్ ఆస్తికి నష్టం జరిగిందని విమర్శించారు. 1947లో అది మసీదుగా ఉండేదని గుర్తుచేసిన ఒవైసీ... వక్ఫ్ బోర్డు, మసీదు నిర్వహణ కమిటీ వెంటనే సుప్రీంకోర్టును ఆశ్రయించాలని, వాస్తవాలు వివరించి స్టేటస్ కో తెచ్చుకోవాలని సలహా ఇచ్చారు. అంతేకాకుండా, ఉమర్ ఖలీద్, షర్జీల్ ఇమామ్‌లకు ఇన్ని రోజులైనా బెయిల్ ఇవ్వకపోవడంపై కూడా ఒవైసీ ఆశ్చర్యం వ్యక్తం చేశారు.

# గిరిజన సంక్షేమానికి కృషి

**-మొదటిపేజీ తరువాయి:** ఈ కార్యక్రమంలో ఐటీడీఏ పీవో చిత్రామిశ్రా, స్థానిక డీడీ దబ్బకట్ల జనార్దన్ తదితరులు పాల్గొన్నారు. ఇదిలావుంటే ఆదివాసీల ఆత్మగౌరవం, అస్తిత్వానికి ప్రతీకగా మేడారం జాతర రూపుదిద్దుకుంటుందని, జాతర పవిత్రతను కాపాడాలని మంత్రి సీతక్క సూచించారు. పూజారులు, ఆదివాసీ సంఘాల నాయకుల సమన్వయంతో జాతర విజయవంతం చేయాలన్నారు. జాతర నిర్వహణపై ఆదివాసీ సంఘాల నాయకులు తమ అభిప్రాయాలను తెలపాలని సూచించారు. కోట్లాది మంది భక్తుల విశ్వాసం మేడారం జాతర కలకలాం గుర్తుండిపోయేలా ఆలయ ప్రాంగణం రూపుదిద్దుకుంటుందని వెల్లడించారు. చిలకలగుట్ట నుంచి సమ్మక్కను తీసుకొచ్చేటప్పుడు ఆదివాసీ యువజన సంఘాలు సమన్వయం పాటించాలని, వలంటరీ సభ్యులకు, మహిళలకు ప్రత్యేకంగా సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలిపారు. జాతర సమయంలో ఇసుక లారీల రవాణాను పూర్తిగా నిలిపివేయనున్నట్లు వివరించారు. జాతరకు వచ్చే భక్తులు ఏ విధంగా దర్శనం చేసుకోవాలనే అంశంపై ప్రత్యే క రూట్ మ్యాప్ సిద్ధం చేయాలని అధికారులకు సూచించామని అన్నారు. గతంలో ఎప్పుడూ లేనంతగా జాతరకు ఏర్పాట్లు చేస్తున్నామని, అభివృద్ధిక శ్రీకారం చుట్టామని అన్నారు.

# ఖమ్మం జిల్లా మంత్రులపై కేటీఆర్ తీవ్ర ఆగ్రహం

**-మొదటిపేజీ తరువాయి:** ఖమ్మంలో నిర్వహించిన సర్పంచ్‌ల సన్మాన కార్యాక్రమంలో ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండేళ్ల తర్వాత సర్పంచ్ ఎన్నికలు జరిగాయని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 40 శాతం సర్పంచ్‌లను బీఆర్ఎస్ గెలుచుకుందని గుర్తు చేశారు. 420 హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేసిందని మండిపడ్డారు. ఖమ్మం జిల్లాకు చెందిన ఒక మంత్రి కార్పొరేటర్లను కాంగ్రెస్ పార్టీలో చేర్పించే పనిలో ఉన్నారని ఆరోపించారు.

# హామీలను విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం

**-మొదటిపేజీ తరువాయి:** మహిళలకు, వృద్ధులకు, వికలాంగులకు పెన్షన్లు, కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ పథకాల ద్వారా ఆర్థిక సహాయం, విద్యార్థులకు స్కూటీలు, రైతులకు రైతు భరోసా సహాయం మరియు రుణమాఫీ చేయకుండా ప్రజలకు బాకీ పడిందన్నారు. ఇచ్చిన మాట తప్పిన కాంగ్రెస్ నాయకులను ఎక్కడికక్కడ నిలదీయాలన్నారు. ఈ బాకీలు ఎప్పుడూ చెల్లిస్తారని ప్రభుత్వాన్ని ప్రశ్నించాలని పిలుపునిచ్చారు. ప్రజల పక్షాన బీఆర్ఎస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# ఐ బొమ్మ రవికి కోర్టులో చుక్కెదురు

**-మొదటిపేజీ తరువాయి:** బెయిల్ ఇస్తే దేశం దాటి వెళ్లిపోయే అవకాశం ఉందని తెలిపారు. విచారణ జరిపిన న్యాయస్థానం రవి బెయిల్ పిటిషన్లను కొట్టివేసింది. హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఐదు కేసుల్లో బెయిల్ ఇవ్వాలని ఐ బొమ్మ వెబ్‌సైట్ నిర్వాహకుడు ఇమ్మడి రవి ఇటీవల నాంపల్లి కోర్టును ఆశ్రయించాడు. ఈ బెయిల్ పిటిషన్లపై బుధవారం నాడు నాంపల్లి కోర్టు విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా తాను హైదరాబాద్ వదిలి వెళ్లనని.. పోలీసు విచారణకు సహకరిస్తానని రవి కోర్టుకు తెలిపారు. ఇకపై పైరసీ చేయనని మొర పెట్టుకున్నాడు. మరోవైపు కేసు దర్యాప్తు దశలో ఉన్నదని పోలీసులు కోర్టుకు తెలిపారు. అలాగే ఇమ్మడి రవికిరవికి పలు దేశాల్లో పౌరసత్వం ఉందని.. బెయిల్ ఇస్తే విదేశాలకు పారిపోయే అవకాశం ఉందని పోలీసులు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఇరువైపుల వాదనలు విన్న న్యాయస్థానం ఐబొమ్మ రవి అభ్యర్థనను తోసిపుచ్చింది. ఐదు కేసుల్లోనూ బెయిల్ ఇచ్చేందుకు తిరస్కరించింది. ఆ బెయిల్ పిటిషన్లను కొట్టివేసింది.

# మున్సిపల్ ఎన్నికల్లో బిజెపిని ఆదరించండి

**-మొదటిపేజీ తరువాయి:** కరీంనగర్ జిల్లా జమ్మికుంటలోని ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాల మైదానంలో నిర్మించనున్న సింథటిక్ ట్రాక్ స్థలాన్ని కేంద్రమంత్రి బండి సంజయ్ పరిశీలించారు. స్థల విషయమై ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రణాళిక అభివృద్ధి కమిటీతో సమీక్షించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కేంద్ర మంత్రిగా జమ్మికుంట, హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రులకు రూ.కోటి వ్యయంతో ఆధునిక పరికరాలను సమకూర్చానని చెప్పారు. ప్రభుత్వ స్థలాలను కబ్జా చేస్తే కఠిన చర్యలు చర్యలు తీసుకుంటామన్నారు. జమ్మికుంటలోని అంబేద్కర్ కాలనీ, హౌసింగ్ బోర్డ్ కాలనీ ముంపు ప్రాంతాలను కాపాడతానని, వరదకాలువ నిర్మాణాన్ని చేపడతామన్నారు.

# 50 కోట్ల జిఎస్టీ పన్ను ఎగవేత

**-మొదటిపేజీ తరువాయి:** ఈ క్రమంలో జీఎస్టీ చట్ట ఉల్లంఘనలకు పాల్పడ్డ ఇద్దరు ప్రముఖ కంపెనీల మేనేజింగ్ డైరెక్టర్లను డీజీజీఐ అధికారులు అరెస్టు చేశారు. జనవరి 6న జరిగిన ఈ అరెస్టులు పన్ను మోసాల తీవ్రతను మరింత స్పష్టంగా చూపిస్తున్నాయి. మెసర్స్ ఆరెంజ్ ప్యాసింజర్ ట్రాన్స్‌పోర్ట్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ సునీల్ కుమార్‌పై తీవ్ర ఆరోపణలు ఉన్నాయి. ప్రయాణికుల నుంచి వసూలు చేసిన రూ.28.24 కోట్ల జీఎస్టీని గడువు ముగిసిన మూడు నెలలు గడిచినా ప్రభుత్వ ఖజానాకు జమ చేయకుండా అక్రమంగా దాచుకున్నట్టు దర్యాప్తులో వెల్లడైంది. అదే విధంగా, మెసర్స్ ట్రిలియన్ లీడ్ ఫ్యాక్టరీ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ చేతన్ ఎన్ రూ.22 కోట్ల మేర నకిలీ ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ మోసానికి సూత్రధారిగా వ్యవహరించినట్టు డీజీజీఐ గుర్తించింది. ఈ ఇద్దరిపై సీజీఎస్టీ చట్టం నిబంధనల కింద కేసులు నమోదు చేసి అరెస్టు చేసినట్టు అధికారులు తెలిపారు. సంఘటితంగా జరుగుతున్న పన్ను మోసాలపై నిరంతర ఒత్తిడి కొనసాగించేందుకు ఈ చర్యలు తీసుకున్నామని డీజీజీఐ హైదరాబాద్ జోనల్ యూనిట్ స్పష్టం చేసింది. పన్ను చెల్లింపుదారులు చట్టాన్ని గౌరవిస్తూ వ్యవహరించాలని, జీఎస్టీ ఎగవేతకు పాల్పడితే ఎంతటి వారైనా కఠిన చర్యలు తప్పవని డీజీజీఐ హెచ్చరించింది.

# ఢిల్లీలో కాలుష్యానికి తోడు చలి తీవ్రత

**-మొదటిపేజీ తరువాయి:** దీంతో వీటి స్థాయిల్ని కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి (సిపిసిబి) వెరీ పూర్ కేటగిరీలో వర్గీకరించింది. నెహ్రూ నగర్‌లో ఎక్యూఐ 360 స్థాయిలు నమోదయ్యాయి. 21 పర్యవేక్షణా కేంద్రాల్లో ఎక్యూఐ స్థాయిలు వెరీ పూర్, 14 కేంద్రాల్లో పూర్ కేటగిరీలో ఎక్యూఐ స్థాయిలు నమోదయ్యాయని సిపిసిబి పేర్కొంది.

## రంగంపల్లి లోని బీసీ బాలికల రెసిడెన్షియల్ పాఠశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

- పరీక్షలలో విద్యార్థినులు మంచి ఫలితాలు సాధించాలి
- హీటర్ అందించిన కలెక్టర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన విద్యార్థినులు

పెద్దపల్లి, ప్రతినిధి జనవరి 07 ( తెలంగాణ పత్రిక )





రానున్న 10వ తరగతి, ఇంటర్ పరీక్షల్లో విద్యార్థినులు మంచి ఫలితాలు సాధించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రంగంపల్లి లోని బీసీ బాలికల రెసిడెన్షియల్ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, పెరుగుతున్న చలి తీవ్రత నేపథ్యంలో విద్యార్థినుల కోసం ప్రత్యేకంగా అందించిన 5 వేల లీటర్ల సామర్థ్యం గల హీట్ పంప్ సరిగ్గా పని చేస్తుందా, పిల్లలకు ఉపయోగపడుతుందా అనే వివరాలను కలెక్టర్ తెలుసుకున్నారు. అర్ధ వార్షిక పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో ఎల్లా చదువుతున్నారు, పిల్లలకు స్టడీ అవర్స్ సరిగా జరుగుతున్నాయా వంటి వివరాలను ఆరా తీశారు. 10వ తరగతి , ఇంటర్ విద్యార్థినులు బాగా చదువుకోవాలని, ప్రతి ఒక్కరూ మంచి మార్కులతో పరీక్షలలో ఉత్తీర్ణత సాధించాలని కలెక్టర్ సూచించారు. పిల్లలకు ప్రభుత్వ ఆదేశాల ప్రకారం మంచి నాణ్యమైన ఆహారం అందించాలని, గురుకులం లోని వంటశాల ను పరిశీలించిన కలెక్టర్ కూరగాయలు పండ్లు, పాలు , సన్న బియ్యం ఇతర పదార్థాలు సరిగ్గా సరఫరా అవుతున్నాయా వివరాలు తెలుసుకున్నారు. పిల్లలకు తాజా కూరగాయలు మాత్రమే ఆహారంలో వినియోగించాలని, స్టోర్ చేసిన ఆహారం పిల్లలకు అందించ వద్దని ఎప్పటికప్పుడు వేడివేడిగా అందించాలని కలెక్టర్ పేర్కొన్నారు. రెసిడెన్షియల్ పాఠశాలకు 5000 లీటర్ల హీటర్ అందించినందుకు విద్యార్థులు కలెక్టర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ పార్టీలతో సమన్వయ సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

సంగారెడ్డి జనవరి 07(తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.....



రానున్న మున్సిపల్ ఎన్నికల నిర్వహణను సమర్థవంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని పొలిటికల్ పార్టీలు సహకరించాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య కోరారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల ప్రక్రియలో అన్ని రాజకీయ పార్టీలు ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను కచ్చితంగా పాటిస్తూ సహకరించాలని కోరారు. ఎన్నికల సంఘం గైడ్లెన్స్ మేరకు జిల్లాలోని 11 మున్సిపాలిటీలలోని 256 వార్డులకు సంబంధించి ముసాయిదా ఓటర్ జాబితాను (డ్రాఫ్ట్ రోల్స్) ఈ నెల 1వ తేదీన విడుదల చేసామని తెలిపారు. అట్టి జాబితాలను సంబంధిత పోలింగ్ కేంద్రాల్లో అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ఓటర్లు తమ పేర్లు చిరునామాలు తదితర వివరాలు ఓటర్ జాబితాలో పరిశీలించుకుని ఏవైనా అభ్యంతరాలు , క్లెయిమ్స్ ఉన్నట్లయితే ఈనెల 5వ తేదీలోపు ఆయా మున్సిపల్ కార్యాలయాల్లో సమర్పించాలని సూచించడం జరిగిందన్నారు. ఓటర్ల తుది జాబితా ఈనెల 10వ తేదీన ప్రకటించ నున్నట్లు తెలిపారు. రాజకీయ పార్టీలకు ఏవైనా అభ్యంతరాలు లేదా సూచనలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. ఓటర్ జాబితాలను తుది జాబితా ప్రచురణకు ముందే పరిశీలించు కోవాలని సూచించారు. సమావేశంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు తమ సూచనలు, సందేహాలను వ్యక్తం చేయగా, వాటిని ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు మాధురి, పాండు, మున్సిపల్ కమిషనర్లు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు జగన్, ఉమారాణి, డేవిడ్, జయరాజ్, షేక్ తహెర్ పాషా, బందన్న గౌడ్, మహబూబ్ ఖాన్, శ్రీనివాస్, నజీముద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

## ముష్టిబండ గ్రామపంచాయతీ పరిధిలో వీధిలైట్ల ఏర్పాటు చేసిన నూతన సర్పంచ్

దమ్మపేట, జనవరి 7, తెలంగాణ పత్రిక.



దమ్మపేట మండలం ముష్టిబండ గ్రామపంచాయతీ పరిధిలోని అప్పారావుపేట, వెంకటాద్రిగూడెం గ్రామాల్లో వీధిలైట్ల ఏర్పాటు కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. గ్రామాల్లో రాత్రి భద్రతతో పాటు ప్రజలకు సౌకర్యం కల్పించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. పంచాయతీ పరిధిలో ఉన్న లోటుపోటులను సరిదిద్దటం కోసమే మేమున్నామంటూ ముందుకు వస్తున్న కాంగ్రెస్ జిల్లా నాయకులు రావు గంగాధర్ రావు ముఖ్యంగా పాల్గొని గ్రామపంచాయతీ పరిధిలో పారిశుద్ధ్య పనుల నుంచి ప్రజల అవసరాల కొరకు తీర్చడమే మొదట బాధ్యతగా నూతన సర్పంచ్, వైస్ సర్పంచ్ మరియు వార్డు మెంబర్లను నుండి ప్రతిరోజు పంచాయతీని అభివృద్ధి చెందడం కోసం పాటుపడతామని తెలియజేశారు. ముష్టిబండ గ్రామపంచాయతీ సర్పంచ్ సిద్దిన రాధా చలపతిరావు , ఉప సర్పంచ్ కుంట కోనేశ్వరరావు , గ్రామపంచాయతీ సెక్రటరీ కె. దుర్గారావు పాల్గొని కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. అదే విధంగ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు రావు పండు, కారుమంచి పుల్లారావు, చిన్న పుల్లయ్య వార్డు మెంబర్లు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని, మౌలిక వసతుల కల్పనలో భాగంగా వీధిలైట్ల ఏర్పాటు ఎంతో ఉపయోగకరమని తెలిపారు . గ్రామ ప్రజలు ఈ కార్యక్రమం పై సంతోషం వ్యక్తం చేస్తూ, ప్రజా ప్రతి నిధులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# శక్తి నిల్వ పై విస్తృత శోధన

- గీతం ఆతిథ్య ఉపన్యాసంలో వెల్లడించిన ఏఆర్ సీఐ శాస్త్రవేత్త డాక్టర్ బులుసు శారద

పటాన్చెరు నియోజకవర్గం జనవరి 7 తెలంగాణ పత్రిక



శక్తి నిల్వ పదార్థాలు, పరికరాలపై అధునాతన పరిశోధనలు కొనసాగుతున్నాయని, ఇది క్రమంగా బ్యాటరీలు, సూపర్-కెపాసిటర్లలో ఆవిష్కరణలకు దారితీస్తాయని భారత ప్రభుత్వ శాస్త్ర, సాంకేతిక విభాగంలోని స్వయం ప్రతిపత్తి కలిగిన- పౌడర్ మెటలర్జీ నూతన పదార్థాల కోసం అంతర్జాతీయ అధునాతన పరిశోధనా కేంద్రం (ఏఆర్ సీఐ) శాస్త్రవేత్త డాక్టర్ బులుసు వి.శారద తెలియజేశారు. అధునాతన పదార్థాలు, బ్యాటరీల కేంద్రం (సీఏఎంబీ) విభాగాధిపతి అయిన ఆమె గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ లో 'బ్యాటరీలపై అధునాతన పరిశోధనలు, ఆవిష్కరణలు' అనే అంశం పై బుధవారం ఆతిథ్య ఉపన్యాసం చేశారు. 'సైద్ధాంతిక పరిశోధనను సాంకేతికతగా మార్చడం, దానిని భారతీయ పరిశ్రమలకు బదిలీ చేయడం' కార్యక్రమం కింద నిర్వహించిన ఈ ఉపన్యాసంలో, లిథియం-అయాన్, సోడియం-అయాన్, లిథియం-సల్ఫర్ బ్యాటరీలు, సూపర్-కెపాసిటర్లలోని వర్తమాన పురోగతుల గురించి డాక్టర్ శారద వివరించారు. నానో-నిర్మిత పదార్థాలు, అధునాతన తయారీ పద్ధతులతో పాటు, శక్తి సాంద్రత, భద్రత, సైక్లింగ్ స్థిరత్వం, అయాన్ రవాణా, తక్కువ ఖర్చులోని కీలక సవాళ్లు, ఆవిష్కరణల గురించి ఆమె చర్చించారు. అత్యంత ఖర్చుతో కూడుకున్నదైన కోబాల్ట్ రహిత కాథోడ్లు, సోడియం-అయాన్ బ్యాటరీలు, లిథియం-సల్ఫర్ వ్యవస్థలు, పౌచ్ సెల్ తయారీ వంటి బ్యాటరీ పదార్థాలలో ఏఆర్ సీఐలో కొనసాగుతున్న దేశీయ పరిశోధన కార్యక్రమాలను డాక్టర్ శారద వివరించారు. వాటి పారిశ్రామిక ఔచిత్యాన్ని, సాంకేతిక సంసిద్ధత స్థాయిలను నొక్కి చెప్పారు. ముఖ్యంగా ఈ ఉపన్యాసం, అధ్యాపకులకు స్థిరమైన శక్తి నిల్వ సాంకేతికతలపై విలువైన అంతర్దృష్టులను అందించింది. భౌతిక శాస్త్ర విభాగాధిపతి ప్రొఫెసర్ టి.విశ్వంతో కలిసి గీతం విశిష్ట ఆచార్యుడు ప్రొఫెసర్ బీ.వీ.ఆర్. టాటా గౌరవ అతిథిని సత్కరించారు. ఈ ఆతిథ్య ఉపన్యాస కార్యక్రమాన్ని అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ పీ.ఎం. స్వరూప్ రాజు సమన్వయం చేశారు. పలువురు భౌతిక, రసాయన, గణిత శాస్త్ర అధ్యాపకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కంది మండల కేంద్రంలో కిరాణా షాప్ లో భారీ అగ్ని ప్రమాదం

సంగారెడ్డి 07 తెలంగాణ పత్రిక న్యూస్ ప్రతినిధి....

సంగారెడ్డి జిల్లా కంది మండలం కేంద్రంలో మంగళవారం అర్ధరాత్రి విద్యుత్ సర్క్యూట్తో రాజు అనే వ్యక్తి నడుపుతున్న కిరాణా షాపు వ్యర్థమైంది. భారీ శబ్దాలు రావడంతో స్థానికులు అప్రమత్తమై యజమానికి అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. అగ్నిమాపక సిబ్బంది వెంటనే చేరుకొని మంటలను అదుపులోకి తెచ్చారు. ఈ సంఘటనలో సుమారు రూ. 10 లక్షల వరకు ఆస్తి నష్టం జరిగినట్లు బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. కిరణం షాపు యజమాని రాజు గవర్నమెంట్ ఎలాగో నన్ను ఆదుకోవాలని వేడుకున్నారు.



## విద్యార్థులకు స్టీల్ ప్లేట్ల పంపిణీ




ముధోల్: 07 జనవరి (తెలంగాణ పత్రిక)

మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులకు ముధోల్ విశ్రాంత ఉపాధ్యాయులు మంత్రి సాయన్న ఉచితంగా ప్లేట్లను బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం చేయుటకు రూ.9 వేల విలువైన గల 100 స్టీల్ ప్లేట్లను విద్యార్థులకు అందజేశారు. దీంతో ప్రధానోపాధ్యాయులు గీత మాట్లాడుతూ గత సంవత్సరం పదో తరగతి విద్యార్థులకు మంత్రిసాయన్న స్టడీ మెటీరియర్లను అందజేసినట్లు గుర్తుకు చేశారు. విద్యార్థులు రాబోయే పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ మార్కులను సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయులు ధర్మపురి సుదర్శన్, పాఠశాల ఉపాధ్యాయులు పీ.కవిత, అంజుం పర్వీన్, కొక్కుల గంగాధర్,నీరజ, షాహిద పర్వీన్, కవిత తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతర కృషి చేస్తా...

- ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



తెలంగాణ పత్రిక కుత్బుల్లాపూర్, జనవరి 7:

దుండిగల్ సర్కిల్ శంభీపూర్‌లోని తన కార్యాలయంలో మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, వివిధ కాలనీల సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు ప్రజా సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. రాజు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్సీ ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. అనంతరం హెచ్ఎంటీ ఎంప్లాయిస్ కోఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ నూతన సంవత్సర డైరీతో పాటు నవ తెలంగాణ దిన పత్రిక నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు.

## మునిసిపోల్స్'కు సిద్ధమవుతున్న నేతలు




చండూరు తెలంగాణ పత్రిక జనవరి 7

చండూరు మున్సిపల్ ఎన్నికల హడావుడి అందుకుంది. ఇటీవలే గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రక్రియ ముగిసి కొత్త పాలకవర్గాలు ఏర్పడ్డాయి. దీంతో ప్రభుత్వం ఇక మున్సిపాలిటీపై దృష్టి సాదించింది. ఇప్పటికీ ప్రభుత్వం తన సన్నద్ధతను ఎన్నికల సంఘానికి తెలియజేయడంతో ఈసీ ఎన్నికల కార్యక్రమాలను వేగవంతం చేసింది. భాగంగా ఓటరు జాబితాను వార్డుల వారీగా ఈనెల 1న ఈసీ ప్రకటించింది. సంక్రాంతి పండుగ తరువాత మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ వెలువ డుతుందని? అంతా అనుకుంటున్నారు. ఈ నేపథ్యంలో మున్సిపాలిటీల్లో పోటీ చేసేందుకు రాజకీయ పార్టీల నేతలు రంగం సిద్ధం చేసుకుంటున్నారు. ఓటరు ముసాయిదా జాబితాలో తమ వార్డులో ఎన్ని ఓట్లున్నాయి ? వీటిలో తమ సామాజిక వర్గ ఏకి చెందిన ఓట్లెన్ని? తమ పార్టీకి చెందిన ఓటర్లు ఎంత మంది ఉన్నారు. అనే సమీకరణాలను అంచనా వేసే పనిలో పడ్డారు. ఎన్నికలకు ముందు గానే ఆయా పార్టీల ఆశావహులు తమ పార్టీ నాయకులు, అనుచరులతో చర్చలు జరుపుతున్నారు. వీటికి తోడు ఎన్నికల్లో ఎంత ఖర్చవుతుంది ? తాము ఎంత ఖర్చు భరించగలం?అనే లెక్కలలో మునిగి తేలుతున్నారు. అన్ని వార్డుల్లోని నాయకులంతా ఇదే పనిలో ఉన్నారు.గతంలో ఉన్న వార్డుల వారిగా రిజర్వేషన్ల వివరాలు సేకరిస్తూ ఈసారి తమ వార్డు ఏ సామాజిక వర్గానికి రిజర్వ్ అవుతుందో అని సన్నిహితులతో చర్చలు జరుపుతున్నారు. అలాగే, ఆశావహులు తమ నియోజకవర్గ ఎమ్మెల్యేలను ప్రసన్నం చేసుకునే పనిలో పడ్డారు. ఆయా పార్టీల నాయకులతో ముందుగానే కలుస్తూ ఈసారి మున్సి పల్ ఎన్నికల్లో తమకు పోటీ చేసే అవకాశం ఇప్పించాలని కోరుతున్నారు.

# నో హెల్మెట్ నో పెట్రోల్




చండూరు తెలంగాణ పత్రిక జనవరి 7 :

చండూర్ ద్విచక్ర వాహనదారులు ప్రమాదాల బారిన పడ్డ వారి ప్రాణాలను పరి రక్షించేందుకే జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్ సార్ వినూత్నంగా నో హెల్మెట్– నో పెట్రోల్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని దీనిని ప్రతి వాహనదారుడు పాటించి సురక్షితంగా ఉండాలని చండూరు ఎస్సై వెంకన్న సార్ పిలుపునిచ్చారు. ఈరోజు నుండి జిల్లాలో ఈ కార్యక్రమ ప్రారంభాన్ని పురస్కరించుకొని బుధవారం మండల పరిధిలోని పలు పెట్రోల్ బంకుల వద్ద పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వాహనదారులకు అవగాహన కల్పించారు . ఈ కార్యక్రమ ప్రాధాన్య అంశాలను ఎస్సై వివరించారు. పెట్రోల్ బంక్ సిబ్బందికి కూడా హెల్మెట్ లేకుండా వచ్చే వారికి కచ్చితంగా పెట్రోలు పోయావద్దని ఆదేశించారు. ఒకవేళ వాహనదారులు ఎవరైనా హెల్మెట్ లేకుండా వచ్చి పెట్రోల్ కోసం సిబ్బందిపై ఒత్తిడి తెస్తే సీసీ కెమెరాల ద్వారా వారిని గుర్తించి చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విలువైన మనిషి ప్రాణాలను ప్రమాదాల బారిన పడకుండా నివారించేందుకు ప్రతి ఏటా జనవరిలో రోడ్డు భద్రత వారోత్సవాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా జిల్లా ఎస్పీ ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. మన అందరి ప్రాణాల పరిరక్షణ కోసం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమానికి ప్రతి ద్విచక్ర వాహనదారుడు సహకరించి ప్రమాదరహిత జిల్లాగా నిలిపేందుకు కృషి చేయాలని కోరారు.

## 118 రోజుల హుండీ లెక్కింపు: రూ.10 లక్షలకు పైగా ఆదాయం



పటాన్చెరు నియోజకవర్గం జనవరి 7 తెలంగాణ పత్రిక

సంగారెడ్డి జిల్లా బీరంగూడ జిహెచ్ఎంసి పరిధిలోని బీరంగూడ గుట్టపై వెలసిన శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయంలో 118 రోజుల హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ హుండీ లెక్కింపు కార్యక్రమం పరిశీలకులు ఈఓ శ్రీనివాస్ సమక్షంలో, ఆలయ చైర్మన్ సుధాకర్ యాదవ్, ఆలయ ఈవో శశిధర్ గుప్త ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమం లో మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని హుండీ లెక్కింపులో సహకరించారు. హుండీ లెక్కింపులో మొత్తం రూ.10,04,280 ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈవో శశిధర్ గుప్త తెలిపారు. ఈ మొత్తాన్ని ఆలయ ఖాతాలో జమ చేసి రాబోయే శివరాత్రి మరియు జాతర ఉత్సవాలకు వినియోగించనున్నట్లు పేర్కొన్నారు. చైర్మన్ సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ, భక్తుల సహకారంతో పారదర్శకంగా హుండీ లెక్కింపు నిర్వహించామని తెలిపారు. ఆలయ అభివృద్ధి పనులు, ఉత్సవాల నిర్వహణకు ఈ నిధులను వినియోగించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ మల్లికార్జున రెడ్డి, ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు దండు రమేష్, చంద్రశేఖర్, లక్ష్మీకాంత్ రావు, దీపక్ గౌడ్, శ్రీనివాస్ జె, ఎల్లయ్య, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సందిరి బాలయ్య వర్ధంతి

– చిన్నకోడూర్ గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో నివాళులు

సిద్ధిపేట/ చిన్నకోడూరు, జనవరి 07 (తెలంగాణ పత్రిక):




సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండల కేంద్రంలోని గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో సందిరి బాలయ్య వర్ధంతి మంగళవారం ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా గంగపుత్ర సంఘం అధ్యక్షులు గుడిసె లక్ష్మయ్య బాలయ్య సంఘం ప్రతినిధులతో కలిసి చిత్రానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా ఫిషరీస్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గుండు వెంకటేష్, మన ఆలోచన సాధన సమితి రాష్ట్ర ప్రచార కార్యదర్శి గుడిసె ప్రభు గంగపుత్ర, బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పంపరీ కనకయ్య, రిటైర్డ్ టీచర్ కనుగుల లక్ష్మయ్య, గుండు భాస్కర్, ఉప్పలయ్య, కనుగుల శ్రీనివాస్, మల్యాల శ్రీనివాస్ గౌటె లక్ష్మణ్, డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం నగరంలో మాజీ ఎంపీ నామ పర్యటన

– కూరాకుల , దిరిశాల, గొల్లపూడి కుటుంబాలకు మాజీ ఎంపీ నామ పరామర్శ

తెలంగాణ పత్రిక జనవరి 7 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో





బీఆర్ఎస్ మాజీ లోక్ సభాపక్ష నేత, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు బుధవారం నాడు ఖమ్మం నగరం లో పర్యటించారు. అందులో భాగంగా పలువురి ఇళ్లకు వెళ్లి వారి కుటుంబ సభ్యులను ఆప్యాయంగా పలకరించారు. ముందుగా నగరంలోని శ్రీనగర్ కాలనీ నందు దిరిశాల వెంకటేశ్వరరావు (డివి) గారి మాతృమూర్తి మంగమ్మ ఇటీవల మరణించగా వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు అనంతరం మాజీ డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం సోదరుడు కురాకుల పుల్లయ్య ఇటీవల మరణించగా వి వెంకటాయపాలెం లోని వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులతో మాట్లాడి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు దానయ్య, ఆత్మ డైరెక్టర్ బానోత్ కీమా, మాజీ ఉప సర్పంచ్ లు లాల్ సింగ్, శంకర్, నాయకులు కోటేశ్వరరావు, ఆనంద్ రావు, సత్యం,బాబు, కిరణ్, రమేష్, శంకర్, శ్రీకాంత్, శివ, సూరి పాల్గొన్నారు. అక్కడ నుండి గోపాలపురం చేరుకొని ఇటీవల మరణించిన గొల్లపూడి నరసింహా రావు నివాసానికి వెళ్లి వారి కుమారుడు రాంప్రసాద్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమా ల్లో వైరా బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బాణాల వెంకటేశ్వర్లు, మధిర మండల పార్టీ అధ్యక్షుడు రావూరి శ్రీనివాసరావు, మధిర మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రంగిశెట్టి కోటేశ్వరరావు, నాయకులు మోరం పూడి ప్రసాద్ రావు, సర్పంచ్ వాసిరెడ్డి నాగేశ్వరరావు, గొడ్డేటి మాధవరావు, పారా నాగేశ్వరరావు, తన్నీరు రవి, బంధం నాగేశ్వరరావు, కోలేటి నవీన్, తోడేటి లింగయ్య, కొటారి రాఘవరావు, మహిళా నాయకులు చింతలచెర్వు లక్ష్మీ, చిత్తూరు ఇందుమతి, గొల్లపూడి సతీష్,వేగినాటి ప్రసాద్, భూక్యా అశోక్, మోహన్, నరసింహ, ఉపేందర్, వెంకట్, యువజన నాయకులు రేగళ్ళ కృష్ణ ప్రసాద్, చీకటి రాంబాబు, అబ్బురి రామన్, కంచర్ల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# అర్బన్ కాలనీకి శాశ్వత మంచినీటి పరిష్కారం

– ఎమ్మెల్యే ప్రత్యేక నిధులతో బోరు ఏర్పాటు

దమ్మపేట, జనవరి 7, తెలంగాణ పత్రిక.





దమ్మపేట గ్రామపంచాయతీ పరిధిలోని అర్బన్ కాలనీలో గత కొంతకాలంగా కొనసాగుతున్న మంచి నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించింది. దమ్మపేట సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు ప్రత్యేక చొరవతో, ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ప్రత్యేక నిధుల నుండి మంచినీటి బోరు వేయించటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అంగోతు శ్రీనివాసరావు , కాంగ్రెస్ పార్టీ దమ్మపేట పట్టణ అధ్యక్షుడు చిన్నశెట్టి చిట్టిబాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కొయ్యల ప్రసాద్ , దేవయ్య తదితరులు, అలాగే పలువురు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ తమకు ఎంతో కాలంగా ఎదురవుతున్న మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపినందుకు పంచాయతీ పాలక మండలి సభ్యులకు, ఎమ్మెల్యే జారే ఆదినారాయణకి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రజాప్రతినిధుల చొరవ అభినందనీయమని వారు పేర్కొన్నారు.

# మినీ మేడారంగా అమీన్పూర్ సమ్మక్క సారక్క జాతర

– 22 ఏండ్లుగా కొనసాగుతున్న వనదేవతల మహా జాతర ఈ నెల 28, 29, 30 తేదీల్లో ఘన నిర్వహణ

పటాన్చెరు నియోజకవర్గం జనవరి 7 తెలంగాణ పత్రిక



తెలంగాణ మహాకుంభమేళాగా పేరుగాంచిన మేడారం సమ్మక్కసారక్క జాతరకు మినీ ప్రతిరూపం గా అమీన్పూర్ పట్టణంలో శ్రీ సమ్మక్క సారలమ్మ జాతరను భక్తులు ఘనంగా నిర్వహిస్తున్నారు. సంగా రెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం, అమీన్పూర్ జిహెచ్ఎంసి పరిధిలోని సమ్మక్క సారలమ్మ గద్దెల వద్ద గత 22 ఏండ్లుగా ప్రతి రెండేళ్లకోసారి ఈ జాతర నిరంతరంగా కొనసాగుతోంది. హైదరాబాద్కు అతి సమీపంలో ఉండటంతో అమీన్పూర్ సమ్మక్క సారక్క జాతరకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవార్లను దర్శించుకుంటున్నారు. మేడారానికి వెళ్లలేని హైదరాబాద్తో పాటు చుట్టుపక్కల ప్రాంతాల భక్తులు ఇక్కడికి భారీగా హాజరవుతున్నారు. అమ్మవార్లను ఇక్కడ దర్శించుకుని మొక్కులు చెల్లిస్తే మేడారంలో లభించే పుణ్యమే లభిస్తుందనే విశ్వాసంతో వేలాది మంది భక్తులు పాల్గొంటున్నారు. ఈ కారణంగానే అమీన్పూర్ సమ్మక్క సారక్క జాతరను భక్తులు 'మినీ మేడారం'గా అభివర్ణిస్తున్నారు హైదరాబాద్, ఉమ్మడి మెదక్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాలతో పాటు కర్ణాటక రాష్ట్రం నుంచికూడా భక్తులు తరలివచ్చి బోనాలు, నైవేద్యాలు సమర్పిస్తూ అమ్మవార్ల కృపకు పాత్రులు అవుతున్నారు.

### గద్దెల స్థాపన చరిత్ర

అమీన్పూర్ జిహెచ్ఎంసి పరిధిలోని బందంకొమ్ముకు చెందిన నీలం బిక్షపతి సంకల్పంతో ఈ జాతరకు నాంది పలికారు. సమ్మక్కసారలమ్మ ఆలయం, గద్దెల ఏర్పాటు కోసం అప్పటి ఎమ్మెల్యే తూర్పు జయప్రకాశ్ రెడ్డిని ఆశ్రయించగా,ప్రభుత్వం అమీన్పూర్ గ్రామానికి అనుకుని ఉన్న రెండు ఎకరాల గుట్టల భూమిని కేటాయించింది. 2004లో నీలం బిక్షపతి ఆధ్వర్యం లో జాతర నిర్వహించగా, 2005లో గద్దెలను ఏర్పాటు చేశారు. 2006లో తొలిసారిగా ఉత్సవాలను ఘనంగా నిర్వహించగా, అప్పటి నుంచి ప్రతి రెండేళ్ల కోసారి మేడారం తరహాలో జాతర కొనసాగుతోంది.

### మేడారం తరహా సంప్రదాయాలు

రథసప్తమి రోజున నిర్వాహకులు మేడారం నుంచి కుంకుమను తీసుకొచ్చే సంప్రదాయం కొనసాగిస్తు న్నారు. మేడారంతో సమానంగా ఇక్కడ కూడా ప్రత్యేక పూజలు, బోనాలు, నైవేద్యాలు ఘనంగా నిర్వహిస్తారు గత పది సంవత్సరాలుగా జోగిని శ్యామల బోనం సమర్పించడం ఆనవాయితీగా కొనసాగుతోంది.

### ఈ నెల 28, 29, 30 తేదీల్లో జాతర

ఈ సంవత్సరం కూడా సమ్మక్క సారక్క జాతరకు భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉందని ఆలయ అధ్యక్షులు నీలం బిక్షపతి తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. స్థానిక జిహెచ్ఎంసి అధికారులు, స్థానిక నేతలు, నియోజకవర్గ స్థాయి నాయకుల సహకారంతో జాతరను నిర్వహిస్తున్నామని తెలిపారు. భద్రత, తాగునీరు, పారిశుధ్యం, ట్రాఫిక్ నియంత్రణతో పాటు భక్తులకు అవసరమైన అన్ని సౌకర్యాలను అందుబాటులో ఉంచుతామని చెప్పారు. ఈ నెల 28, 29, 30 తేదీల్లో మూడు రోజులపాటు అమీన్పూర్లో సమ్మక్క సారక్క జాతరను కన్నుల పండుగలా ఘనంగా నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

# అక్కపల్లి గూడెం బడిలో ప్రజాప్రతినిధుల సందడి: ప్రభుత్వ విద్య బలోపేతానికి సరికొత్త అడుగు

తెలంగాణ పత్రిక ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో జితేందర్ జనవరి 7:

ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చడమే లక్ష్యంగా జన్నారం మండలంలోని అక్కపల్లిగూడెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఒక వేదికగా నిలిచింది. బుధవారం నాడు పాఠశాల ప్రాంగణంలో 11 గ్రామ పంచాయతీలకు చెందిన సర్పంచులు, వార్డు సభ్యులతో నిర్వహించిన సన్మాన కార్యక్రమం విద్యారంగంపై సరికొత్త ఆశలు రేకెత్తించింది.

### వార్డు సభ్యులకు అరుదైన గౌరవం

కేవలం సర్పంచులకే పరిమితం కాకుండా, పాఠశాల అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న వార్డు సభ్యులను కూడా ఈ వేదికపై ప్రత్యేకంగా సన్మానించారు. ముఖ్యంగా తమ వార్డుల నుండి విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలకు పంపిస్తున్న వార్డు మెంబర్లను గుర్తించి గౌరవించడం విశేషం. సన్మాన గ్రహీతలకు పాఠశాల యాజమాన్యం ఒక వినూత్న బహుమతిని అందించింది. పాఠశాల కార్యక్రమాలు మరియు ఆయా ప్రజాప్రతినిధుల కుటుంబ చిత్రాలతో కూడిన 'చిత్రమాలిక క్యాలెండర్లను' అందజేసి తమ కృతజ్ఞతను చాటుకుంది.

### వసతుల కల్పనకు హామీ

ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేటుకు దీటుగా ఎదగాలంటే స్థానిక సహకారం ఎంతో అవసరమని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో బడిలో కనీస సౌకర్యాల కల్పనకు తమ వంతు నిధులు, సహకారం అందిస్తామని, బడి బలోపేతానికి అండగా ఉంటామని వారంతా ఏకగ్రీవంగా హామీ ఇచ్చారు.



### కార్యక్రమంలో పాల్గొన్న వారు:

ఈ ఆత్మీయ సమ్మేళనంలో పొనకల్ సర్పంచ్ జక్కు సుష్మా భూమేష్, జన్నారం సర్పంచ్ అజ్మీర కళావతి నందు నాయక్, కిష్టాపూర్ సర్పంచ్ వాసలా నరేష్, బాదంపల్లి సర్పంచ్ సామల విజయలక్ష్మి లక్ష్మీరాజం, దేవునిగూడెం సర్పంచ్ రామ్ టెంకి రాజేష్, లోత్ తోర్రె సర్పంచ్ అజ్మీర శంకర్ పాల్గొన్నారు. వీరితో పాటు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ రమాదేవి, ప్రధానోపాధ్యాయులు జాజాల శ్రీనివాస్, ఉపాధ్యాయులు శెట్టి రాజశేఖర్, అంకం కరుణ, పనస మౌనిక, సుదీప, శిరీష, తేజ శ్రీలత మరియు విద్యార్థుల తల్లిదండ్రులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## టీజీ మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్‌లో యువ కిశోర బాలురకు లింగ సమానత్వం పై శిక్షణ కార్యక్రమం

**– ముఖ్య అతిథులుగా పాల్గొన్న సిడిపిఓ పద్మ.**

కోటగిరి తెలంగాణ పత్రిక జనవరి 7.

జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో, బేటి బచావో బేటి పడావో కార్యక్రమంలో భాగంగా, మహిళా శిశు వయోవృద్ధుల సంక్షేమశాఖ జిల్లా మహిళ సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో ఏర్ ఎడ్యుకేషన్ సొసైటీ ద్వారా బోధన్ ప్రాజెక్ట్ పరిధిలోని కోటగిరి మండల కేంద్రం లో గల తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ బాయ్స్‌లో స్కూల్‌లో యువ కిశోర బాలురకు లింగ సమానత్వం పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐసిడిఎస్ సిడిపిఓ పద్మ హాజరై, సమాజంలో కొనసాగుతున్న లింగ వివక్షత పై మాట్లాడారు. బాలురుబాలికల మధ్య సమానత్వం పాటించాల్సిన అవసరాన్ని వివరించి, భవిష్యత్‌లో బాలుర పాత్ర ఎంతో కీలకమని తెలిపారు. జిల్లా మిషన్ కోఆర్డినేటర్ శ్రీమతి సప్న మాట్లాడుతూ బేటి బచావో బేటి పడావో



కార్యక్రమ లక్ష్యాలను వివరించి, లింగ వివక్షత నిర్మూలనకు యువత భాగస్వామ్యం అవసరమని పేర్కొన్నారు. ఏర్ ఎడ్యుకేషన్ ట్రైనర్ శిరీష మాట్లాడుతూ, సమాజంలో జరుగుతున్న లింగ వివక్షత అంశాలను ఉదాహరణలతో వివరించి, యువ కిశోర బాలురలో లింగ సమానత్వం పై అవగాహన పెంపొందించాల్సిన అవసరాన్ని తెలియ జేశారు. ఈ శిక్షణ కార్యక్రమంలో బాలురుబాలికల మధ్య సమాన హక్కులు, గౌరవం, పరస్పర అవగాహన గురించి వివరించడంతో పాటు, మహిళలు బాలికల పై వివక్ష, హింసను నివారించడంలో బాలుర పాత్ర ఎంతో ముఖ్యమని తెలియ జేశారు. బాల్య వివాహాలు, బాలల పై దుర్వినియోగం వంటి సామాజిక సమస్యలపై చర్చించి, సమాజంలో సానుకూల మార్పు తీసుకురావడంలో యువత బాధ్యతను గుర్తు చేశారు. ఈ శిక్షణ ద్వారా యువ కిశోర బాలురలో సానుకూల దృక్పథం పెరిగి, లింగ సమానత్వాన్ని పాటించే సమాజ నిర్మాణానికి వారు తోడ్పడతారని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్స్ , కొమరవ్వ, శ్రీలత వెంకటరమణ, షీ టీం బృదం ఆశన్న సునీత డిహెచ్ఈడబ్ల్యూ సిబ్బంది సౌమ్య పాఠశాల ప్రిన్సిపాల్ అబ్దుల్ ఖాలీక్ పాఠశాల ఉపాధ్యాయ బృందం వార్డెన్ అయాజ్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విదేశీ మద్యం మహా మోసం!!

**– గచ్చిబౌలిలో నకిలీ ఖరీదైన బ్రాండ్ల బాటిళ్లలో చౌక మద్యం..**
**– రూ.8 లక్షల సరుకు స్వాధీనం..**
**– ఐదుగురు అరెస్ట్ రూ.8 లక్షల విలువైన సొత్తు స్వాధీనం..**

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, జనవరి 07, (తెలంగాణ పత్రిక)

హైదరాబాద్ నగరంలో ఖరీదైన విదేశీ మద్యం బాటిళ్లలో చౌక రకం మద్యాన్ని నింపి విక్రయిస్తున్న భారీ నకిలీ మద్యం ముఠాను శంషాబాద్ డిస్ట్రిక్ట్ టాస్క్ ఫోర్స్, ఎక్సైజ్ శాఖ అధికారులు సంయుక్తంగా ఛేదించారు. మాదాపూర్, కెపిహెచ్‌బి, కొండాపూర్ ప్రాంతాల్లో నిర్వహించిన వరుస దాడుల్లో ఐదుగురు నిందితులను అరెస్ట్ చేసి, సుమారు రూ.8 లక్షల విలువైన నకిలీ మద్యం, వాహనాలు, ప్యాకింగ్ సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు గురువారం ఉదయం 6 గంటల సమయంలో గచ్చిబౌలి ఫ్లైఓవర్ సమీపంలోని ఇందిరా నగర్‌లింగంపల్లి రోడ్డుపై అధికారులు నిఘా



ఏర్పాటు చేశారు. టీఎస్03 ఈడబ్ల్యూ6244 నంబర్ గల తెల్లటి స్కూటీపై వెళ్తున్న ఇద్దరిని తనిఖీ చేయగా, వారి వద్ద 15 నకిలీ గ్లెన్‌లివిట్ విదేశీ మద్యం బాటిళు లభించాయి. పోలీసుల విచారణలో ప్రధాన నిందితులుగా ఏ1: ధీని ప్రకాష్ గౌడ్ (29) కెపిహెచ్‌బి నివాసి, బార్సీన్ బీర్ కంపెనీలో సేల్స్ రిప్రజెంటేటివ్, ఏ2: గద్వాల్ భరత్ (32) మాదాపూర్ నివాసి, మద్యం రవాణాలో సహకరిస్తున్న వ్యక్తిగా గుర్తించారు. ప్రకాష్ గౌడ్ ఇచ్చిన సమాచారంతో కెపిహెచ్‌బిలోని అతని నివాసంలో సోదాలు నిర్వహించగా, గ్లెన్‌ఫిడిచ్, చివాస్ రీగల్, డేవార్స్, బ్లూ లేబుల్, అమృత్ వంటి ప్రముఖ బ్రాండ్లకు చెందిన 46 నకిలీ విదేశీ మద్యం బాటిళ్లను అధికారులు స్వాధీనం



చేసుకున్నారు. ఈ ముఠాకు నకిలీ మద్యం సరఫరా చేస్తున్న మృత్యుంజయ మహంతి అనే వ్యక్తిని కొండాపూర్‌లో అదుపులోకి తీసుకున్నారు. ఇతను హైదరాబాద్‌లో బార్ టెండర్‌గా పనిచేస్తూ ఈ అక్రమ వ్యాపారానికి తెరలేపినట్లు దర్యాప్తులో వెల్లడైంది. నిందితులు వివిధ ఈవెంట్లలో ఖాళీ అయిన ఖరీదైన విదేశీ మద్యం బాటిళ్లను సేకరించి, వాటిలో తక్కువ ధర కలిగిన 'ఆఫీసర్స్ ఛాయిస్', 'ఓక్ స్మిత్' వంటి మద్యాన్ని నింపి, అసలైన సీల్స్‌లా మళ్లీ మూసి విక్రయిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. గత రెండు నెలలుగా ఈ అక్రమ దందా కొనసాగుతున్నట్లు అధికారులు తెలిపారు.

## ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధుల దుర్వినియోగం చేస్తే కఠిన చర్యలు తప్పవు

**– అట్రాసిటీ కేసులు సత్వరమే పరిష్కరించాలి**
**– తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య**

సంగారెడ్డి జనవరి 07 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి....

ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన అట్రాసిటీ కేసులు, పోలీస్ మరియు రెవెన్యూ శాఖలకు సంబంధించిన సమస్యలను సత్వరంగాపరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకయ్య అధికారులను ఆదేశించారు. జాప్యం చేసినట్లు దృష్టికి వస్తే ఊరుకునేది లేదని స్పష్టం చేశారు. మంగళ వారం సంగారెడ్డి కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ కింద వివిధ శాఖల ద్వారా వెచ్చిస్తున్న నిధులు, తదితర అంశాల పై జిల్లా అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను ఇతర అవసరాలకు మళ్లిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పేదలకు సేవ చేయాల్సిన బాధ్యత ప్రతి అధికారి పై ఉందని, ఎస్సీ, ఎస్టీల సమస్యల పట్ల మానవతా దృక్పథంతో పనిచేయాలని సూచించారు. పదోన్నతుల్లో, రోస్టర్ అమలులో ఎస్సీ, ఎస్టీలకు అన్యాయం జరిగితే



సహించబోమని, దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఎస్సీ, ఎస్టీ భూముల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. కార్పొరేషన్ల ద్వారా అమలవుతున్న పథకాలు అర్హులైన పేదలకు చేరేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. అట్రాసిటీ కేసులలో బాధితులకు చెల్లించాల్సిన పెండింగ్ నిధుల కోసం వెంటనే ప్రతిపాదనలు పంపాలని, అలాగే కులాంతర వివాహాలు చేసుకున్న జంటలకు ప్రోత్సాహకం, అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి పథకం కింద కావలసిన నిధులకు ప్రతిపాదనలు పంపితే వాటిని మంజూరు చేయించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎన్ఆర్ఈజీఎస్ కింద ప్రతి గ్రామంలో అంగన్వాడీ , గ్రామ పంచాయితీ భవనాలు, గోదాము, మహిళా భవనము, పాఠశాల కాంపౌండ్



నిర్మాణాలకు తక్షణమే మంజూరులు పొందాలని సూచించారు. జిల్లాలో నిధులు అందుబాటులో ఉన్నందున మంజూరులు తీసుకో వలసిన బాధ్యత ఎంపీడీవోలదని పేర్కొన్నారు. అనంతరం పటాన్చెరు మండలం ఇంద్రేశం గ్రామానికి చెందిన పది మంది ఎస్సీ రైతులకు డ్రాఫ్ట్ పాస్‌బుక్‌లను అందజేశారు. పలువురు ఎస్సీ,ఎస్టీలు తమ సమస్యల పై అందజేసిన ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సమావేశంలో ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు రాంబాబు నాయక్, జిల్లా శంకర్, అదనపు కలెక్టర్లు మాధురి, పాండు, అదనపు ఎస్పీ రఘునందన్ రావు, సాంఘిక సంక్షేమ శాఖ డీడీ అఖిలేష్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, డీఎస్పీలు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

## పారిశ్రామిక క్షేత్ర సందర్శన ద్వారా వృత్తి విద్యల పై అవగాహన

**– ఎండి. సలీం షరీఫ్, మండల విద్యాధికారి కోదాడ**

కోదాడ : జనవరి 07(తెలంగాణ పత్రిక)

పీఎం శ్రీ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల కోదాడ విద్యార్థులు ఇండస్ట్రియల్ విజిట్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాలలో బ్యూటీషన్, ఐటీ ఒకేషనల్ కోర్సుల విద్యార్థులు పారిశ్రామిక క్షేత్ర సందర్శన లో భాగంగా పాఠశాల నుండి బయలుదేరి ఖమ్మం వెళ్లడం జరిగింది. విద్యార్థులతో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మండల విద్యాధికారి ఎండి. సలీం షరీఫ్ వెళ్లి ఖమ్మం పట్టణంలోనిగ్రీన్ ట్రెండ్స్ బ్యూటీ పార్లర్ సందర్శించినారు, అందులో విద్యార్థులకు బ్యూటీషన్ సంబంధించిన



పరికరాలు, మెటీరియల్ వినియోగించడాన్ని ప్రత్యక్షంగా చేసి అవగాహన కల్పించడం జరిగింది. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీకి సంబంధించి ఐటీ హబ్ ను సందర్శించి, టాస్క్ మేనేజర్ తో చర్చించి ప్రత్యక్షంగా కంప్యూటర్ కమ్యూనికేషన్



విషయ పరిజ్ఞానం పట్ల అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఒకేషనల్ కోర్స్ ఉపాధ్యా యులు సరిత, విజయలక్ష్మి, పద్మావతి, ఖాజా మియా, వేణు కుమార్, సక్రు, సురేష్ విద్యార్థులు పాల్గొన్నారు.

## వున్నం అచ్చమ్మకు ఘన నివాళి - మాజీ ఎంపీ నామ



తెలంగాణ పత్రిక జనవరి 7 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో

నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వున్నం బ్రహ్మయ్య మాతృమూర్తి అచ్చమ్మ మంగళవారం రాత్రి మృతి చెందారు. ఇట్టి విషయం తెలిసిన బీఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు బుధవారం ఉదయం ముజ్జుగూడెం గ్రామంలోని వారి స్వగృహానికి వెళ్లి అచ్చమ్మ పార్థివ దేహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించి, ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని నామ ప్రార్థించారు. ఈ సందర్భంగా బ్రహ్మయ్య కుటుంబ సభ్యులను నామ పరామర్శించి ఓదార్చినారు. ఈ కార్యక్రమంలో మరికంటి ధనలక్ష్మి, మోరంపూడి ప్రసాద్ రావు, నాగు బండి శ్రీనివాసరావు, కోటి సైదిరెడ్డి, మరికంటి రేణుబాబు, షేక్ హుస్సేన్, శీలం వెంకటలక్ష్మి,అనగాని నర్సింహారావు, వెన్నబోయిన శ్రీను, శీలం వెంకట నర్సయ్య, బొడ్డు వసంత, రాజేశ్వరాపురం సర్పంచ్ దండా రంగయ్య, జటంగి వెంకటేశ్వర్లు, భువనగిరి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## కేజీ టు పీజీలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం



గంభీరావుపేట తెలంగాణ పత్రిక జనవరి 7

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలోని కేజీ టు పీజీలో "భవిత" కేంద్రంలో ఐఈఆర్ పి వెంకటేశం ఆధ్వర్యంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని నిర్వహించారు ఇందులో భాగంగా పిల్లలకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు దివ్యాంగులు ఎల్లప్పుడూ మనో ధైర్యాన్ని కోల్పోకుండా ధైర్యంతో ఉండాలని వెంకటేశం తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఏం. శ్రీనివాస్ మండల విద్యాధికారి ఎస్ గంగారాం గర్ల్స్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు కే పద్మాదేవి వివిధ పాఠశాలల ఉపాధ్యాయ బృందం తల్లిదండ్రులు పాల్గొని సంతోషాన్ని వ్యక్తం చేస్తూ భవిత కేంద్రం పిల్లల్లు కేరింతలతో ఉత్సాహంగా పాల్గొన్నారు.

## ఆలస్య రుసుముతో 27 వరకు ఫీజు గడువు

సంగారెడ్డి జనవరి 07 తెలంగాణ పత్రిక న్యూస్ ప్రతినిధి....



సంగారెడ్డి జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు తెలిపిన వివరాల ప్రకారం, పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు రాస్తున్న విద్యార్థులు ఆలస్య రుతుంతో ఈనెల 21 నుంచి 27 తేదీ వరకు పరీక్ష ఫీజు చెల్లించవచ్చు. తాత్కాల్ పథకం కింద రూ. వెయ్యితో ఫీజు ఈ చెల్లింపులు చేసుకోవచ్చని ఆయన సూచించారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## రోడ్డు భద్రత అంశాల నిబంధనలను పాటించాలి. ట్రాఫిక్ ఎస్సై అంజిరెడ్డి



కోదాడ : జనవరి 07(తెలంగాణ పత్రిక)

సూర్యాపేట జిల్లా జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ ఆదేశాను సారం బుధవారం కోదాడ పట్టణ గుడిబండ రోడ్డు లోని మై హోం ఎస్టేట్ ఆవరణలో ఏర్పాటు చేసిన రోడ్డు భద్రత మాసోత్సవాల సమావేశంలో కోదాడ పట్టణ ట్రాఫిక్ ఎస్సై అంజిరెడ్డి, మై హోమ్ ఎస్టేట్ మేనేజర్ చెరుకు అశోక్ వారు పాల్గొని మాట్లాడుతూ. మద్యం సేవించి వాహనం నడపరాదని, ప్రతి ఒక్క వాహనదారులు ట్రాఫిక్ రూల్స్ నియమ నిబంధనలను పాటించాలని, బైక్ వాహనదారులు త్రిబుల్ రైడింగ్ చేయరాదని మితిమీరిన వేగంతో ప్రయాణించరాదని, ప్రతి ఒక్క వాహన దారులు డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ కాగితాలు కలిగి ఉండాలని సూచించారు. రాంగ్ రూట్ డ్రైవింగ్ చేయరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో విష్ణువర్ధన్ రావు, ముత్యాలు, హెచ్ఆర్ ప్రవీణ్, బాలు, బాబురావు, రాజా, వివిధ విభాగాల మేనేజర్లు ఉద్యోగులు లారీ డ్రైవర్లు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ ఉద్యోగుల సమస్యల పై మంత్రి పొంగులేటి దృష్టి

- మంత్రి పొంగులేటికి ఎంప్లాయిస్ యునైటెడ్ అసోసియేషన్ ప్రతినిధుల వినతి




ఆత్మకూరు, జనవరి 07, (తెలంగాణ పత్రిక):

తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ యునైటెడ్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు సాదుల శ్రీకాంత్ ఆధ్వర్యంలో సంఘం ప్రతినిధులు రాష్ట్రవ్యాప్తంగా గ్రామపంచాయతీల్లో పనిచేస్తున్న కారోబార్లు, సిబ్బంది ఎదుర్కొంటున్న పలు సమస్యలను వరంగల్ ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జ్, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి వినతిపత్రంగా అందజేశారు. ఈ సమావేశంలో సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ అంకం సదానందం, రాష్ట్ర కన్వీనర్ నాగన బోయిన శ్రీనివాస్, రాష్ట్ర కమిటీ సభ్యులు పాల్గొన్నారు. గ్రామపంచాయతీల్లో సిబ్బంది కొరత, పని భారం, వేతనాలు, పరిపాలనా ఇబ్బందులు, విధుల నిర్వహణలో ఎదురవుతున్న సమస్యలను మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఉద్యోగుల సమస్యలను సానుకూలంగా విన్నారు. గ్రామపంచాయతీ వ్యవస్థ బలోపేతానికి ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం సీరియస్‌గా పరిశీలిస్తుందని, సాధ్యమైనంత త్వరగా పరిష్కార దిశగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మంత్రి స్పందన పై సంఘం నాయకులు సంతృప్తి వ్యక్తం చేస్తూ, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ముందుకు రావడం అభినందనీయమని పేర్కొన్నారు.

## ఎన్‌హెచ్ 163 పై మేడారం జాతర ఏర్పాట్లకు శ్రీకారం

- ఆత్మకూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో భక్తుల సౌకర్యార్థం హోర్డింగ్ పాయింట్లు ఏర్పాట్లు
- సి ఐ సంతోష్



ఆత్మకూర్, జనవరి 07, (తెలంగాణ పత్రిక):

శ్రీ సమ్మక్క సారలమ్మ మేడారం జాతర 2026 సందర్భంగా జాతీయ రహదారి ఎన్‌హెచ్ 163 పై ఆత్మకూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ట్రాఫిక్ నియంత్రణ, భక్తుల సౌకర్యార్థం ప్రత్యేకంగా హోల్డింగ్ పాయింట్లను గుర్తించారు. ఇందులో గుడెపాడు, నీరుకుళ్ళ క్రాస్,కాటాక్షపూర్ ప్రాంతాలను హోల్డింగ్ పాయింట్లుగా నిర్ణయించారు. ఈ నేపథ్యంలో బుధవారం ఆయా హోల్డింగ్ పాయింట్లలో విస్తృతంగా శుభ్రత పనులు చేపట్టడంతో పాటు, "మేడారం జాతర2026 హోల్డింగ్ పాయింట్" అనే సూచిక బోర్డులను ఏర్పాటు చేసినట్లు ఆత్మకూర్ ఎస్‌హెచ్‌ఓ సిఐ సంతోష్ తెలిపారు. మెడారం జాతర సమయంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు ఏర్పాట్లు చేపడుతున్నామని, శాంతి భద్రతలు, ట్రాఫిక్ నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకుంటామని ఎస్‌హెచ్‌ఓ సిఐ సంతోష్ పేర్కొన్నారు.

## తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ మండల అధ్యక్షుడిగా కోమాండ్ల చంద్రారెడ్డి నియామకం

- కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా నాయకత్వం ప్రకటన

ఆత్మకూర్, జనవరి 07, (తెలంగాణ పత్రిక):



ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ క్రియాశీల నాయకుడు కోమాండ్ల చంద్రారెడ్డిని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ మండల అధ్యక్షుడిగా నియమించారు. కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాల అమలు, ప్రజా సమస్యలపై పోరాటం, పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తున్న సేవలను గుర్తించిన హనుమకొండ జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు బొచ్చు చందర్ ఈ నియామకాన్ని అధికారికంగా ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా ప్రజల మధ్య విస్తృతంగా పనిచేస్తూ, పార్టీ కార్యక్రమాల ప్రచారం, సంఘటనా బలోపేతంలో కోమాండ్ల చంద్రారెడ్డి చురుకైన పాత్ర పోషించినట్లు పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. ఆయన సేవలను పరిగణనలోకి తీసుకుని మండల స్థాయిలో సేవాదళ్ బాధ్యతలను అప్పగించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కోమాండ్ల చంద్రారెడ్డి మాట్లాడుతూ, తనపై నమ్మకంతో బాధ్యత అప్పగించిన హనుమకొండ జిల్లా సేవాదళ్ అధ్యక్షులు బొచ్చు చందర్, పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఇనుగాల వెంకట్రామ్ రెడ్డి, టీపీసీసీ ఎస్సీ డిపార్ట్మెంట్ రాష్ట్ర కన్వీనర్ పెరుమాండ్ల రామకృష్ణతో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతను పార్టీ ఆదేశాలకు అనుగుణంగా, సేవాదళ్ బలోపేతం, కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం అంకితభావంతో నిర్వర్తిస్తానని ఆయన స్పష్టం చేశారు.

# భిక్నూర్ గడ్డ.. పరిశ్రమలకు అడ్డా కానివ్వం!

- సర్పంచ్‌ల పరిశ్రమ వద్దు అని ఏకగ్రీవ తీర్మానం
- యువత పోరాట నినాదం
- కార్యక్రమంలో వెల్లువెత్తిన వ్యతిరేకత ఎమ్మెస్ ఎన్ పరిశ్రమను కూడా మూసివేయాలని డిమాండ్

భిక్నూర్, జనవరి 7 ( తెలంగాణ పత్రిక టౌన్ ప్రతినిధి )

భిక్నూర్ మండలంలో ప్రతిపాదిత నూతన పరిశ్రమల ఏర్పాటు పై నిరసన జ్వాలలు మిన్నంటాయి. స్థానిక ప్రజాప్రతినిధులు, యువత మరియు రైతాంగం ఒక్కతాటిపైకి వచ్చి "పరిశ్రమలు వద్దు మా పర్యావరణమే ముద్దు" అంటూ గర్జించారు. బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో ప్రజల గొంతుక బలంగా వినిపించింది.

**ఏకమైన గ్రామ పంచాయతీలు**

మండలంలోని దాదాపు అన్ని గ్రామాల సర్పంచ్‌లు ఈ సందర్భంగా తమ నిరసనను వ్యక్తం చేశారు. పరిశ్రమల వల్ల భూగర్భ జలాలు కలుషితమై, వ్యవసాయం కుంటుపడుతుందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామాల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఎట్టి పరిస్థితుల్లోనూ కొత్త పరిశ్రమలకు అనుమతులు ఇవ్వకూడదని వారు డిమాండ్ చేశారు.

**యువత హెచ్చరిక..**

మండల యువత ఈ పోరాటంలో కీలక పాత్ర





పోషిస్తోంది. "ప్రభుత్వం మొండిగా ముందుకెళ్లి అనుమతులు ఇస్తే, ఎంతటి పోరాటానికైనా సిద్ధం" అని యువత హెచ్చరించింది. పరిశ్రమల వల్ల ఉపాధి మాట దేవుడెరుగు, ఉన్న ఆరోగ్యం పాడవుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వక్త మాట్లాడుతూ అధికారులకు సూటి ప్రశ్నలు వేశారు. హాజరైన కాలుష్య నియంత్రణ మండలి (PCB) అధికారులకు వక్తలు చుక్కలు చూపించారు. ఇప్పటికే ఉన్న ఎంఎస్ ఎన్పరిశ్రమ వల్ల జరుగుతున్న కాలుష్యాన్ని ప్రస్తావిస్తూ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. "ఈ పరిశ్రమల నుండి వచ్చే వ్యర్థాలతో కలుషితమైన నీటిని మీరు తాగగల రా?" అని ఓ వక్త ప్రశ్నించగా అధికారులు మౌనం వహించాల్సి వచ్చింది.

**ప్రధాన డిమాండ్లు:**

కొత్తగా ప్రతిపాదించిన పరిశ్రమల అనుమతులను తక్షణమే రద్దు చేయాలి. కాలుష్యానికి కారణమవుతున్న ప్రస్తుత MSN పరిశ్రమను కూడా మూసివేయాలి. ప్రజల అభిప్రాయాలతో కూడిన నిజమైన నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి పంపాలి. ఈ ప్రజాభిప్రాయ సేకరణలో వ్యక్తమైన నిరసనలు, వాస్తవ పరిస్థితులు యథాతథంగా ప్రభుత్వం దృష్టికి వెళ్తాయా లేక నివేదికల్లో మార్పులు జరుగుతాయా? అన్నది ఇప్పుడు మండల వ్యాప్తంగా చర్చనీయాంశమైంది. తమ గోడును ప్రభుత్వం వినకుంటే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని భిక్నూర్ ప్రజలు హెచ్చరిస్తున్నారు.

# జమ్మికుంట కళాశాల మైదానాన్ని పరిశీలించిన కేంద్ర మంత్రి

- సింథటిక్ స్టేడియానికి రూ.6.5 కోట్లు
- హుజురాబాద్ జమ్మికుంట లో బీజేపీనీ గెలిపించండి.
- రాష్ట్ర ప్రభుత్వానికి నిధులు లేవని, ఇప్పటివరకు పైసా కూడా లేదు.
- అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తాం :
- కేంద్ర మంత్రి బండి సంజయ్

హుజురాబాద్ జనవరి 07 (తెలంగాణ పత్రిక)

హుజూరాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీలను బీజేపీకి అప్పగిస్తే అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తామని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. జమ్మికుంట డిగ్రీ అండ్ పీజీ కాలేజీ ఆవరణలో సింథటిక్ స్టేడియం నిర్మాణానికి సంబంధించి స్థలాన్ని పరిశీలించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో, ప్రతి మున్సిపాలిటీల్లో బీజేపీ అధికారంలో లేకపోయినా కేంద్రం నుంచి ప్రత్యేక నిధులు తీసుకొచ్చి అభివృద్ధి పనులు చేస్తున్నామని తెలిపారు. జమ్మికుంట రైల్వే స్టేషన్ను అమృత్ పథకంలో చేర్చి కరీంనగర్ తరహా మాదిరిగా ఆధునీకరిస్తామని స్పష్టం చేశారు. జమ్మికుంట డిగ్రీ ,పీజీ కాలేజీ స్థలంలో సింథటిక్ స్టేడియం నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం రూ.6.5 కోట్లు మంజూరు చేసిందని తెలిపారు. మరిన్ని నిధులు తీసుకొచ్చి స్టేడియం పూర్తి చేస్తామని, వెంటనే టెండర్ ప్రక్రియ ప్రారంభించి పనులు మొదలు పెడతామని అన్నారు. కళాశాల ప్రిన్సిపల్, సిబ్బందితో సమావేశమై వారి సూచనలు స్వీకరించారు. కాలేజీకి చెందిన కొంత భూమి కబ్జాకు గురైందన్న ఫిర్యాదులు వచ్చాయని, ప్రభుత్వ భూముల కబ్జాలకు తాను పూర్తిగా వ్యతిరేకమని స్పష్టం చేశారు. జమ్మికుంటలోనూ కబ్జాలపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.



**కేంద్ర నిధులతోనే అభివృద్ధి**

హుజూరాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీల్లో బీజేపీ ఛైర్మన్లు లేరని, రాష్ట్రంలో అధికారంలో లేనప్పటికీ కేంద్ర మంత్రిగా నియోజకవర్గ అభివృద్ధికి పూర్తిస్థాయిలో కృషి చేస్తున్నానని తెలిపారు. ఇటీవల జమ్మికుంట తోపాటు హుజూరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రులకు రూ.3 కోట్ల విలువైన వైద్య పరికరాలు అందించామని చెప్పారు. కుల సంఘాలు, ఆలయాలు, పాఠశాలలకు కూడా నిధులు మంజూరు చేసినట్లు వివరించారు. జమ్మికుంట మున్సిపాలిటీ అయినా అభివృద్ధి లేదని, వర్షాలు వస్తే మునిగిపోయే కాలనీలు ఎన్నో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అభివృద్ధికి సహకరించే పరిస్థితి లేకపోవడంతో ప్రజలను ఆలోచించాలని కోరారు.



**నాయిని చెరువు అభివృద్ధి, ఆహ్లాదకరమైన పార్కును ఏర్పాటు చేస్తాం.**

జమ్మికుంట మున్సిపాలిటీని బీజేపీకి అప్పగిస్తే నాయిని చెరువును పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. బోటింగ్, పార్క్ సదుపాయాలతో అహ్లాదకరంగా తీర్చిదిద్దుతామన్నారు.రాష్ట్ర ప్రభుత్వానికి నిధులు లేవని, ఇప్పటివరకు పైసా కూడా ఇవ్వలేదని విమర్శించారు.కేంద్రం నుంచి నిధులు తెచ్చి అభివృద్ధి చేయగల శక్తి బీజేపీకే ఉందని ప్రజలు గుర్తించాలని విజ్ఞప్తి చేశారు.

**అద్దె కుటుంబాలకు భరోసా**

అలాగే అద్దె కుటుంబాల్లో మరణాలు జరిగితే ఇళ్ల యజమానులు ఇబ్బందులకు గురిచేస్తున్నారని పేర్కొంటూ, జిల్లా కలెక్టర్, ఆర్డీవోతో మాట్లాడి స్థలం కేటాయిస్తే ఎంపీ నిధులతో ప్రత్యేక భవన సముదాయాన్ని నిర్మించి బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి క్రిష్ణారెడ్డి, స్థానిక నేతలు ఆకుల రాజేందర్,కోలకాని రాజు, శివశంకర్, రఘు తదితరులు పాల్గొన్నారు.

# జనవరి 18న ఖమ్మం బహిరంగ సభలో పాల్గొని జయప్రదం చేయండి - సిపిఐ

కోటగిరి మండలం తెలంగాణ పత్రిక జనవరి 7.

కోటగిరి మండల కేంద్రంలోని ఖమ్మం బహిరంగ సభను విజయవంతం చేయాలని సిపిఐ మండల కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం ను ఉద్దేశించి సిపిఐ జిల్లా కార్యదర్శి పి. సుధాకర్, సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై. ఓమయ్యలు మాట్లాడుతూ సిపిఐ 1925 డిసెంబర్ 26న కాన్పూర్‌లో ఆవిర్భవించిన నాటినుండి నేటి వరకు ప్రజా సమస్యలపై రాజీ లేని పోరాటాలు నిర్వహిస్తున్నదని అన్నారు. ఈ నెల 18న ఖమ్మంలో జరిగే సిపిఐ శతజయంతి ముగింపు ఉత్సవాలలో పెద్ద



ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. నైజామ్ కాలంలో సాయుధ రైతాంగ పోరాటంలో 4000 మంది సిపిఐ కార్యకర్తల బలిదానంతోనే భారతదేశంలో హైదరాబాద్ సంస్థానం విలీనం చేయడం జరిగిందన్నారు. సామ్రాజ్యవాద దేశం అమెరికా వెనుజుల దేశ అధ్యక్షుడునీ అరెస్టు చేసి అమెరికా తరలించడం సిగ్గు చేటనీ అన్నారు. దీనిపై దేశ ప్రధాని మోదీజీ మాట్లాడాలని తెలిపారు. ఈ సమావేశంను ఉద్దేశించి సిపిఐ బాన్సువాడ నియోజక వర్గ ఇంచార్జ్ దుబాస్.రాములు, సిపిఐ మండల కార్యదర్శి ఏ. విఠల్ గౌడ్ సమావేశంలో మాట్లాడారు. ఈ సమావేశంలో సిపిఐ పోతంగల్ మండల కార్యదర్శి ప్రసాద్, సిపిఐ కోటగిరి మండల నాయకులు నల్ల. గంగాధర్, శంకర్, గూడు, రాజు, వీరేశం, కప్ప.హన్మండ్లు, సాయిలు, గంపలి. హన్మండ్లు తదితరులు పాల్గొన్నారు.

# సాగునీటి కోసం స్వచ్ఛందంగా కాల్వలోని గడ్డిని తొలగించిన వీణవంక అన్నదాతలు

వీణవంక ప్రతినిధి, డిసెంబర్ 7 ( తెలంగాణ పత్రిక).

వీణవంక మండల కేంద్రంలోని వీణవంక చెరువు సాగునీటి కాలువ, గడ్డితో చెత్త పేరుకుపోయి దుర్భరంగా ఏర్పడగా,మొద్దుల కాల్వకు చెందిన రైతులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి, సోమవారం, మంగళవారం, బుధవారం కాలువలోని చెట్లను, చెత్తను శుభ్రపరుస్తూ,సాగునీటిని పంట పొలాలకు అందిస్తున్నారు. అనంతరం అన్నదాతలు మాట్లాడుతూ... ప్రతి పసలు కు చెరువు కింది సాగునీటి కాలువలను వందరోజుల పనిలో పెట్టి, సాగునీటి కాల్వలను వలన శుభ్రపరచాలని, గ్రామాలలో సర్పంచులు సాగునీటి కాలువల శుభ్రం చేయడానికి, తమ వంతు అన్నదాతలకు సహాయం అందించాలని, దేశానికి అన్నం పెట్టే రైతన్నలను ఎల్లప్పుడూ కంటికి రెప్పలాగా కాపాడాలని, రాజకీయ నాయకులు, ప్రజా ప్రతినిధులు, మేధావులు, అధికారులు, రైతుల శ్రేయస్సు కోసం పాటుపడాలన్నారు. ఈ స్వచ్ఛంద శ్రమదానంలో వేణు రవీందర్, ముద్దేర శ్రీనివాస్, వేణు సంపత్, తాటికొండ సదానంద చారి,వేణు కిషన్, పోతరవేన



రాజయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ లూయి బ్రెయిలీ 217వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు





తెలంగాణ దినపత్రిక జనవరి 7 నిజామాబాద్ జిల్లా.

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని నూతన కలెక్టరేట్ కు సమీపంలో గల స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీ కన్స్ట్రక్షన్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న అందుల వనరుల కేంద్రం ఆవరణలో అంధుల జీవనజ్యోతి, అక్షర ప్రదాత, బ్రెయిలీ లిపి నిర్మాత డాక్టర్ లూయి బ్రెయిలీ217వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా సంక్షేమ అధికారిని రసూల్ బి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రాజశ్రీ మరియు నిజామాబాద్ జిల్లా పోలీస్ కమిషనర్ సాయి చైతన్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లూయి బ్రెయిలీ ఒక లిపి కాదని అందుల ఆశాజ్యోతి గా మహోన్నత మార్గానికి శ్రీకారం చుట్టారని వారు పేర్కొన్నారు.. అందుల అభ్యున్నతికి అందత్వమనేది ఒక అడ్డు కాదని వారు ఉన్నత శిఖరాలకు ఎదగాలని వారిలో ఆత్మవిశ్వాసం కల్పించే దిశగా తన తండ్రి ప్రోత్సాహం ద్వారా లిపిని తయారు చేయడం జరిగిందని తెలిపారు. సర్వేంద్రియానం నయనం ప్రధానం అని పెద్దలు చెప్పడం జరిగిందని కళ్ళులేకున్నప్పటికీ ప్రపంచాన్ని ఏ విధంగా చూడడం అనేది ఆయన ఆలోచన ద్వారా బ్రెయిలీ లిపి లిఖించేందుకు ముందుకు రావడం జరిగిందని చెప్పారు. ఎప్పుడైతే ఎన్ని అడ్డంకులు వచ్చినప్పటికీ దివ్యాంగ విద్యార్థులైనప్పటికీ ఎవరు కూడా నిరాశ నిశ్రు హలకు గురి కాకుండా ఉండేందుకు ఆత్మవిశ్వాసం ధైర్యం ఆశ అనేది కలిగి ఉన్నప్పుడే వారు ఉన్నత స్థాయికి కచ్చితంగా ఎదగడం జరుగుతుందని తెలిపారు.. అలాగే స్నేహ సొసైటీ మానసిక దివ్యాంగుల పాఠశాల ప్రిన్సిపాల్ జ్యోతి , కార్యదర్శి సిద్దయ్య మరియు స్నేహ సొసైటీ ఉపాధ్యాయ సిబ్బంది మరియు జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రతి ఒక్కరి సహకారంతో స్నేహా సొసైటీ దివ్యాంగ విద్యార్థులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకురావడం జరిగిందన్నారు.. అలాగే గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డులో చోటు సంపాదించుకోవడం జరిగిందని తెలిపారు.. సకలాంగులకు దీటుగా స్నేహ సొసైటీ విద్యార్థినీ విద్యార్థులు రికార్డులు సృష్టిస్తున్నారని చెప్పారు.. అలాగే ఆగస్టు 15 వ తేదీ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో సైతం జాతీయ సమైక్యత పాటపై సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించి ఒక గుర్తింపు తీసుకురావడం జరిగిందన్నారు.. అలాగే దివ్యాంగ విద్యార్థులైనప్పటికీ కూడాను చాలామంది సైంటిస్టులుగా ఒక ఐఏఎస్ ఐపీఎస్ మరియు ప్రభుత్వ ఉద్యోగాల్లో సైతం రాణించడం జరిగిందన్నారు.. ఉన్నత స్థాయికి ఎదగడానికి ఏది అడ్డు కాదని స్నేహ సొసైటీ దివ్యంగా విద్యార్థులు సైతం నిరూపిస్తున్నారని వారు అభినందించారు.. ప్రతి తల్లిదండ్రులు పిల్లల్లో ఇలాంటి లోపాలు ఉన్నప్పటికీ ఉన్నతస్థాయికి ఎదిగే దిశగా ప్రోత్సాహం అందించాలని సూచించారు.. ఇదిలా ఉండగా నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య దృష్టికి దివ్యాంగులు ఎదుర్కొంటున్న సమస్యలను తీసుకురావడం జరిగింది.. అందుకు అనుగుణంగా వెంటనే స్పందించిన పోలీస్ కమిషనర్ వారి సమస్యలకు అలాగే దివ్యాంగులకు ప్రజలకు ఉపయోగపడే మంచి ఆలోచన అనేది తీసుకురావడం సంతోషకరమన్నారు.. అలాగే ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగాల్లో స్థిరపడినటువంటి వారు ఎదుర్కొంటున్న సమస్యలను సైతం అధిగమించే దిశగా ప్రత్యేక టోల్ ఫ్రీ నెంబర్ను సైతం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.. అయితే డయల్ 100 అనేది ప్రతి ఒక్కరికి ఖచ్చితంగా దృష్టికి వచ్చేది కానీ అవగాహన లోపము మరి ఇంకా ఏ ఇతర సమస్యలు మరోసారి పూర్తిస్థాయిలో తెలుసుకోవడం జరుగుతుందని తెలిపారు. దివ్యాంగ ఉద్యోగులు గాని విద్యార్థులు గాని ఎదుర్కొంటున్న సమస్యలు అనేది పసిగట్టి చెప్పడం ద్వారా వారి సమస్యలను తీర్చేందుకు పోలీస్ శాఖ సైతం కృషి చేస్తుందని తెలిపారు.. ఏదైతే అంధ విద్యార్థుల ఉన్నతి కోసం లూయి రచించిన లిపి ఆయన ఆశయాలను సాధించే దిశగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని కష్టపడాలని సూచించారు.. అనంతరం నోటుబుక్కులను పెన్నులను పంపిణీ చేశారు. స్నేహ సొసైటీ కార్యదర్శి ఎస్ సిద్దయ్య అందుల వనరుల కేంద్రంలో ఉన్న వసతులు మరియు దివ్యాంగ విద్యార్థుల ఉన్నతి కోసం కావలసిన సౌకర్యాలను జిల్లా సంక్షేమ అధికారిని దృష్టికి తీసుకురావడం జరిగింది.. అలాగే జిల్లా సంక్షేమ అధికారి రసూల్ బి ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగాల్లో రాణించడం దివ్యాంగుల ఉన్నతికి నిదర్శనం అన్నారు అలాగే కంప్యూటర్ శిక్షణను ఇచ్చేందుకు కృషి చేస్తామన్నారు... ఈ కార్యక్రమంలో స్నేహ సొసైటీ అందుల ప్రత్యేక పాఠశాల ప్రిన్సిపల్ జ్యోతి, మానసిక వికలాంగుల పాఠశాల ప్రిన్సిపల్ రాజేశ్వరి, అర్బన్ సిడిపిఓ సౌందర్య, అంధ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు సాయన్న , విసిఇవి అధ్యక్షుడు సాగర్, నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ బ్లైండ్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ఆరోగ్య రాజు మరియు 100 నిరుద్యోగుల సంఘం అధ్యక్షుడు ఇలియాజుద్దీన్ పాల్గొన్నారు. కార్యక్రమంలో సిపి సాయి చైతన్య స్నేహ సొసైటీ క్యాలెండర్ ను ఆవిష్కరించారు అంద విద్యార్థిని రజిని స్నేహ సొసైటీ పాఠశాలకు 50 వేల విలువైన క్లాస్ రూమ్ బెంచీలను విరాళంగా అందించారు.

# నీటి కష్టాలు తీర్చిన సర్పంచ్ శ్రీమతి కాకులమర్రి శ్రీలత - లక్ష్మణ్ బాబు

ఏటూరు నాగారం, (ములుగు) జనవరి 7 తెలంగాణ పత్రిక :

ప్రజల సమస్యల పట్ల తక్షణమే స్పందిస్తూ, అభివృద్ధిలోఏటూరునాగారం గ్రామ పంచాయతీని ఆదర్శంగా నిలుపుతున్నారు సర్పంచ్ కాకులమర్రి శ్రీలత మరియు లక్ష్మణ్ బాబు.గ్రామంలో గత కొంతకాలంగా తాగునీటి సమస్యతో ప్రజలు ఇబ్బంది పడుతున్న విషయాన్ని గమనించిన వీరు, సమస్య పరిష్కారం కోసం ప్రత్యేక దృష్టి సారించారు. గ్రామంలోని వివిధ వార్డులలో మొరాయించిన, పాడైపోయిన హ్యాండ్ పంపులను (చేతి పంపులను) వెంటనే గుర్తించి, వాటికి యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేయించారు. క్షేత్రస్థాయి పర్యవేక్షణ స్వయంగా వార్డుల్లో పర్యటించి ఎక్కడెక్కడ నీటి సమస్య ఉందో తెలుసుకుని, సాంకేతిక సిబ్బందితో పంపులను బాగు చేయించారు. నీటి ఎద్దడికి







చెక్:పంపులు మళ్లీ పనిచేయడంతో ముఖ్యంగా శివారు ప్రాంతాల్లో ఉన్న ప్రజల దాహార్తి తీరింది.నాయకత్వ పటిమ: ఏ సమస్య వచ్చినా అధికారులు మరియు ప్రజాప్రతినిధుల మధ్య సమన్వయం పాటిస్తూ, పరిష్కారం దిశగా అడుగులు వేయడంలో శ్రీలత-లక్ష్మణ్ బాబు ఎప్పుడూ ముందుంటారు. ప్రజల కష్టాలను తమ కష్టంగా భావించి, నిరంతరం గ్రామాభివృద్ధి కోసం శ్రమిస్తున్న ఈ జంట నాయకత్వం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. "ప్రజల సంక్షేమమే మా ధ్యేయం..ఏటూరునాగారాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే మా లక్ష్యం" అని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ప్రజా సేవకు పట్టుకొమ్మలు.. మన కాకులమర్రి శ్రీలత - లక్ష్మణ్ బాబు.

# రైతుల సమస్యల పరిష్కారానికి విద్యుత్ అంబులెన్సులు

- విద్యుత్ శాఖలో విప్లవాత్మక మార్పులు
- మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు నిర్మలా రెడ్డి

తెలంగాణ పత్రిక జనవరి 7 జగిత్యాల జిల్లా ప్రతినిధి





రైతుల సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం విద్యుత్ అంబులెన్స్ లు ఏర్పాటు చేసిందని మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు చింతల నిర్మలా రెడ్డి, జగిత్యాల జిల్లా సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డిలు తెలిపారు. బుధవారం జగిత్యాలలో నిర్మలరెడ్డి, కిషన్ రెడ్డి తో కలిసి విలేకరులతో మాట్లాడుతూ దేశానికి అన్నం పెట్టె రైతు సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తున్నాధన్నారు. రైతు భరోసా, రైతుల రుణమాఫీ, పంటలకు మద్దతు ధర కల్పించడం, సన్న వడ్లకు అదనంగా 500 బోనస్, ఇప్పుడు విధ్యుత్ అంబులెన్సులు ఏర్పాటు చేయడం అభినందనియమన్నారు. 1912 కి సమాచారమిస్తే విధ్యుత్ సమస్యలకు తక్షణ పరిష్కారం లభిస్తుందన్నారు. వారానికి 3 రోజులు అధికారులు రైతుల కష్టాలు, సమస్యలను ప్రత్యక్షంగా చూసేందుకు పొలాల్లో ప్రజాబాట కార్యక్రమం నిర్వహించనున్నారని వారు తెలిపారు. అన్నదాతలకు అదనంగా లోడ్ ఉంటే ట్రాన్స్ ఫార్మరర్లు ఏర్పాటు చేసి ప్రభుత్వం విద్యుత్ ఇబ్బందులను తొలగిస్తుందని నిర్మలా రెడ్డి, కిషన్ రెడ్డి లు పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను అర్హులైన వారికి అందజేయడంలో అధికారులు శ్రద్ధ తీసుకోవాలని వారు సూచించారు.

# నిర్మల్ పోలీస్..మీ పోలీస్

నిర్మల్ రూరల్ మండల్ తెలంగాణ పత్రిక జనవరి 7

నారి శక్తి లో భాగంగా మహిళా పోలీస్ సిబ్బంది, విశ్వనాథపేటలో ఒక గుర్తుతెలియని వ్యక్తి రోడ్డుపై ఉన్నాడని ఎస్ ఐ లింబాద్రి కి సమాచారం రాగానే వెంటనే స్పందించి సిబ్బంది ని అక్కడికి చేరుకుని అతణ్ణి చూడగా అతను అనరోగ్యంతో ఉండి స్పృహ లేకుండా ఉన్నాడు, వెంటనే 108 అంబులెన్స్ తెప్పించి అతణ్ణి అంబులెన్స్లో ఎక్కించి నిర్మల్ ప్రభుత్వ ఆస్పత్రి కిక వెళ్లి ఆతని కుటుంబీకుల వివరాలు తెలుసుకొని సమాచారం తెలియపరిచినారు, మహిళా పోలీస్ కూడ దేనిలో తక్కువ కాము అని పోటీ పడి ఉద్యోగం చేస్తున్నారు, అని జిల్లా ఎస్ పి డి ఆర్ జానకి షర్మిల ఐపీఎస్ గారు అభినందించారు




# రబింద్ర పాఠశాలలో మధుర వాణి పుస్తకావిష్కరణ




ముధోల్: 07 జనవరి (తెలంగాణ పత్రిక)

మండల కేంద్రమైన ముధోల్ లోని రబింద్ర ఉన్నత పాఠశా లలో పెద్దలమాట "అన్న పుస్తకాన్ని బుధవారం ఆవిష్కరించారు. ఈ పుస్తకాన్ని ప్రముఖకవులు శ్రీ జాదవ్ పుండలిక్ మధురవాణి అనే ప్రక్రియలో రచించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీకృష్ణ, జిడిఆర్తి ఆసుపత్రి యజమాన్యం కమల, స్త్రీవైద్య నిపుణులు దీపాజాదవ్, పిల్లల వైద్యనిపుణులు అనిల్ కుమార్ జాదవ్, మరాఠ సంఘం అధ్యక్షులు, కదం మోహన్ రావ్ పాటిల్, కవులు కదారి దశరత్,డి వినాయక్ రావు ,యాదగిరి, కొండూరి పోతన్న, గంగుల చిన్నన్న, బాస్వరాజు, ధర్మపురి, లక్ష్మణ్ రావ్ పాటిల్, రెడ్ల బాలాజీ, పీసర శ్రీనివాస్ గౌడ్ (కవయిత్రి), దేవిప్రియ, భైంసా పురపాలక సంఘం కౌన్సిలర్ చందూలాల్ పటేల్, మరాఠా సంఘం నాయకులు రఘువీర్ పాటిల్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ అసంవార్ సాయినాథ్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలతో విద్యార్థులు చక్కని విషయాలను తెలిపి, భాషాభివృద్ధికి తోడ్పడుతూ, అనేక ప్రకారు సాహిత్య ప్రక్రియలకు ఆధ్యుడవు తున్న ఔదవ్ పుండలిక్ కవులకు, పండితులకు భాషాభిమానులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రాంజేంధర్, చైర్మన్ భీమ్ రావు దేశాయ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేత

- గొప్ప మనసు చాటుకున్న సర్పంచ్ బెల్లి అశోక్ యాదవ్



యాచారం జనవరి 07 (తెలంగాణ పత్రిక ):

నిరుపేద కుటుంబానికి రూ. 10 వేల ఆర్థిక సహాయం అందజేసి మాల్ గ్రామ సర్పంచ్ బెల్లి అశోక్ యాదవ్ తన గొప్ప మనసును చాటుకున్నారు.గ్రామానికి చెందిన మస్కు రాములమ్మ గత వారం రోజుల క్రిందట అనారోగ్యంతో మరణించడం జరిగింది.స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న సర్పంచ్ బెల్లి అశోక్ యాదవ్ బుధవారం వారి కుటుంబాన్ని పరామర్శించి దశదినకర్మకు తన వంతు సహాయంగా 10వేల రూపాయలు అందజేశారు.అనంతరం మాట్లాడుతూ గ్రామంలోని నిరుపేదలకు ఏ ఆపద వచ్చినా సహాయం చేయడంలో ముందుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చిన్నోళ్ల పద్మ జాంగీర్,రెండవ వార్డు సభ్యులు గుడుగుంట్ల రామకృష్ణ, చౌదర్పల్లి రాజు తదితరులు ఉన్నారు.

# గ్రామ సర్పంచుల ఫోరం అధ్యక్షులుగా కొత్త గురువయ్య ఏకగ్రీవంగా ఎన్నిక.



కోదాడ : జనవరి 07(తెలంగాణ పత్రిక)

కోదాడ మండల పరిధిలోని చిమిర్యాల గ్రామ సర్పంచ్ కొత్త గురవయ్యను కోదాడ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షునిగా బుధవారం కోదాడ మండలం గ్రామ పంచాయతీల సర్పంచులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు కొత్త గురవయ్య మాట్లాడుతూ. తనను సర్పంచ్ల ఫోరం అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకునేందుకు సహకరించిన తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి, స్థానిక శాసన సభ్యురాలు పద్మావతి రెడ్డి కోదాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుమాటి వరప్రసాద్ రెడ్డి, గ్రామ సర్పంచులందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచు లందరూ గ్రామాలభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. మంత్రి, ఎమ్మెల్యే , సహాయ సహకారాలతో పెద్ద ఎత్తున నిధులు తీసుకువచ్చి గ్రామాలలోని మౌలిక సదుపాయాల కల్పనకు ప్రతి ఒక్కరు పనిచేయాలని తెలిపారు. మండలంలో ఉన్న సర్పంచులంతా ఐక్యమత్యంతో పనిచేసి మండలాన్ని అభివృద్ధిలో నెంబర్ వన్ మండలం గా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు పోతురాజు సత్య నారాయణ, పాలకి సురేష్, అలసగాని భవాని, బి బాబ్జి, పోలంపల్లి కుటుంబ రావు, కాసాని సంధ్య, బాజీ, రావుల భవాని బి. ఝాన్సీ, బల్లూరి స్నేహ గువ్వల శిరీష మందుల నాగయ్య, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నినాదం



## రాష్ట్ర వ్యాయామ ఉపాధ్యాయునికి ఘన సన్మానం



ముధోల్: 07 జనవరి (తెలంగాణ పత్రిక)

తెలంగాణ రాష్ట్ర వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అసోసియేట్ రాష్ట్ర అధ్యక్షునిగా మచ్చగిరి శ్రీనివాస్ ఎన్నికయ్యారు. దీంతో బుధవారం మండల కేంద్రమైన ముధోల్‌లోని జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు అమీర్ కుసురు ఆధ్వర్యంలో ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులకు క్రీడ రంగంపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తూ వారిలో దాగివున్న ప్రతిభను వెలికి తీస్తూ ఎప్పటి కప్పుడు క్రీడ రంగం పై పట్టు సాధించాలని విద్యార్థులకు మనో ధైర్యాన్ని నింపుతున్నారన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యాయామ అధ్యక్షునిగా ఎంపిక కావడం పై పాఠశాల ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు ఎన్. రాజేశ్వర్, రత్నాకర్,సంజయ్, రాజేశ్వర్, బాబు, ఇంద్ర, యోగిత శైలజ తోపాటు తదితరులు పాల్గొన్నారు

## కుత్బుల్లాపూర్‌లో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, జనవరి 7:

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని 293,294 డివిజన్లలో అర్హులైన లబ్ధి దారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బొంగనూరి కిషోర్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కిషోర్ రెడ్డి మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేద ప్రజల సంక్షేమం కోసం కోట్ల రూపాయలను సీఎం సహాయ నిధి ద్వారా అందజేస్తున్నారని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పేదల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందుకున్న లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సాదు యాదవ్, కావలి గణేష్, ఆకుల ప్రేమ్, కుమార్, రచ్చ నాయక్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## మాడుగుల గ్రామపంచాయతీకి లక్ష యాభై వేలతో ఎల్ఈడి లైట్లు ఏర్పాటు

– ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ రాఘవేందర్ రెడ్డి

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ) జనవరి 07



మాడుగుల గ్రామపంచాయతీ వీధి దీపాలకు (ఎల్ఈడి లైట్స్) ఏర్పాటు చేయుటకు ఒక లక్ష యాభై వేల రూపాయల చెక్కును గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్ మరియు వార్డు సభ్యులకు ఐక్యత ఫౌండేషన్ సభ్యులు సూదిని జైపాల్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు,ఈ సందర్భంగా సర్పంచ్ ముదేంటి రజిత దేవయ్య గౌడ్ ,ఉప సర్పంచ్ సూదిని శరత్ రెడ్డి మాట్లాడుతూ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి గ్రామ పంచాయతీ అభివృద్ధికి అడిగిన వెంటనే స్పందించి వీధి లైట్స్ ఏర్పాటుకు ఒక లక్ష యాభై వేల రూపాయలు విరాళం అందజేసిన సందర్భంగా వారికి మాడుగుల గ్రామ పంచాయతీ పాలక వర్గం తరుపున మరియు గ్రామస్తుల తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాడుగుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బట్టు కిషన్ రెడ్డి,మాడ్గుల మాజీ సర్పంచ్ శ్రీ సూదిని కొండల్ రెడ్డి,మాజీ సర్పంచ్ శ్రీ కాట్ల యాదయ్య గౌడ్,మాజీ ఎంపీపీ అన్నేపాక జంగయ్య,మార్కెట్ కమిటీ డైరెక్టర్ పల్లె జంగయ్య గౌడ్,సీనియర్ నాయకులు సూదిని కోదండ వెంకట్ రెడ్డి,వార్డ్ మెంబర్లు మిద్దె రాములు, పర్వతాలు, పులికంటి సైదులు మరియు గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించి నివాళ్ళు అర్పించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి

నల్లబెల్లి జనవరి 07 తెలంగాణ పత్రిక



కొండాపూర్ గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపారి జింకల సాంబయ్య నిన్న రాత్రి అనారోగ్యంతో మృతి చెంద గా మంగళ వారం రోజు వారి స్వగృహం అయినా నర్సంపేటలో వారి భౌతిక దేహానికి పూలమాల వేసి, నివాళులు అర్పించిన నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి , బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు డాక్టర్ బానోతు సారంగపాణి , బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రాయిడి రవీందర్ రెడ్డి,బిఆర్ఎస్ నర్సంపేట పట్టణ అధ్యక్షులు నాగేల్లి వెంకట నారాయణ గౌడ్ , మాజీ సర్పంచ్లు గూబ రాజు, వాసం కన్నయ్య, గ్రామ పార్టీ అధ్యక్షులు కొండ కుమార్, కొండ ఆనందం, బొమ్మిడి రాజిరెడ్డి, ఎస్.కె ఆజామ్, రాజ బోయిన చిన్న అయిలయ్య, పెద్ద ఐలయ్య, రమేష్, పెరమండ్ల వెంకటేశ్వర్లు, కృష్ణమూర్తి, తిరుపతి, మామిళ్ల దర్గయ్య, బోయిని యాకయ్య, రాజ్ కుమార్, అబ్బర బోయిన ఎల్ల స్వామి, సుధాకర్, కల్తీ సాంబయ్య, బొమ్మిడి కొమరారెడ్డి ,మాచర్ల రవి, శ్రీను, విజయ్, రాజు, నరేష్, పులుసం సురేష్, బోడ వెంకన్న, గూబ సంతు, మాచర్ల శంకర్, పాలడుగుల వైకుంఠం, సింగం స్వామి, యాకయ్య, కుక్కల రమేష్ నివాళులు అర్పించిన వారిలో పాల్గొన్నారు.

## అనుచిత వ్యాఖ్యలను ఖండించిన సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

కరీంనగర్ టౌన్,జనవరి7(తెలంగాణ పత్రిక)

రాహుల్ గాంధీని, సీఎం రేవంత్ రెడ్డిని ఉద్దేశించి అనుచిత వ్యాఖ్యలు చేసిన బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి గట్టి కౌంటర్ ఇచ్చారు. ఉరితీయా ల్సింది రాహుల్ గాంధీని కాదని, మానేరు ఇసుకను పందికొక్కులా తిని వేలకోట్లు సంపాదించిన కేటీఆర్ నే మానేరు నది ఒడ్డుకు ఉరితీయాలని నరేందర్ రెడ్డి అన్నారు. నేరెళ్ల దళిత బిడ్డలను కేటీఆర్ ఇసుక లారీలతో గుద్దించారని, తెలంగాణ సంపదను చెర పట్టారని అందుకే కేటీఆర్ నే ఉరితీయాలని ఆయన అన్నారు. రాహుల్ గాంధీని, రేవంత్ రెడ్డిని, విమర్శించే స్థాయి కేటీఆర్‌కు ఉందా అని ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా పాలన జరుగుతుంటే చూసి ఓర్వలేక కేటీఆర్ అడ్డగోలుగా మాట్లాడుతున్నారని నరేందర్ రెడ్డి



మండిపడ్డారు కేటీఆర్, కెసిఆర్ కుటుంబ బండారాన్ని, వేలకోట్ల అవినీతి సామ్రాజ్యాన్ని ఆ ఇంటి ఆడబిడ్డ కల్వకుంట్ల కవితనే బయట పెడుతోందని నరేందర్ రెడ్డి అన్నారు.కల్వకుంట్ల కవిత ఆరోపణలకు సమాధానం చెప్పకుండా కేటీఆర్ మతితప్పి మాట్లాడుతున్నారని అన్నారు.పదేళ్ల పాలనలో ప్రజలకు డబుల్ బెడ్ రూమ్ లు ఇల్లు ఇవ్వలేదని, హామీ ఇచ్చిన సంక్షేమ పథకాలు అమలు చేయలేదని,అలాంటి కేటీఆర్ తమను విమర్శిస్తారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. నోరు దగ్గర పెట్టుకోకపోతే కేటీఆర్ కు గుణపాఠం చెప్తామని, ఎక్కడ దొరికితే అక్కడ ఉరికిచ్చి కొడతామని, కాంగ్రెస్ కార్యకర్తల దెబ్బల రుచి చూడాల్సి వస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు..అసెంబ్లీకి వచ్చి ప్రభుత్వానికి సూచనలు సలహాలు ఇవ్వాలని ప్రజలు కేసీఆర్ ను గెలిపిస్తే, జీతం తీసుకుని ఫామ్ హౌస్ లో పడుకుంటున్నారని, అందుకేనా జనం గెలిపించింది అని ఎద్దేవా చేశారు. అసలు కేకే మహేందర్ రెడ్డి సీటును సిరిసిల్లలో కేటీఆర్ లాక్కొని అత్తెసరు మెజారిటీతో తొలిసారి ఎమ్మెల్యే అయ్యాడని, అలాంటి కేటీఆర్ కు రాహుల్ గాంధీని రేవంత్ రెడ్డిని విమర్శించే అర్హత లేదని అన్నారు. ఇంకోసారి ఇలాగే మాట్లాడితే కేటీఆర్ కు తగిన గుణపాఠం చెప్తామని తెలిపారు హెచ్చరించారు.

## విజిబుల్ పోలీసింగ్‌తో ప్రజల భద్రత, నమ్మకం పెంపు లక్ష్యం

– ఇల్లంతకుంట పోలీస్ స్టేషన్ వార్షిక తనిఖీల్లో జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే

ఇల్లంతకుంట జనవరి 7 తెలంగాణ పత్రిక

ప్రజల భద్రతతో పాటు పోలీస్ శాఖ పై నమ్మకం మరింత పెరిగేలా విజిబుల్ పోలీసింగ్ అమలు చేయాలని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే అన్నారు. ప్రతి ఫిర్యాదు పై తక్షణ స్పందనతో బాధితులకు చట్టప్రకారం న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. బుధవారం వార్షిక తనిఖీల్లో భాగంగా జిల్లా ఎస్పీ ఇల్లంతకుంట పోలీస్ స్టేషన్‌ను సందర్శించి విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. స్టేషన్ పరిసరాలు, వివిధ కేసుల్లో సీజ్ చేసిన వాహనాల వివరాలు, స్టేషన్‌కు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. స్టేషన్ భౌగోళిక మ్యాప్‌ను అధ్యయనం చేసి క్రైం హాట్‌స్పాట్‌ల వివరాలను అధికారుల నుంచి తెలుసుకున్నారు. అనంతరం పెండింగ్ కేసులు, కోర్టు కేసులు, ప్రస్తుతం దర్యాప్తులో ఉన్న కేసులను క్షుణ్ణంగా సమీక్షించారు. స్టేషన్ పరిధిలో శాంతిభద్రతల పరిస్థితులు, నేరాల స్థితిగతులపై అధికారులతో సవివరంగా చర్చించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ





మాట్లాడుతూ గతంతో పోలిస్తే నేరాల రేటు తగ్గుముఖం పట్టిందని తెలిపారు. కేసుల దర్యాప్తులో వేగం పెంచాలని, సాక్ష్యాల సేకరణలో నిష్పక్షపాత దృక్పథంతో పనిచేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్ అధికారులు, సిబ్బంది పనితీరు సంతృప్తికరంగా ఉందని అభినందించారు. పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాల్లో 5ఎ విధానాన్ని తప్పనిసరిగా పాటిస్తూ పరిశుభ్రతను కాపాడాలని, ఫైళ్లను క్రమపద్ధతిలో నిర్దేశిత ప్రదేశాల్లో ఉంచాలని ఆదేశించారు. ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా, క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని సూచించారు. పోలీస్ శాఖ వినియోగిస్తున్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై అధికారులు, సిబ్బందికి పూర్తి అవగాహన ఉండాలని తెలిపారు. సిబ్బందికి ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. పోలీస్ అధికారులు, సిబ్బంది తరచూ గ్రామాల్లో పర్యటిస్తూ ప్రజలతో సత్సంబంధాలు కొనసాగించాలని, అసాంఘిక కార్యకలాపాలు లేదా శాంతిభద్రతలకు విఘాతం కలిగించే అంశాలపై వెంటనే సమాచారం అందేలా ఇన్ఫర్మేషన్ వ్యవస్థను మరింత పటిష్టం చేయాలని ఆదేశించారు. మహిళల భద్రత, సైబర్ నేరాల నివారణ, మాదక ద్రవ్యాల నిర్మూలనపై అవగాహన కల్పించాలని, యువతలో చట్టంపై గౌరవం పెంపొందించేందుకు గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో సి.ఐ మొగిలి, ఎస్.ఐ అశోక్‌తో పాటు పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు

## ఆటో డ్రైవర్లకు ప్రమాద బీమా హెల్త్ కార్డుల పంపిణీ

గంభీరావుపేట తెలంగాణ పత్రిక జనవరి 7

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలో ఆటో డ్రైవర్లకు కేటీఆర్ ఆత్మీయ భరోసాగా 146 ప్రమాద భీమా హెల్త్ కార్డులను పంపిణీ చేశారు ఈ కార్యక్రమం ఉద్దేశించి వక్తలు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించగా ఉపాధి కోల్పోయిన ఆటో డ్రైవర్లకు కేటీఆర్ సిరిసిల్ల నియోజకవర్గంలోని ఐదువేల ఆటో కార్మికులకు ఆత్మీయ భరోసా కల్పించి ప్రమాద బీమా, చల్మెడ హెల్త్ కార్డుల పంపిణిలో భాగంగా ఈరోజు గంభీరావుపేట మండలంలో పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు రానున్న రోజులలో ట్రాక్టర్ డ్రైవర్లకు ట్రాలీ ఆటో కార్మికులకు ప్రమాద భీమా హెల్త్ కార్డు అందించాలని ఆలోచనలో కేటీఆర్ ఉన్నట్లు తెలిపారు బిఆర్ఎస్ పార్టీ ఆటో డ్రైవర్లకు అండగా ఉంటుందని అధైర్య పడవద్దని తెలుపుతూ కాంగ్రెస్





పార్టీకి నూకలు చెల్లిపోయాయని రానున్నది బిఆర్ఎస్ ప్రభుత్వం అని ధీమా వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య జిల్లా ఆటో యూనియన్ గౌరవ అధ్యక్షులు బొల్లి రామ్మోహన్ బిఆర్ఎస్ పార్టీ కార్మిక విభాగం జిల్లా అధ్యక్షులు మెంగళ శ్రీనివాస్ ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు అల్లే శ్రీనివాస్ సెస్ డైరెక్టర్ గొరినేని నారాయణరావు మండల అధ్యక్షులు పాపగారి వెంకటస్వామి గౌడ్ ప్రధాన కార్యదర్శి గంధ్యదపు రాజు మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు నాగపురి బాలరాజ్ గౌడ్ మండల ఉప సర్పంచుల ఫోరం అధ్యక్షులు స్థానిక ఉపసర్పంచ్ లక్కిరెడ్డి కమలాకర్ రెడ్డి పట్టణ అధ్యక్షులు పెద్దవేని వెంకట్ యాదవ్ భూపతి సురేందర్ ఆటో యూనియన్ మండల అధ్యక్షులు ఇబాదుల్లా ఖాన్ ఉపాధ్యక్షులు గుడికాడి మహేష్ తో పాటు వివిధ గ్రామాలలోని సర్పంచులు ఉప సర్పంచులు వార్డు మెంబర్లు బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ఆటో కార్మికులు తదితరులు పాల్గొన్నారు

## సంక్రాంతి రద్దీ నేపథ్యంలో జాతీయ రహదారి పై ట్రాఫిక్ ఆంక్షలు

– కట్టకొమ్ముగూడెం చౌరస్తా తాత్కాలిక మూసివేత పట్టణ సీఐ శివశంకర్

చిలుకూరు జనవరి 07:( తెలంగాణ పత్రిక )



సంక్రాంతి పండుగ సందర్భంగా వాహనాల రద్దీ భారీగా పెరుగుతున్న నేపథ్యంలో రహదారి ప్రమాదాలను నివారించేందుకు కోదాడ పట్టణ పోలీసులు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ విషయాన్ని బుధవారం కోదాడ పట్టణ సీఐ శివశంకర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కోదాడ పట్టణం గుండా వెళ్లే జాతీయ రహదారి కోదాడ బైపాస్‌లో ఉన్న కట్టకొమ్ముగూడెం చౌరస్తాను తాత్కాలికంగా మూసివేయనున్నట్లు వెల్లడించారు. ఈ నిర్ణయం మేరకు జనవరి 8వ తేదీ (గురువారం) నుండి కట్టకొమ్ముగూడెం చౌరస్తాను రెండు వైపులా పూర్తిగా మూసివేయడం జరుగుతుందని తెలిపారు. సంక్రాంతి పండుగ అనంతరం పరిస్థితులు సాధారణ స్థితికి వచ్చిన తర్వాత మళ్లీ రహదారిని తెరుస్తామని ఆయన స్పష్టం చేశారు. కట్టకొమ్ముగూడెం, ఉత్తమ్ పద్మావతి నగర్‌తో పాటు పరిసర గ్రామాల ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలుగా ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. ప్రత్యేకంగా పండుగ రోజుల్లో భారీ వాహనాలు, ప్రయాణికుల రద్దీ పెరగడం వల్ల రహదారి ప్రమాదాల ముప్పు అధికంగా ఉంటుందని సీఐ శివశంకర్ పేర్కొన్నారు. ప్రజల ప్రాణ భద్రతే ప్రధాన లక్ష్యంగా ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టినట్లు వివరించారు. ఈ నేపథ్యంలో వాహనదారులు హుజూర్‌నగర్ వంతెన క్రింద ఉన్న సేవా మార్గాన్ని మాత్రమే వినియోగించాలని పోలీసులు సూచించారు. రహదారి నిబంధనలను పాటిస్తూ పోలీసులకు సహకరించాలని కోరారు.

# అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులుగా ఎదగాలి

- రాష్ట్ర స్థాయి 6వ గిరిజన సంక్షేమ క్రీడా పోటీలు ప్రారంభించిన మంత్రి సీతక్క.

ఏటూరునా గారం, (ములుగు) జనవరి 7 తెలంగాణ పత్రిక :

విద్యార్థులు అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులుగా ఎదగాలని,ఆదివాసీ గిరిజన విద్యార్థులు క్రీడల్లో నైపుణ్యతను ప్రోత్సహించడం, ప్రతిభావంతులను గుర్తించడం, రాష్ట్రస్థాయిలో అవకాశాలు కల్పించడమే 6వ రాష్ట్ర స్థాయి గిరిజన సంక్షేమ క్రీడా పోటీలు నిర్వహించే ముఖ్య ఉద్దేశం అని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు.

రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ,

గిరిజన కమిషన్ ఆధ్వర్యంలో ఐటిడిఏ ఏటూరు నాగారం మండల కేంద్రంలోనీ జంబోరి మైదానంలో బుదవారం రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలు నిర్వహించగా ముఖ్య అతిథిగా రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణా భివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క పాల్గొని క్రీడా జ్యోతి వెలిగించి క్రీడలను ప్రారంబించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గిరిజన విద్యార్థులకు,



గిరిజన క్రీడాకారుల సంక్షేమం కోసం కట్టుబడి ఉందని వారి ఎదుగుదలకు, అభివృద్ధి కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుందని అన్నారు. రాష్ట్ర స్థాయి గిరిజన క్రీడా పోటీలు ములుగు జిల్లాలో నిర్వహించడం చాలా గర్వకారణం అని రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి క్రీడల్లో పాల్గొంటున్న క్రీడాకారులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఆటపాటలతో పాటు చదువు లో కూడా ప్రతిభ కనబరచాలని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ట్రైబల్ వెల్ఫేర్ విద్యాలయాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు మంచి ఫలితాలతో ముందుకు సాగుతున్నారని అదేవిధంగా రాబోయే టెన్త్ ఇంటర్ వార్షిక పరీక్షలలో ప్రథమ స్థానంలో ఉండేలా చదవాలని సూచించారు. విద్యార్థి దశలోనే శరీర దృఢత్వం అలవర్చుకోవాలని ఆరోగ్యమే మహాభాగ్యమని, విద్యార్థులు శ్రమదానం చేయడం, ఇతరులకు సహాయం చేయడం వంటి మంచి లక్షణాలు నేర్చుకోవాలని పేర్కొన్నారు. స్మార్ట్ ఫోన్, టెలివిజన్ కు ఆకర్షితులైన పిల్లలు మానసిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వసతి గృహాలలో ఉండే పిల్లలు ప్రతిరోజు క్రీడలకు ప్రాధాన్యత ఇస్తూ చదువుకోవాలని అన్నారు. క్రీడలలో గెలుపు ఓటమి సహజమని క్రీడలు స్నేహ పూర్వకంగా జరగాలని ఓడిపోయిన విద్యార్థులు తమలోపాలను తెలుసుకుంటూ రాబోయే క్రీడల్లో గెలుపు సాధించే విధంగా శ్రమించాలని , గెలుపొందిన విద్యార్థులు మరింత ఉన్నత లక్ష్యాలను సాధించడానికి కృషి చేయాలని స్పష్టం చేశారు. చదువును కష్టంతో కాకుండా ఇష్టంతో చదవాలని, గురువులను గౌరవించడం, పెద్దలను సంస్కారంతో మర్యాదపూర్వకంగా నమస్కారం అంటూ సంబోధించాలని, మహోన్నత వ్యక్తుల జీవిత చరిత్రలను తెలుసుకోవాలని, విద్యార్థి దశలోనే నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ పీఓ చిత్రా మిశ్రా, ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, గిరిజన క్రీడా శాఖ అధికారులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# మేడారంలో జరుగుతున్న అభివృద్ధి, సౌకర్యాల పనుల్లో వేగం పెంచాలి

- మేడారంలో జరుగుతున్న అభివృద్ధి పనుల పరిశీలన మంత్రి సీతక్క.

ఏటూరు నాగారం,(ములుగు) జనవరి 07 తెలంగాణ పత్రిక

జాతర సమీపిస్తుండటంతో మేడారంలో జరుగుతున్న అభివృద్ధి, సౌకర్యాల పనుల్లో వేగం పెంచాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అధికారులను ఆదేశించారు. బుధవారం ఎస్.ఎస్. తాడ్వాయి మండలం మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ అభివృద్ధి పనులను రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కెకాన్, ఐ టి డి ఏ పీవో చిత్ర మిశ్రాలతో కలిసి మేడారం మ్యూజియం, చిలకలగుట్ట, ఊరట్టం కాజ్ వే,



జంపన్న వాగు పరిసర ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ శుక్రవారం లోపు ఆర్చ్ పిల్లర్లు, సంబంధిత నిర్మాణ పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి గారి పర్యటన సందర్భంగా మేడారంలో సభ ఏర్పాటు కోసం స్థలాన్ని పరిశీలించి ఏర్పాటు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ముందస్తు ముక్కులు చెల్లించుకోవడానికి వస్తున్న భక్తులకు ఎలాంటి



ఆటంకం కలగకుండా దర్శనాలు కల్పించాలని, ప్రతి పనిని గడువులోగా పూర్తి చేయాలని అధికారులు ఆదేశించారు. మేడారం జాతరను విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు సమయానికి పూర్తి కావాలని, ప్రతి శాఖ బాధ్యతగా పనిచేయాలనిమంత్రి స్పష్టం చేశారు. భక్తుల భద్రత, సౌకర్యాలే ప్రధాన లక్ష్యంగా అధికారులు ముందుకు సాగాలని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి, ఆర్డీఓ వెంకటేష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# హుజురాబాద్‌లో డంపింగ్ యార్డ్ పై "సబ్బని సైరన్"

- సబ్బని వెంకట్ ఉద్యమానికి బలం రాజకీయ పార్టీల్లో కలవరం
- స్పందించకపోతే హైకోర్టు దాకా పోరు సబ్బని వెంకట్ స్పష్టం

హుజురాబాద్ జనవరి 07 (తెలంగాణ పత్రిక)

హుజురాబాద్ ప్రాంతంలో ఏర్పాటు చేయ తలపెట్టిన డంపింగ్ యార్డ్ అంశం ఇప్పుడు రాజకీయంగా కాకుండా ప్రజల జీవన సమస్యగా మారింది. గత టీఆర్ఎస్ ప్రభుత్వం చివరి దశలో జారీ చేసిన డంపింగ్ యార్డ్ జీవోను రద్దు చేయడంలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్లుగా నిర్లక్ష్యం వహించడం పట్ల ప్రజల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. ఈ అంశాన్ని మొదటగా బలంగా ప్రజల ముందుకు తీసుకొచ్చిన ప్రముఖ సామాజికవేత్త, రాజకీయ విశ్లేషకుడు సబ్బని వెంకట్కు గ్రామస్తులు, రైతులు, మేధావులు పెద్ద ఎత్తున వినతిపత్రాలు అందజేస్తూ ఉద్యమానికి మద్దతు తెలుపుతున్నారు. డంపింగ్ యార్డ్ వల్ల పసిపిల్లల ఆరోగ్యం, రైతుల జీవనం, పంట పొలాలు, త్రాగునీటి వనరులు తీవ్ర ప్రమాదం లో పడతాయని సబ్బని వెంకట్ ఇప్పటికే పలు మాధ్యమాల ద్వారా హెచ్చరిస్తూ వస్తున్నారు. ఈ క్రమంలో తెలంగాణ జన సమితి అధ్యక్షులు ప్రొఫెసర్



కోదండరాం హుజురాబాద్ పర్యటన సందర్భంగా సిరసపల్లిలోని సబ్బని వెంకట్ నివాసానికి చేరుకొని, విలేకరులు, గ్రామస్తుల సమక్షంలో డంపింగ్ యార్డ్ వల్ల తలెత్తే భయానక పరిణామాలపై చర్చ జరిగింది. ప్రజల ఆరోగ్యం, భవిష్యత్ తరాల శ్రేయస్సు కోసం జరిగే ప్రతి ఉద్యమానికి తాను సంపూర్ణ సహకారం అందిస్తానని, అవసరమైతే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లేందుకు సిద్ధమని ప్రొఫెసర్ కోదండరాం ప్రకటించడం ఉద్యమానికి మరింత బలాన్ని చేకూర్చింది. సబ్బని వెంకట్‌కోదండరాం సంయుక్తంగా ప్రెస్ నోట్ విడుదల చేసిన కొద్ది గంటల వ్యవధిలోనే ఎమ్మెల్సీ బలుమూరు వెంకట్ శాసన మండలి వేదికగా ఈ డంపింగ్ యార్డ్ అంశాన్ని లేవనెత్తడం గమనార్హం. ఇప్పటివరకు నోరు మెదపని రాజకీయ పార్టీలు ఒక్కసారిగా కదలికలోకి రావడం



వెనుక సబ్బని వెంకట్ ఉద్యమ ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. డంపింగ్ యార్డ్ ఏర్పాటుతో వాతావరణ కాలుష్యం, శ్వాసకోశ వ్యాధులు, క్యాన్సర్ ముప్పు, త్రాగు నీటి విషతుల్యం, పంట భూముల నాశనం వంటి తీవ్రమైన పరిణామాలు తప్పవని నిపుణులు హెచ్చరిస్తున్నప్పటికీ, నాయకుల నిర్లక్ష్యం ప్రజల్లో ఆగ్రహాన్ని రగిలిస్తోంది. ఈ విషయమై త్వరలో మున్సిపల్ శాఖ మంత్రిని కలుస్తామని, అక్కడ కూడా స్పందన లేకపోతే ప్రజల తరపున హైకోర్టును ఆశ్రయించేందుకు వెనుకాడబోమని సబ్బని వెంకట్ స్పష్టం చేశారు. ప్రజల కోసం, హుజురాబాద్ భవిష్యత్తు కోసం చివరి నిమిషం వరకు పోరాడతానని ఆయన స్పష్టమైన సంకేతాలు ఇవ్వడంతో రాజకీయ వర్గాల్లో ఉలిక్కిపాటు మొదలైంది.

# వ్యవసాయ మార్కెట్ స్థలం కోసం తహసిల్దార్‌కు వినతి

ముధోల్: 07 జనవరి (తెలంగాణ పత్రిక)

నియోజకవర్గ కేంద్రమైన ముధోల్ లో వ్యవసాయ మార్కెట్ యార్డ్ కు స్థలాన్ని ఏర్పాటు చేయాలని బుధవారం రైతులు, గ్రామస్తులు తహసిల్దార్ శ్రీలతకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ముధోల్ అన్ని మండలాలకు అణువుగా ఉందని వ్యవసాయ మార్కెట్ లేక రైతులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటు న్నారన్నారు. గతంలో వ్యవసాయ మార్కెట్ ఏర్పాటు చేయాలని ప్రజాప్రతినిధులను కలిసినట్లు తెలిపారు. ముధోల్ లో మార్కెట్ యార్డ్ నిర్మించినట్లయితే రైతులకు సౌకర్యవంతంగా ఉంటుందన్నారు. వ్యవసాయ మార్కెట్ కోసం అనువైన స్థలాన్ని గుర్తించి మార్కెట్ యార్డును ఏర్పాటు చేయాలని తహసిల్దార్ కు వినతిపత్రంలో కోరారు. ఈ కార్యక్రమం లో ముధోల్ టౌన్ బీడీసీ సంఘం అధ్యక్షులు వరగంటి విట్టల్,తాలూకా బీసీ నాయకులు రోళ్ల రమేష్,అష్ట



సర్పంచ్ లావణ్య శ్రీనివాస్, బీడీసీ కోశాధికారి జిందంవర్ వెంకటేష్,బత్తినోళ్ల శంకర్, భాస్కర్ లవన్, కపాటి పోతన్న, వాగ్మారే కేర్బ,వెంకటాపూర్ పోతన్న, గోపాల్, బర్కోళ్ల సాయినాథ్, సాయిలు, ఆనంద్ పటేల్ తో పాటు రైతులు పాల్గొన్నారు.

# మాతృ మరణాల నివారణకు కట్టుదిట్టమైన చర్యలు

- జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్,డీఎంహెచ్ఓ లలితా దేవి
- రంగారెడ్డి జిల్లాలో శిశు మరణాలపై సమీక్ష సమావేశం



రంగారెడ్డి జిల్లా జనవరి 07 ( తెలంగాణ పత్రిక ):

రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అదనపు జిల్లా కలెక్టర్ కె.శ్రీనివాస్ అధ్యక్షతన బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ లలితా దేవి జిల్లాలో ఇటీవల సంభవించిన మాతృ మరణాల పై సమగ్రంగా సమీక్షించారు.జిల్లాలో నమోదైన ప్రతి మాతృ మరణానికి గల కారణాలను లోతుగా విశ్లేషించి, భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా తీసుకోవాల్సిన చర్యల పై అధికారులు చర్చించారు.గర్భిణీ స్త్రీలకు సమయానికి నాణ్యమైన వైద్య సేవలు అందించడం,ప్రసూతి సమయంలో పూర్తి అప్రమత్తత పాటించడం, రిఫరల్ వ్యవస్థను మరింత బలోపేతం చేయాల్సిన అవసరాన్ని ఈ సందర్భంగా వివరించారు.మాతృ మరణాల నివారణకు సంబంధిత అధికారులు,వైద్య సిబ్బంది అందరూ బాధ్యతగా పనిచేయాలని,ప్రభుత్వ ఆరోగ్య పథకాలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ లలితా దేవి సూచించారు.గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు సమన్వయంతో పని చేస్తూ గర్భిణీ స్త్రీల ఆరోగ్యాన్ని నిరంతరం పర్యవేక్షించాలని అదనపు జిల్లా కలెక్టర్ శ్రీనివాస్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా ప్రోగ్రామ్ అధికారులు, వైద్యాధికారులు, పర్యవేక్షకులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్టమైన కార్యాచరణ చేపట్టాలి

- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్





జనవరి 07 ( తెలంగాణ పత్రిక ):

జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్టమైన కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఐడిఓసి లోని కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి జూమ్ మీటింగ్ ద్వారా జిల్లా స్థాయి రోడ్డు భద్రత కమిటీ సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రహదారుల భద్రత పై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు లఘు చిత్రాలను రూపొందించి సినిమా థియేటర్లలో ప్రదర్శించాలన్నారు. అలాగే ప్రతి సంవత్సరం జనవరి నెలలో నిర్వహించే జాతీయ రోడ్డు భద్రత మాస ఉత్సవాల సందర్భంగా రోడ్డు భద్రతకు సంబంధించి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించాల్సిన నియమాలపై జిల్లా వ్యాప్తంగా విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా పాఠశాలలు, కళాశాలలు, గ్రామాలు, పట్టణాల్లో రోడ్డు భద్రత అవగాహన ర్యాలీలు, శిక్షణా కార్యక్రమాలు, వాహనదారులకు అవగాహన శిబిరాలు నిర్వహించాలని తెలిపారు. హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగం, వేగ నియంత్రణ, మద్యం సేవించి వాహనాలు నడపకూడదనే అంశాల పై ప్రత్యేక ప్రచారం చేపట్టాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా రహదారులపై ఉన్న గుంతలను వెంటనే గుర్తించి పూడ్చేందుకు తగిన చర్యలు చేపట్టాలని తెలిపారు.రహదారులపై గుంతలను పూడ్చే బాధ్యత సంబంధిత ప్రతి శాఖకూ ఉందని అన్నారు. తరచుగా ప్రమాదాలు జరుగుతున్న బ్లాక్ స్పాట్లను గుర్తించి వాటి నివారణకు అవసరమైన భద్రతా చర్యలు చేపట్టాలని, ఇందుకు అనుగుణంగా బ్లాక్ స్పాట్ల మ్యాప్‌ను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. కొత్తగూడెం పట్టణంలో రైల్వే స్టేషన్ పరిసరాలు లక్ష్మీదేవిపల్లి మోర్ సూపర్ మార్కెట్ వద్ద ట్రాఫిక్ సిగ్నల్ లైట్స్ ఏర్పాటు చేయాలని తెలిపారు. అలాగే కొత్తగూడెం పట్టణంలోని ఫుట్‌పాత్‌ల వెంట ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తున్న చిరు వ్యాపారులను అనువైన ఇతర ప్రాంతాలకు తరలించేందుకు తగిన స్థలాన్ని గుర్తించాలని అన్నారు. భద్రాచలం అంబేద్కర్ సెంటర్‌లోని ట్రాఫిక్ సిగ్నల్ లైట్లను మరమ్మత్తులు చేసి సక్రమంగా పనిచేసేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు పోలీస్, ఆర్ అండ్ బీ, వైద్య శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకుని చట్ట ప్రకారం జైలు శిక్షలు విధించేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. తరచూ ప్రమాదాలు జరిగే ప్రాంతాల్లో అవసరమైన భద్రతా చర్యలు అమలు చేయాలని, ద్విచక్ర వాహన దారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించేలా పోలీస్‌శాఖ ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని ఆదేశించారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజం



## బీసీ హాస్టల్లో మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందివ్వాలి

**- వసతి గృహా విద్యార్థులతో కలిసి భోజనం చేసిన బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ లింగం గౌడ్**



మిర్యాలగూడ ప్రతినిధి//జనవరి 7:(తెలంగాణ పత్రిక):-

బీసీ వసతి గృహ విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాల్సిన బాధ్యత వసతి గృహ అధికారులదేనని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ అన్నారు. ఈరోజు పట్టణంలోని బీసీ వసతి గృహంలో విద్యార్థుల తో కలిసి భోజనం చేసిన అనంతరం లింగంగౌడ్ మాట్లాడుతూ బీసీ సంఘాల పోరాటం ఫలితంగా విద్యార్థులకు కొంత మేరకు మెస్ చార్జీలు పెంచారని, పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు ఇంకా పెంచాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ పై ప్రభుత్వం దృష్టి పెట్టాలని విద్యార్థులకు సమతుల్యమైన ఆహారం అందించాలన్నారు. వసతి గృహ విద్యార్థులు స్థానికంగా ఉండాలన్నారు.చలికాలం దృష్ట్యా చన్నీళ్లతో విద్యార్థులు స్నానం చేయాలంటే ఇబ్బందులు పడుతున్నారని హాస్టల్లో గీజర్లు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. వసతి గృహాలలో ఈమధ్య విద్యార్థినులు ఆత్మహత్య ప్రయత్నం చేస్తున్నారని దీని పట్ల విచారణ వ్యక్తం చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు ఎర్రబెల్లి దుర్గయ్య గుండెబోయిన నాగేశ్వరావు యాదవ్,కుమ్మరి కుంట్ల సుధాకర్,దోనేటి శేఖర్, ఆంజనేయులు, దత్తు అఖిల్, శ్రీనివాస్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## నూతన పరిశోధనలకు కామారెడ్డి సైన్స్ ఫెయిర్ వేదిక కావాలి

**- కామారెడ్డి జిల్లా కలెక్టర్**



కామారెడ్డి ,జనవరి 7,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి లోని అబ్దుల్ కలాం ప్రాంగణం విద్యానికేతన్ హై స్కూల్ నందు నిర్వహిస్తున్నటువంటి ఇన్స్పైర్ మనక్ అవార్డ్స్ మరియు 53వ రాజ్యస్తరీయ బాల్ వైజ్ఞానిక్ ప్రదర్శిని ఏర్పాట్లను కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంఘం సందర్శించి సమీక్షించడమే కాక పలు సూచనలను సలహాలను ఇవ్వడం జరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాల నుండి 887 ప్రదర్శనలు సైన్స్ ఫెయిర్ కు రానున్న సందర్భంగా ఏడు సత్యంస్లో వారేగా వర్గీకరించి వాటికి రూములను కేటాయించి తగు ఏర్పాట్లను చేయడం జరిగింది. ప్రతి ఒక్క విభాగానికి ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేస్తూ మొత్తం 27 విభాగాలలో కమిటీలను ఏర్పాటు చేసి రాష్ట్రవ్యాప్తంగా వస్తున్న విద్యార్థులకు ఉపాధ్యాయు లకు విజ్ఞాన శాస్త్ర అభిమానులకు భావితరాల సైంటిస్టులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఏర్పాటు చేయడం జరిగింది. జిల్లా కలెక్టర్ విద్యార్థులకు ముఖ్యంగా మంచినీటి వసతిని భోజన వసతిని సౌకర్యవంతంగా ఉంచాలని భావిశాస్త్రవేత్తలకు అనుగుల మైనటువంటి వాతావరణాన్ని కల్పించడం ద్వారా వారిలో కొత్త ఆలోచనలను రేకె తెచ్చి రాబోవు తరాలకు సౌకర్యమంత మైనటువంటి పరిశోధనలు చేసే దిశగా వారి ఆలోచన దృక్పథాన్ని పెంపొంది ంచేలా కృషి చేయాలని సూచించడం జరిగింది. ప్రతి సంవత్సరం జరిగే కార్యక్రమమే అయినప్పటికీ ప్రస్తుతం ఆధునికత రాకెట్ వేగంతో దూసుకుపోతున్న తరుణంలో నూతన ఆవిష్కరణల ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆ దిశగా కామారెడ్డి సైన్స్ ఫెయిర్ కేంద్ర బిందువు కావాలని సూచించారు.

## బేటి బచావో స్టాల్ ను ప్రారంభించిన జిల్లా శిశు సంక్షేమ అధికారిని ప్రమీల



కామారెడ్డి, జనవరి 7, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్ కార్యక్రమం లో భాగంగా కామారెడ్డి జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పని చేస్తున్న జిల్లా మహిళా సాధికారత కేంద్రంవారు భేటీ బచావో బేటి పడావో కార్యక్రమంలో అవగాహన కార్యక్రమంలో భాగంగా స్టాల్ ని ఏర్పాటు చేయడం జరిగింది. జిల్లా సంక్షేమ అధికారి ప్రమీల బేటి బచావో బేటి పడావో పథకానికి సంబంధించి వివరాలు మరియు జిల్లా మహిళా సాధికారత కేంద్రం వారు జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన అవగాహన సదస్సులు ఉపాధి కార్యక్రమాలు మొదలగు వాటి గురించి వివరించారు సఖి కి సంబంధించిన సేవలు చైల్డ్ హెల్ప్ లైన్కి సంబంధించిన సేవలను గురించి వివిధ జిల్లాల నుంచి వచ్చిన విద్యార్థులకు పర్యాటకులకు వివరించడం జరుగుతుంది. ఈ స్టాల్ ని రాష్ట్ర మహిళా కమిషన్ నెంబర్ అయినా సుధామ లక్ష్మీ గారు సందర్శించి జిల్లా మహిళా సాధి కారత కేంద్రం వారు నిర్వహిస్తున్న పనులను అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సాధికార కేంద్రం సిబ్బంది సఖి కేంద్రం సిబ్బంది బాలరక్ష భవన్ సిబ్బంది పాల్గొన్నారు.

## నేషనల్ హైవే-65 పై రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమం

**- డెక్కన్ టోల్ ప్లాజా లిమిటెడ్ ఆధ్వర్యంలో వాహనదారులకు విస్తృత ప్రచారం**

సంగారెడ్డి జనవరి 07(తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి...

జాతీయ రహదారి మాసోత్సవంలో భాగంగా డెక్కన్ టోల్ ప్లాజా లిమిటెడ్ ఆధ్వర్యంలో జాతీయ రహదారి 65 పై ద్విచక్ర, నాలుగు చక్రాల వాహనదారుల కోసం రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రోడ్డు భద్రతకు సంబంధించిన ముఖ్యమైన నియమాలు, ట్రాఫిక్ నిబంధనలను ఖచ్చితంగా పాటించాల్సిన ఆవశ్యకత గురించి వాహనదారులకు వివరించారు. హెల్మెట్, సీటుబెల్ట్ వినియోగం, వేగ నియంత్రణ, మద్యం సేవించి వాహనం నడపకూడదనే అంశాలపై ప్రత్యేకంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న





వాహనదారులకు అభినందనగా ఫ్లయర్లు, స్టిక్కర్లు పంపిణీ చేశారు. అలాగే రాత్రి వేళల్లో వాహనాలు స్పష్టంగా కనిపించేలా మూడు చక్రాల ఆటోలు మరియు ట్రక్కుల వెనుక భాగాలకు రెట్రో-రిఫ్లెక్టివ్ టేప్ను అమర్చారు. ఇది ప్రమాదాలను నివారించడంలో కీలక పాత్ర పోషిస్తుందని నిర్వా హకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మోటార్ వాహన తనిఖీ అధికారి మహేష్ కుమార్ పాల్గొని, రోడ్డు భద్రత పై విలువైన సూచనలు అందించారు.

డీటీపీఎల్ సిబ్బంది సమన్వయంతో నిర్వహించిన ఈ అవగాహన కార్యక్రమం రహదారులను మరింత సురక్షితంగా మార్చే దిశగా తీసుకున్న కీలక ముందడుగుగా నిలిచింది. రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే లక్ష్యంగా ఇటువంటి అవగాహన కార్యక్రమాలను భవిష్యత్తులో కూడా కొనసాగిస్తామని డీటీపీఎల్ ప్రతినిధులు తెలిపారు. కార్యక్రమంలో డీటీపీఎల్ మేనేజర్లు విజయేందర్ రెడ్డి, నాగరాజు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## లోకల్ టూ గ్లోబల్... కూసుమంచి' హీరోకి.. అవార్డుల పంట

**- చిన్న ఫిల్మ్ కు ఇంటర్నేషనల్ అవార్డులు**
**- 75 ఇంటర్నేషనల్ అవార్డులందుకున్న 'జాన్' అనే మ్యూజికల్ ఫిల్మ్**
**- కూసుమంచి కి చెందిన రాజీవ్ సిద్ధార్థ్ కు బెస్ట్ డైరెక్టర్ అవార్డు**
**- విమ్మర్శకుల ప్రశంసలు అందుకుంటున్న కూసుమంచి కుర్రోడు**

తెలంగాణ పత్రిక జనవరి 7 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో

అతి చిన్న గ్రామం నుంచి అంతర్జాతీయ స్థాయికి ఎదిగిన యువకుడి కథ ఇది.. మారుమూల గ్రామాని కి చెందిన ఈ యువకుడు సినిమాలో హీరోగా, డైరెక్టర్గా అంతర్జాతీయ స్థాయి అవార్డులను అందు కుంటూ ప్రశంసలు అందుకుంటున్నాడు. లోకల్ టూ గ్లోబల్ అనే తీరులో ఆయన ప్రయాణం సాగుతోంది.. హీరోగా మొదటి సినిమాతోనే తన హీరోయిజం చూపించిన ఆ యువకుడు ప్రస్తుతం డైరెక్టర్ గా సూపర్ డూపర్ హిట్ అందుకున్నాడు.. ఆయన తీసిన మొదటి మ్యూజికల్ ఫిల్మ్ కు 75 ఇంటర్నేషనల్ అవార్డులను అందుకున్నారు.ఆ యువకుడు ఎవరు..? ఎందుకు అవార్డులు వచ్చాయి. ఎన్ని అవార్డులు వచ్చాయో.. పూర్తి వివరాల్లో చూద్దాం.. చిన్న వయస్సు నుంచే సినిమా రంగం పై మక్కువ ఖమ్మం జిల్లా, కూసుమంచి గ్రామానికి చెందిన బి. చంద్రు, వినోద దంపతులు వ్యవసాయం సాగు చేసుకుంటూ ప్రస్తుతం కూసుమంచి గ్రామంలో జీవనం సాగిస్తు న్నారు. వారి కుమారుడైన 'రాజీవ్ సిద్ధార్థ్' చిన్న నాటి నుంచి ఖమ్మంలో చదువుకున్నారు. ఎక్స్ లెంట్ కాలేజీలో ఇంటర్ మీడియట్, కిట్స్ కాలేజీలో బిటెక్ పూర్తి చేశాడు. సినిమా రంగం పై మక్కువ పెంచుకున్న రాజీవ్ 20ఏళ్ల వయస్సులో హైదరాబాద్ వెళ్లి నటనపై దృష్టి సారించాడు. ఈ రంగంపై తల్లిదండ్రులకు ఇష్టం లేకపోయినప్పటికి వారిని ఒప్పించిన రాజీవ్ సినిమా రంగంపై మక్కువతో హైదరాబాద్ లో ఉండిపోయాడు. ముందుగా ప్రముఖ టీవీ ఛానళ్లలో క్రియోటివ్ డైరెక్టర్ గా కొంత కాలం పనిచేశాడు. అమృతం, సింధూరం, సుందరకాండ, ఆరాధన వంటి సీరియల్స్కు ఎడిటింగ్ డిపార్ట్మెంట్



లో పని చేశాడు. అలాగే సౌండ్ ఇంజినీరింగ్, డబ్బింగ్ లాంటి టెక్నికల్ డిపార్ట్మెంట్లలో కూడా పనిచేశాడు. సినిమా నటుడిగా రాజీవ్కు చాలా రోజుల తరువాత కొన్ని సినిమాల్లో నటించే అవకాశం వచ్చింది.. ఎక్స్ ప్రెస్ రాజా, పంతం, దేవదాస్ సినిమాల్లో నటించే అవకాశం రావడంతో సినిమా రంగంలో మంచి గుర్తింపు వచ్చింది.. ఆయన నటన చూసిన సినిమా రంగం హీరోగా అవకాశం కల్పించింది. 'ఏమైపోయావే' సినిమాలో హీరోగా పనిచేశాడు. ఆ సినిమా మంచి సక్సెస్ కావడంతో పాటు మంచి నటన సినిమా రంగంలో మంచి గుర్తింపు పొందాడు. దీంతో మరికొన్ని సినిమాల్లో నటించే అవకాశం వచ్చింది. కానీ రాజీవ్ కు డైరెక్షన్ పై మక్కువ ఉండటంతో ఆ అవకాశాలను వదిలే సుకున్నాడు. జాన్' ఫిల్మ్ కు డైరెక్టర్ గా చాలా రోజుల తరువాత రాజీవ్ సిద్ధార్థ్ కు డైరెక్టర్ గా మారాడు. జాన్ అనే మ్యూజికల్ ఫిల్మ్కు దర్శకత్వం వహించాడు స్వీయ నిర్మాణంలో గడిచర్ల రాంచరణ్ మ్యూజిక్ అందించి, కల్యాణ్ సమి సినిమాటోగ్రఫిలో జాన్ మ్యూజికల్ ఫిల్మ్ కు దర్శకత్వం వహించాడు. 2025 నేషనల్ అవార్డు విన్నర్ వి.వి.ఎన్.ఎస్.రోహిత్ పాడిన పాటలకు అద్భుతంగా ఉన్నాయి. మొదటి ఫిల్మ్ అయినప్పటికి ప్రజల నుంచి సినిమా రంగం నుంచి అద్భుతంగా రెస్పాన్స్ రావడం గమనర్హం. సినిమా రంగంతో పాటు రాష్ట్రపతి, గవర్నర్, రాజకీయ ప్రముఖుల ప్రశంసలు అందుకున్నాడు రాజీవ్ సిద్ధార్థ్.

**75 ఇంటర్నేషనల్ అవార్డులు రాజీవ్ దర్శకత్వం వహించిన**

"జాన్"కు ఎన్నో అంతర్జాతీయ అవార్డులు వస్తున్నాయి సుమారు 75 ఇంటర్నేషనల్ అవార్డులతో పాటు, 50 వరకు రాష్ట్ర స్థాయి అవార్డులను అందుకున్నారు. బెస్ట్ డైరెక్టర్, బెస్ట్ సింగర్, బెస్ట్ నిర్మాత, బెస్ట్ స్క్రీన్ ప్లే, బెస్ట్ మ్యూజిక్ లాంటి ఎన్నో అద్భుతమైన అవార్డులను అందుకుంటున్నారు. క్రౌన్ ఇంటర్నేషనల్ ఫిల్మ్ అవార్డు-2025, నేపాల్ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్- 2025, నాగాలాండ్ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్, ఒన్ లైఫ్ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్, వరల్డ్ సినిమా ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ అవార్డు, గ్లోబల్ ఇండి కెనీ అవార్డ్ లాంటి అనేక ఇంటర్నేషనల్ అవార్డులను జాన్ ఫిల్మ్ తో పాటు డైరెక్టర్, నిర్మాత అయిన రాజీవ్ సిద్ధార్థ్ అందుకున్నారు.దీంతో సినిమా రంగంతో పాటు ప్రముఖులు రాజీవ్ను, జాన్ మ్యూజికల్ ఫిల్మ్ను అభినందిస్తున్నారు. అంతే కాకుండా విమర్శకుల ప్రశంసలు అందుకుం టున్నారు. ఈ విషయం తెలుసుకున్న కూసుమంచి మండలంలోని ప్రజలు రాజీవ్కు ఫోన్ ద్వారా అభినందనలు చెబుతున్నారు.తల్లిదండ్రుల ప్రోత్సహం తోనే : రాజీవ్ ఒకప్పుడు హీరోగా "ఏమైపోయావే" సినిమాలో నటించిన నేను, ఇప్పుడు దర్శకుడిగా "జాన్" తో అంతర్జాతీయ అవార్డులు అందుకోవడం నాకు వ్యక్తిగతంగా చాలా ప్రత్యేకమైన అనుభూతి. ఈ ప్రయాణంలోనా అమ్మానాన్నల ఆశీర్వాదం, మిత్రుల ప్రోత్సాహం ఎప్పటికీ మర్చిపోలేనివి. ఇది నా గమ్యం కాదుఇది నా కథలో మొదటి అధ్యాయం అనుకుం టున్నాను. మంచి సినిమాలకు దర్శకత్వం వహించి మా ఊరికి, మా జిల్లాకు, మా తల్లిదండ్రులకు పేరు తీసుకోస్తాననే నమ్మకం ఉంది. హీరోగా మరిన్ని సినిమాలు చేసి ప్రజలను మెప్పిస్తానని మాటిస్తున్నాను

## కేసీఆర్ పాలనలోనే గ్రామాలు, పట్టణాల అభివృద్ధి జరిగింది

**- స్థానిక ఎన్నికల్లో పోరాడి పార్టీ జెండా నిలబెట్టిన సర్పంచ్ లకు అభినందనలు**
**- బీఆర్ఎస్ పార్టీ పట్ల రోజు రోజుకు ప్రజల్లో ఆదరణ పెరుగుతుంది**
**- ఇబ్బందులు పెట్టిన ఏ ఒక్కరినీ వదిలిపెట్టే ప్రసక్తే లేదు - మాజీ ఎంపీ నామ**

తెలంగాణ పత్రిక జనవరి 7 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో

ఖమ్మం జిల్లాలో నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డ్ మెంబర్లతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రివర్యులు కేటీఆర్ ఆత్మీయ సమావేశం ఖమ్మం పట్టణ అధ్యక్షులు పగడాల నాగరాజు అధ్యక్షతన జరిగింది ఈ కార్యక్రమం లో బీఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ పాలనలోనే గ్రామాల అభివృద్ధి జరిగిందన్నారు. భారత దేశానికి స్వతంత్రం వచ్చిన తరువాత మహాత్మా గాంధీ కలలు కన్నా గ్రామ స్వరాజ్యం సాకారం చేసే విధంగా పాలన చేసిన గొప్ప నాయకుడు కేసీఆర్ అన్నారు. కేసీఆర్ పాలనలో పల్లెలు, పట్టణాలు అభివృద్ధి చెందాయి అని ఈ సందర్భంగా గుర్తు చేసారు. ఖమ్మంలో కేటీఆర్ బైక్ ర్యాలీ కి అపూర్వ స్పందన వచ్చిందన్నారు. ఖమ్మం



జిల్లాలో ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో ముగ్గురు మంత్రులు ఎన్ని ఇబ్బందులు పెట్టిన మన నాయకులు, కార్యకర్తలు వీరుల్లా పోరాడి మన సర్పంచ్ అభ్యర్థులు ను గెలిపించారన్నారు. సర్పంచ్ ఎన్నికల్లో కొన్ని చోట్ల బీఆర్ఎస్ మద్దతు దారులు గెలిస్తే మరల రీకౌంటింగ్ లు పెట్టి అధికార పార్టీ ఇబ్బందులుకు గురి చేసారని నామ అన్నారు. మంత్రి పదువులు శాశ్వతం కాదని, పుట్టిన నాటి నుండి మంత్రులుగా లేరు అలా అని చచ్చే వరకు ఎవరు మంత్రులు కూడా ఉండరన్నారు. జిల్లా లో ఉన్న మంత్రులు ఎన్ని రాజకీయాలు చేసి బీఆర్ఎస్ పార్టీ శ్రేణులను ఇబ్బందులకు గురి చేసిన వారిపై పోరాడి పార్టీ జెండాను గులాబీ శ్రేణులు నిలబెట్టారని తెలిపారు. అధికార అండతో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలను ఇబ్బందులు పెట్టిన ఏ ఒక్కరినీ వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు. గత పదిహేడవ లోకసభ లో తాను ఎంపీగా, లోక్ సభ ఫ్లోర్ లీడర్ గా ఉన్నప్పుడు కేసీఆర్ ఆదేశాల మేరకు పార్లమెంట్ సమావేశాలను స్థశీబింపజేసి రాష్ట్రానికి సరిపడా యూరియా ను తీసుకువచ్చామని కేసీఆర్ పాలనలో ఏనాడు రైతన్నలు యూరియా కోసం ఇబ్బంది పడలేదన్నారు. కేసీఆర్ ముందు చూపుతో రైతులు ఎరువులు విషయం లో కానీ విద్యుత్ విషయం లో కానీ ధాన్యం కొనుగోలు విషయం లో కానీ ఎక్కడ ఇబ్బందులు పడలేదని గుర్తు చేశారు. రాష్ట్రంలో మళ్లీ అభివృద్ధి, సంక్షేమం పరుగులు పెట్టాలంటే కేసీఆర్ పాలన రావాలని ఆ దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో రాజ్య సభ సభ్యులు వద్దిరాజు రవి చంద్ర, మాజీ మంత్రులు పువ్వాడ అజయ్, వనమా వెంకటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకట వీరయ్య, కందాల ఉపేందర్ రెడ్డ, రేగా కాంతారావు, మెచ్చా నాగేశ్వర రావు, హరిప్రియ, చంద్రావతి, జడ్పీ మాజీ చైర్మన్ లింగాల కమల్ రాజు, మాజీ మార్కెట్ చైర్మన్ గుండాల కృష్ణ, మాజీ గ్రంథాలయ చైర్మన్ లు ఖమర్, ఉమా మహేశ్వరరావు, దిండిగల రాజేందర్, నాయకు లు బొమ్మెర రామ్మూర్తి, ఉప్పల వెంకట రమణ, బిచ్చాల తిరుమలరావు, ఉద్యమకారులు, కార్పొరేటర్లు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మారుతున్న కాలానికి అనుగుణంగా నూతన ఆవిష్కరణలు జరగాలి

- ప్రభుత్వ సలహాదారు మహ్మద్ అలీ షబ్బీర్

కామారెడ్డి ,జనవరి 7, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

53వ బాల వైజ్ఞానిక ప్రదర్శిని ఇన్స్పైర్ మనక్ ప్రదర్శనలను కామారెడ్డి జిల్లా కేంద్రంలోని అబ్దుల్ కలాం ప్రాంగణం విద్యానికేతన్ హై స్కూల్ నందు అంగరంగ వైభవంగా ప్రారంభించారు. ఇట్టి కార్యక్రమానికి ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కర్ ఉపాధ్యాయ శాసనమండలి సభ్యులు పింగళి శ్రీపాల్ రెడ్డి పలువురు నాయకులు అలాగే ఎస్ సి ఆర్ టి డైరెక్టర్ రమేష్ ఆర్జెడి సత్యనారాయణ అతిధులుగా పాల్గొనడం జరిగింది. ముందుగా స్వాగతం ఉపన్యాసం చేసిన జిల్లా విద్యాశాఖ అధికారి రాజు మాట్లాడుతూ గత 15 రోజులుగా 27 కమిటీలలో ఉపాధ్యాయులను ప్రతి కమిటీకి గెజిటెడ్ అధికారిని కన్వీనర్ గా నియమించి ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లు జరగకుండా నిరంతరం సమీక్షిస్తూ ఏర్పాటు చేయడం జరిగిందని విద్యార్థులందరూ కూడా సౌకర్యవంతమైన వాతావరణంలో తమ ప్రదర్శనలను ప్రదర్శించి ఉన్నతమైన ప్రదర్శనలను సౌత్ ఇండియా స్థాయికి చేరాలని ఆశీర్వదించడం జరిగింది. తదనంతరం జిల్లా సైన్స్ అధికారి సిద్ధరామిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి సైన్స్ ఫెయిర్ కామారెడ్డిలో జరగడానికి సహకరించిన పెద్దలందరికీ ధన్యవాదాలు తెలియజేస్తూ కామారెడ్డి జిల్లాలో ఎక్కడా లేనివిధంగా జిల్లా కలెక్టర్ సహాయంతో స్కై వాచ్ క్లబ్బులు ఇస్రో పర్యటనలు ఇన్నోవేషన్ల కొరకు ప్రోత్సాహకాలు వంటి వినూత్న కార్యక్రమాలను చేపడుతున్నామని దీని ద్వారా విద్యార్థులలో శాస్త్ర సాంకేతిక రంగాల పట్ల జిజ్ఞాస పెరుగుతుందని తెలిపినారు. అలాగే విద్యాశాఖ తరపున చేస్తున్న ప్రయత్నాలకు జిల్లాలోని వివిధ రాజకీయ పార్టీల నాయకులు ఉపాధ్యాయ సంఘాల నాయకులు అందిస్తూ సైన్స్ రంగంలో మన జిల్లా వాసులు ముందుకు వెళ్లడానికి సహకరిస్తున్నందుకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. ఉపాధ్యాయ శాసనమండలి సభ్యులు పింగిలి శ్రీపాల్ రెడ్డి



మాట్లాడుతూ విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, సృజనాత్మకతను పెంపొందించడం లో సైన్స్ ఫెయిర్లు కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. చిన్న వయసులోనే పరిశోధనాత్మక ఆలోచనలు అలవడితే భవిష్యత్తులో దేశ అభివృద్ధికి బలమైన పునాది పడుతుందని పేర్కొన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన శాస్త్రీయ నమూనాలు ప్రశంసనీయమని, వారికి మార్గనిర్దేశం చేసిన ఉపాధ్యాయుల కృషి అభినందనీయమని తెలిపారు. ఇలాంటి వైజ్ఞానిక ప్రదర్శనలు విద్యార్థుల్లో కొత్త ఆవిష్కరణలకు ప్రేరణనిచ్చి, భవిష్యత్తు శాస్త్రవేత్తలను తయారు చేస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. జహీరాబాద్ ఎంపీ శ్రీ సురేష్ మాట్లాడుతూ పూర్వ విద్యా విధానం కన్నా విద్యావ్యవస్థ బలపడాలంటే తప్పక నూతన వరబడెలైనటువంటి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మరియు శాస్త్ర సాంకేతిక రంగాలలో సాటిలైట్ టెక్నాలజీ హైడ్రోజన్ ఎనర్జీ వంటి నూతన విధానాలకు ప్రేరణ కల్పించే విధంగా ఉపాధ్యాయులు బోధించాలని అలాంటి ఆవిష్కరణలనే విద్యార్థులు చేసేలా ప్రోత్సహించాలని అప్పుడే నూతన భారతం నిర్మితమవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. విద్యార్థులలో సృజనాత్మకత ప్రతి ఒక్క విద్యార్థుల్లోనూ ఉంటుందని దానిని వెలికి తీసి సరైన మార్గంలో వారికి మార్గ నిర్దేశం చేయడమే సైన్స్ ఉపాధ్యాయులుగా కర్తవమని జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ రెడ్డి ఉపాధ్యాయులకు మార్గ నిర్దేశం చేయడం జరిగింది.



ప్రభుత్వ ముఖ్య సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ తమ ప్రభుత్వం విద్యారంగానికి పెద్దపీట వేస్తుందని ముఖ్యమంత్రి తన వద్దనే శాఖను ఉంచుకోవడం విద్యారంగానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున్నటువంటి ప్రాధాన్యతను తెలియపరుస్తుందని తెలియజేశారు. తమ ప్రభుత్వం వచ్చిన తర్వాతనే మిడ్ డే మిల్ చార్జీలు 40% మరియు కాస్మెటిక్స్ చార్జీలు 200 శాతం పెంచిందని ఇందుకు తమ సలహాలను ముఖ్యమంత్రి తీసుకున్న విషయాన్ని ముఖ్యమంత్రి మాటలను వేదికకు వినిపించడంతో విద్యార్థులు ఉపాధ్యాయులు హర్షధ్వానాలను వ్యక్తపరిచారు. తర్వాత మాట్లాడిన పెద్దలు మహమ్మద్ అలీ షబ్బీర్ తన చదువుకున్న పాఠశాల నిర్మాణానికి ఐదు కోట్ల రూపాయలను ఎస్డీఎఫ్ నిధుల నుండి ప్రత్యేకంగా కేటాయించబడినవని వచ్చే విద్యా సంవత్సరానికల్లా నూతన ప్రాంగణాన్ని బాలుర ఉన్నత పాఠశాల కామారెడ్డి నందు నిర్వహించుకోబోతున్నామని తెలియజేసినారు. అలాగే తన జన్మస్థలమైనటువంటి మాచారెడ్డి మండలం నుండి విద్యార్థులు రాష్ట్రస్థాయి లో కేవలం విద్యా రంగంలోనే కాక సహ పాఠ్యాంశ కార్యక్రమాలలో ముఖ్యంగా నృత్య ప్రదర్శనలలో బంజారా నృత్య ప్రదర్శనను జాతీయ స్థాయికి తీసుకెళ్లడంలో జరిపిన కృషి అభినందనీయమని అందుకుమాచార్య డివాసగా తాను గర్విస్తున్నానని తెలియజేయడం జరిగింది. ఇంతేకాక రాబోయే రోజుల్లో విద్యాశాఖ చేప చేపట్టే ఏ కార్యక్రమానికైనా తమ వంతు సహాయ సహకారాలు ఉంటాయని విద్యార్థులలో నూతన వరవడిని పెంచే విధంగా విద్యాశాఖ కార్యక్రమాలు చేపట్టాలని సూచించడం జరిగింది.

# అందులకు కేకులు తినిపించి.. వారి విజయాలు ఓపికగా విని..

- లూయిా బ్రెయిలీ బర్త్ డే వేడుకల్లో సరదాగా గడిపిన పోలీసు కమిషనర్ సాయి చైతన్య

విఘ్నేష్, నిజామాబాద్ బ్యూరో, జనవరి 7, తెలంగాణ పత్రిక

శాంతి భద్రతల పరిరక్షణ నేర నియంత్రణలో ఎప్పుడూ బిజీగా ఉండే పోలీసు బాస్ మానవత్వాన్ని చాటారు. నిజామాబాద్‌లో స్నేహా సొసైటీ ఆధ్వర్యంలో జరిగిన లూయిా బ్రెయిలీ బర్త్ డే వేడుకల్లో పాల్గొన్నారు. కేక్ కట్ చేసి అందులకు స్వయంగా తినిపించారు సీపీ. అంతే కాదు ఓపికగా సమయం కేటాయించి వారి విజయ గాథలు విన్నారు. ట్రాఫిక్ సిగ్నల్ ల వద్ద అందులకు ఇబ్బందికరంగా మారుతుందని చెప్పగానే ట్రాఫిక్ పోలీసులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి బాటలు వేశారు. అక్కడ అందులకు ఇబ్బందులు కాకుండా కొత్త ఆలోచన అమలు చేస్తామని ప్రకటించారు. నిజామాబాద్ స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీ కన్స్ట్రక్షన్ ఆధ్వర్యంలో అందుల వనరుల కేంద్రం ఆవరణలో లూయి బ్రెయిలీ 217వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నిజామాబాద్



జిల్లా పోలీస్ కమిషనర్ సాయి చైతన్య జిల్లా సంక్షేమ అధికారిని రసూల్ బి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రాజశ్రీ పాల్గొన్నారు. పోలీస్ కమిషనర్ సాయి చైతన్య ఈ సందర్భంగా మాట్లాడుతూ లూయి బ్రెయిలీ ఒక లిపి కాదని మహోన్నత మార్గానికి శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు.. అందుల అభ్యున్నతికి అందత్వమనేది ఒక అడ్డు కాదని, ఉన్నత శిఖరాలకు ఎదగాలని వారిలో ఆత్మవిశ్వాసం కల్పించే దిశగా తన తండ్రి ప్రోత్సాహం ద్వారా లిపిని తయారు చేయడం జరిగిందని చెప్పారు. సర్వేంద్రియానం నయనం ప్రధానం అని పెద్దలు చెప్పడం జరిగిందని కళ్ళలేకున్నప్పటికీ ప్రపంచాన్ని ఏ విధంగా చూడడం అనేది ఆయన ఆలోచన ద్వారా బ్రెయిలీ లిపి లిఖించారని గుర్తు చేశారు.. ఎన్ని అడ్డంకులు వచ్చినప్పటికీ దివ్యాంగ విద్యార్థులైనప్పటికీ ఎవరు కూడా నిరాశ నిశ్రుహలకు గురి కాకుండా ఉండేందుకు ఆత్మవిశ్వాసం ధైర్యం ఆశ అనేది కలిగి ఉన్నప్పుడే వారు ఉన్నత స్థాయికి కచ్చితంగా ఎదుగుతారని హితవు పలికారు. కార్యక్రమంలో భాగంగా సిపి సాయి చైతన్య స్నేహ సొసైటీ క్యాలెండర్ ను ఆవిష్కరించారు అంద విద్యార్థిని రజిని స్నేహ సొసైటీ పాఠశాలకు 50 వేల విలువైన క్లాస్ రూమ్ బెంచీలను విరాళంగా అందించారు. ఈ కార్యక్రమంలో స్నేహ సొసైటీ అందుల ప్రత్యేక పాఠశాల ప్రిన్సిపల్ జ్యోతి, కార్యదర్శి సిద్దయ్య, మానసిక వికలాంగుల పాఠశాల ప్రిన్సిపల్ రాజేశ్వరి, అర్బన్ సిడిపిఓ సౌందర్య, అంద ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు సాయన్న ,VCEA అధ్యక్షుడు సాగర్, నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ బ్లైండ్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ఆరోగ్య రాజు మరియు 100 నిరుద్యోగుల సంఘం అధ్యక్షుడు ఇలియాజుద్దీన్ పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవం ఏర్పట్లకు రంగ సిద్ధం

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక జనవరి 7

77 వ గణతంత్ర దినోత్సవ సెంట్రల్ ఫంక్షన్ వేడుకల లో నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ కొరకు వివిధ పాఠశాలల పిఈటి లతో పర్సనల్ డిపార్ట్మెంట్ అధికారుల సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. సింగరేణి కార్పొరేట్ ఆధ్వర్యం లో కొత్తగూడెం ప్రకాశం స్టేడియం నందు జనవరి 26న నిర్వహించే 77 వ గణతంత్ర దినోత్సవ సెంట్రల్ ఫంక్షన్ వేడుకల లో ప్రదర్శించే సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ పై కొత్తగూడెం నందు గల వివిధ పాఠశాలల కళాశాలల నుండి వచ్చిన పిఈటి లతో డిజిఎం(పర్సనల్) లు బి.శివకేశవ రావు, ముకుంద సత్యనారాయణ పర్సనల్ డిపార్ట్మెంట్ అధికారులు బుధవారమున సింగరేణి ప్రధాన కార్యాలయము నందు సమీక్షించారు.ఈ సంధర్భముగా వారు పాఠశాలల కళాశాలల నుండి వచ్చిన పిఈటి లతో 77వ గణతంత్ర దినోత్సవ సెంట్రల్ వేడుకల లో ప్రదర్శించే సాంస్కృతిక కార్యక్రమాల గురించి ఎవరెవరు ఏమేమి సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శిస్తారో, ఎంత మంది విద్యార్థులు పాల్గొంటారో వివరముగా అడిగి తెలుసుకున్నారు. ఈ యొక్క వేడుకలలో మన సంప్రదాయాలు ఉట్టి పడేలా ప్రదర్శించి కార్యక్రమాన్ని విజయవంతం చేయటం లో సహాయ



పడాలని అన్నారు. ఈ కార్యక్రమములో బి.శివకేశవ రావు, ముకుంద సత్యనారాయణ, డివై.పిఎం కే.శివకుమార్, సీనియర్ పిఓ ఎం.శ్రీనివాస్ కమ్యూనికేషన్ ఆఫీసర్ ఎన్.సుజ్ఞాన్, వెల్ఫేర్ పిఏ వర ప్రసాద్, బిఎస్‌జి కొ ఆర్డినేటర్ పి.సాయి నిరంజన్, సీనియర్ రోవర్ స్కౌట్ లీడర్లు వి.వెంకట స్వామి, ఎల్.గోపాల కృష్ణయ్య పాఠశాలల కళాశాలల నుండి వచ్చిన పిఈటిలు పాల్గొన్నారు.

## మోడల్ మార్కెట్లో సర్కిల్ కార్యాలయం ఏర్పాటు చేయాలి



తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, జనవరి 7:

చింతల్ సర్కిల్ కార్యాలయానికి తగిన వసతులు లేక ఇబ్బందులు ఎదుర వుతున్న నేపథ్యంలో జగద్గిరిగుట్టలోని మోడల్ మార్కెట్ భవనంలోని మొదటి అంతస్తులో డిప్యూటీ కమిషనర్ సర్కిల్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని సిపిఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం జోనల్ కమిషనర్ అందుబాటులో లేకపోవడంతో కమిషనర్ కార్యాలయంలో సిపిఐ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఉమా మహేష్, సిపిఐ రాష్ట్ర నాయకులు ఏసురత్నం మాట్లాడుతూ నూతనంగా ఏర్పాటు చేసిన సర్కిల్ కార్యాలయాలకు తగిన కార్యాలయ భవనాలు అందుబాటులో లేకపోవడం బాధాకరమన్నారు. ప్రభుత్వం కనీస మౌలిక సదుపాయాలు కల్పించకుండా జోన్లు, సర్కిళ్లను ఏర్పాటు చేయడంతో అధికారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు. చింతల్ సర్కిల్ కార్యాలయాన్ని గాంధీనగర్‌లో ఏర్పాటు చేయడాన్ని స్థానికులు వ్యతిరేకిస్తున్న నేపథ్యంలో జగద్గిరిగుట్ట మోడల్ మార్కెట్ భవనంలోని మొదటి అంతస్తు అన్ని విధాలా అనుకూలంగా ఉందని, అధికారులు పరిశీలించి అక్కడే సర్కిల్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శులు హరినాథ్ రావు, రాములు, కోశాధికారి సదానంద్, శాఖ కార్యదర్శులు సహదేవరెడ్డి, వెంకటేష్, సాయిలు, నరసింహారెడ్డి, చంద్రయ్య, సుంకిరెడ్డి, కృష్ణ, చేతన్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఊరుకొండ మండలాన్ని జడ్చర్ల రెవెన్యూ డివిజన్ లో కలపకండి

- బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు నిరంజన్ గౌడ్.



తెలంగాణ పత్రిక (కల్వకుర్తి నియోజకవర్గం) నవంబర్ 07

ఊరుకొండ మండలాన్ని జడ్చర్ల రెవెన్యూ డివిజన్ కలపొద్దు అంటూ నాగర్ కర్నూల్ జిల్లా బిజెపి నేత నిరంజన్ గౌడ్ వీడియో సమావేశాన్ని నిర్వహించారు. నిరంజన్ గౌడ్ మాట్లాడుతూ ఉరుకొండ మండలం ప్రస్తుతం కల్వకుర్తి రెవెన్యూ డివిజన్ లో ఉంది. జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి జడ్చర్ల రెవెన్యూ డివిజన్ నూతనంగా ఏర్పాటు చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు, అందులో ఊరుకొండ మండలాన్ని జడ్చర్ల రెవెన్యూ డివిజన్ పరిధిలో తీసుకోవాలని ఆలోచనలతో చేస్తున్నారని కల్వకుర్తి నుంచి ఊరుకొండ మండలం అతి సమీపంలో ఉంది కాబట్టి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేవు అని అన్నారు. ఊరుకొండ మండలం జడ్చర్ల డివిజన్ పరిధిలోకి వస్తే 40 కిలోమీటర్ల దూరం ఉంటుందని త్వరలో కల్వకుర్తి జిల్లా కేంద్రం ఏర్పాటు అవుతుంది కాబట్టి ఉరుకొండ మండలాన్ని కల్వకుర్తి రెవెన్యూ డివిజన్ లోనే ఉండేటట్టు చూడాలని ప్రభుత్వాన్ని కోరారు,లేని ఎడల బిజెపి పార్టీ నుండి పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని నిరంజన్ గౌడ్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు తాడేం చిన్న, అరవింద్ గౌడ్, కోమ్ముగోని వెంకట్ గౌడ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అఖిల పక్షం పిలుపుమేరకు స్వచ్ఛందంగా భిక్కనూర్ బంద్

భిక్కనూరు, జనవరి 07 (తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)



భిక్కనూరు మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి బందు పాటించారు, కొత్త ఫార్మా కంపెనీ ఏర్పాటు కోసం ప్రజాభిప్రాయ సేకరణకు వ్యతిరేకంగా అఖిలపక్షం ఆధ్వర్యంలో ఇచ్చిన పిలుపు మేరకు ఉదయం నుంచి పట్టణంలోని అన్ని వాణిజ్య, వ్యాపార సంస్థలు, టిఫిన్ సెంటర్లు, టీ పాయింట్లు, ప్రభుత్వ పాఠశాలలు, ప్రైవేట్ విద్యాసంస్థలను అఖిలపక్ష నాయకులు మూసి వేయించారు, అదేవిధంగా పట్టణంలోని పెట్రోల్ బంకులు,ప్రభుత్వ కార్యాలయాలు కూడా మూసివేశారు, బంద్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందు జాగ్రత్తగా భిక్కనూరు సిఐ సంపత్ కుమార్, ఎస్సై ఆంజనేయులు, ఆధ్వర్యంలో భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు, అనంతరం పెద్ద ఎత్తున ప్రజలు ఫ్యూజన్ హెల్త్ ఫార్మా కంపెనీ వద్ద నిర్వహిస్తున్న ప్రజాభి ప్రాయ కార్యక్రమానికి భిక్కనూరు టెంపుల్ కమాన్ నుండి భారీ ర్యాలీతో ఫార్మా హఠావోబిభిక్కనూరు బచావో అంటూ అఖిలపక్ష నాయకులు యువకులు రైతులు అధిక సంఖ్యలో ర్యాలీతో ఫ్యూజన్ హెల్త్ ఫార్మా కంపెనీ వద్దకు వెళ్లారు.




# జిల్లాలో యూరియా కొరత లేదు

- ఇప్పటిదాకా 12 వేల మెట్రిక్ టన్నులు పంపిణీ చేసాము
- వ్యవసాయ అధికారులను రైతులు సంప్రదించాలి
- ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జనవరి 07, తెలంగాణ పత్రిక

జిల్లాకు అవసరమైన సరిపడా యూరియా నిల్వలు ఉన్నాయని, కొరత లేదని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో ప్రస్తుతం 2వేల మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని తెలిపారు. ఇప్పటివరకు జిల్లాకి 21 వేల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం కాగా, ఇప్పటి దాకా 12 వేల మెట్రిక్ టన్నులు రైతులకు పంపిణీ చేశామని తెలిపారు. మరో రెండు వేల మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని



వెల్లడించారు. అవసరాన్ని యూరియా సరఫరా కూడా క్రమం తప్పకుండా అందుతుందని స్పష్టం చేశారు యూరియా పంపిణీపై సంబంధిత అధికారులు, వ్యవసాయ శాఖ సిబ్బంది నిరంతరం పర్యవేక్షణ చేపడుతున్నారని తెలిపారు. కృత్రిమ కొరత సృష్టించడం, అధిక ధరలకు విక్రయించడం వంటి అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులు ఎవరైనా యూరియా సరఫరాలో సమస్యలు ఎదుర్కొంటే సమీప వ్యవసాయ అధికారులను సంప్రదించాలని సూచించారు. అవసరానికి మించి యూరియా కొనుగోలు చేయకుండా, శాస్త్రీయ పద్ధతిలో వినియోగించాలని రైతులను ఇంచార్జి కలెక్టర్ కోరారు. కొందరు సోషల్, ఇతర మాధ్యమాల్లో ప్రచారం చేస్తున్న అసత్య ప్రచారాలు నమ్మవద్దని సూచించారు. పంటల సాగుకు అనుగుణంగా ఎరువులు అందుబాటులో ఉంటాయని వెల్లడించారు.

# బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు కృషి చేయాలి

- ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జనవరి 07, తెలంగాణ పత్రిక

బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు ఆయా శాఖల అధికారులు కలిసికట్టుగా కృషి చేయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆపరేషన్ స్మైల్ -2026 సమావేశాన్ని జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో బుధవారం నిర్వహించగా, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ నెల 01 వ తేదీ నుంచి 31వ తేదీ వరకు ఆపరేషన్ స్మైల్ - 2026 కార్యక్రమాన్ని నిర్వహించనున్న సందర్భంగా పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రతి ఏడాది జనవరి, జూలై నెలల్లో ఆపరేషన్ స్మైల్ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని తెలిపారు. చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, కార్మిక శాఖ, పోలీస్ శాఖ అధికారులు సంయుక్తంగా తనిఖీలు చేయాలని



ఆదేశించారు. జిల్లాలోని సిరిసిల్ల, వేములవాడ ప్రాంతాల్లో 18 ఏండ్లలోపు పిల్లలు భిక్షాటన, వివిధ పనుల్లో ఉండకూడదని స్పష్టం చేశారు. ఎవరైనా కనిపిస్తే వెంటనే సమీప విద్యాలయాల్లో చేర్పించాలని సూచించారు. ప్రభుత్వ వసతి గృహాల్లో అడ్మిషన్ ఇప్పించాలని పేర్కొన్నారు. ఎక్కడా బాల కార్మికులు కనిపించకూడదని తెలిపారు. బడీడు పిల్లలు కచ్చితంగా బడిలోనే ఉండాలని స్పష్టం చేశారు. పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని సూచించారు.

**ఘనంగా లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకలు**

లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకలను జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకలను నిర్వహించగా, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై దివ్యాంగులతో కలిసి బ్రెయిలీ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి, పంపిణీ చేశారు. పలువురు దివ్యాంగులను ఇంచార్జి కలెక్టర్ సన్మానించారు. లూయిస్ బ్రెయిలీ అందించిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ చంద్రయ్య, డీఆర్డీఓ గీత, చైల్డ్ ప్రొటెక్షన్ చైర్మెన్ చంద్రయ్య, జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీరాజం, జిల్లా వైద్యాధికారి రజిత, కార్మిక శాఖ అధికారి నజీర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## శివరాత్రిలోగా జంక్షన్ అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

- ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్
- రగుడు జంక్షన్ అభివృద్ధి పనుల పరిశీలన



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జనవరి 07, తెలంగాణ పత్రిక

రానున్న శివరాత్రిలోగా సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని రగుడు జంక్షన్ అభివృద్ధి పనులు పూర్తి చేయాలని మున్సిపల్ అధికారులను ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. రూ. 3 కోట్ల 10 లక్షలతో సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని రగుడు జంక్షన్ అభివృద్ధి పనులు కొనసాగుతుండగా, ఇంచార్జి కలెక్టర్ బుధవారం పరిశీలించారు. జంక్షన్ సుందరీకరణ, గ్రీనరీ, డివైడర్ల ఏర్పాటు, విద్యుత్ దీపాలు, హైమాస్ట్ లైట్ల పనులు కొనసాగిస్తున్నారు. ఆయా పనులను ఇంచార్జి కలెక్టర్ పరిశీలించారు. పనుల్లో వేగం పెంచాలని, రానున్న శివరాత్రి వేడుకలకు సిద్ధం చేసి అందుబాటులోకి తీసుకురావాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. పరిశీలనలో మున్సిపల్ డీవైఈఈ వాణి, ఏఈ అధికారులు, సిబ్బంది ఉన్నారు.

## 190 జీఓ ను తక్షణమే అమలు పరచాలి PRTU తెలంగాణ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు మ్యాడారం హరికృష్ణ, ప్రధాన కార్యదర్శి హరేందర్ రెడ్డి



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జనవరి 07, తెలంగాణ పత్రిక

317 జీఓ కారణంగా అనేక మంది ఉద్యోగ ఉపాధ్యాయులు తమ స్థానికత ను కోల్పోయి స్వంత గ్రామాలు,స్వంత జిల్లాలను వదిలి,దూర ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తున్నారు. ఆర్థిక భారం,మానసిక ఒత్తిడి,పిల్లల భాధ్యతలు,వృద్ధ తల్లిదండ్రుల రక్షణ, వంటి అనేక సమస్యలతో సతమవుతూ పనిచేస్తున్నారు. నేటితో 317 జీఓ అమలు అయి 4 సంవత్సరాలయింది 4 ఏళ్లుగా విజ్ఞప్తులు, నిరసనలు, వినతులు, ధర్నాలు ఎన్ని చేసిన ఉపశమన చర్యలు ఆశించినంత మేరలో రాలేదు. దీని కోసం ఏర్పాటు చేసిన కాబినెట్ సబ్ కమిటీ చేసిన సిఫారసు మేరకు వెలువడిన 190 జీఓ వచ్చి 4 నెలలు అయింది. అర్హత ఉన్న వాళ్ళు దరఖాస్తు చేసుకొని 4నెలలు అయింది కాబట్టి వెంటనే 190 జీఓ ను అమలు పరచి ఉద్యోగ ఉపాధ్యాయులకి తాత్కాలిక డెప్యూటేషన్‌లు కలిపించాలని కోరారు. అవసరం అయితే సూపర్ న్యూమరీ పోస్టులు సృష్టించి అందరికి న్యాయం చేయాలన్నారు. సమావేశంలో ప్రధాన కార్యదర్శి కే .హరేందర్ రెడ్డి,రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.సత్యనారాయణ, శిరోమణి,సరోజ, ఎస్. రమేష్, వెంకటరమణ పాల్గొన్నారు.

# మున్సిపల్ ఓటర్ జాబితా పై అభ్యంతరాలను పరిష్కరించాలి

- రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని
- ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జనవరి 07, తెలంగాణ పత్రిక

మున్సిపల్ ఓటర్ జాబితా పై అభ్యంతరాలు, ఫిర్యాదులను నిర్ణిత గడువులోగా పరిష్కరించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని అధికారులను ఆదేశించారు. మున్సిపల్ ఓటర్ జాబితా తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లు, అధికారులతో రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించగా, జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. జిల్లాల వారీగా ఓటరు జాబితాల పై వచ్చిన అభ్యంతరాల వివరాలను సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని మాట్లాడుతూ, ఈ నెల 12 వ తేదీ నాడు వార్డుల వారిగా ఫోటో ఎలక్టరోల్స్ జాబితా ప్రచురించడంతోపాటు, 13వ తేదీన డ్రాఫ్ట్ పోలింగ్ కేంద్రాలను ప్రచురిస్తామని తెలిపారు. 16వ తేదీన తుది పోలింగ్ కేంద్రాల వివరాలను ప్రచురించి, పోలింగ్ కేంద్రాల వారిగా ఫోటో ఎలక్టరోల్స్ ప్రచురిస్తామని వెల్లడించారు. అభ్యంతరాలు, ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో పారదర్శకంగా పరిశీలించి, పరిష్కరించాలని ఆదేశించారు. పట్టణాలలో వార్డుల



వారీగా డ్రాఫ్ట్ ఓటరు జాబితా జనవరి 1వ తేదీన విడుదల చేశామని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో సీపీఓ శ్రీనివాసాచారి, మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, అన్వేష్, కలెక్టరేట్ పర్యవేక్షకులు ప్రవీణ్, టీపీఓ లు అన్సార్, సాయి కృష్ణ, మెప్మా ఏవో మీర్జా ఫసహత్ అలీ బేగ్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖాధికారి కార్యాలయం, ఖమ్మం

- ప్రైవేట్ స్కానింగ్ సెంటర్లను ఆకస్మిక తనిఖీలు చేసిన డి.ఎం.హెచ్.ఓ.

తెలంగాణ పత్రిక జనవరి 7 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో

జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డా.డి.రామారావు ఖమ్మం పట్టణంలోని వైరా రోడ్డులో గల సమత నర్సింగ్ హోమ్, సత్య స్కానింగ్, డయాగ్నస్టిక్ సెంటర్, సిరిన్ స్కానింగ్ స్వంటర్లను ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు. గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం చట్ట విరుద్ధమని, ప్రతి రేడియోలాజిస్ట్, గైనకాలాజిస్టులు పి.సి.పి.ఎన్.డి.టి. చట్టం నియమ నిబంధనలకు పూర్తిగా లోబడి గర్భిణీ స్త్రీలకు స్కానింగ్లు నిర్వహించాలని, ఎందుకోసం స్కానింగ్ చేస్తున్నారో గర్భిణీ స్త్రీకి తెలియజేసి ఆమె అనుమతి పత్రాన్ని కూడా ఫాం 'ఎఫ్' తో పాటు జతచేసి పెట్టాలని, 'ఇచట గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలు చేయబడవు. చేసినవారు చట్టరీత్యా శిక్షార్హులు' అని వెయిటింగ్ హాల్ లో అందరికి కనిపించే విధంగా బోర్డ్ పెట్టాలని, స్కానింగ్ రిపోర్టులను ఆన్లైన్,



ఆన్లైన్ లో ప్రతినెలా సబ్మిట్ చేయాలనీ, జిల్లాలో, రాష్ట్రంలో ఆడపిల్లల శాతం తగ్గిపోతున్నదని, అబార్షన్లు చేయవద్దని, భ్రూణహత్యలు మహా పాపమని, స్కానింగ్ సెంటర్లపై ప్రత్యేక నిఘా వుందని, డాక్టర్లు నైతికంగా ప్రవర్తించాలని, స్పెషలిస్ట్ డాక్టర్లు అందుబాటులో లేనప్పుడు స్కానింగ్ రూంలకు తాళం వేసి ఉంచాలని, పి.సి.పి.ఎన్.డి.టి. చట్టం ప్రకారం కఠిన చర్యలు చేపడతామని, తనిఖీల్లో భాగంగా స్కానింగ్ కేంద్రాలు నిర్వహిస్తున్న సేవలు, రిజిస్టర్లు, రికార్డులు మరియు నిబంధనల అమలును పరిశీలించారు. ప్రైవేట్ ఆసుపత్రులు, స్కానింగ్ కేంద్రాలు క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్స్ చట్టం, నిబంధనలను తప్పనిసరిగా



పాటించాలని సమతా నర్సింగ్ హోమ్ , డా.బుగ్గవీటి సమతా, సిరిన్ సి.టి. స్కానింగ్, దయాగ్నస్టిక్ సెంటర్ డా.జి.అనిల్ కుమార్ లకు సూచించారు. లింగ నిర్ధారణకు సంబంధించిన ఏవైనా నిబంధనల ఉల్లంఘనలు జరిగినట్లయితే వాటిని తీవ్రంగా పరిగణించి, సంబంధిత చట్టాల ప్రకారం కఠిన చర్యలు చేపడతామని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.డి.రామారావు హెచ్చరించారు. జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖాధికారి, ఖమ్మం. దీని ప్రతిని అన్ని దిన పత్రికలకు ప్రచురణార్థం జిల్లా పౌర సంబందాల అధికారి ద్వారా పంపనైనది.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# మహిళలు, పిల్లల భద్రతే లక్ష్యం





**-మహిళలపై జరుగుతున్న సైబర్ నేరాలు ఆన్లైన్ వేధింపులపై విద్యార్థులకు అవగాహన**
**-ప్రతి విద్యార్థి మరో ముగ్గురికి సైబర్ నేరల పై అవగాహనా కల్పించాలి.**
**-మెదక్ జిల్లా అదనపు ఎస్పీ మహేందర్**

**వెల్దుర్తిమండల ప్రతినిధి,జనవరి 07 (తెలంగాణ పత్రిక):** సైబర్ జాగ్రూకత దివస్‌ను పురస్కరించుకొని స్టాప్ సైబర్ క్రైమ్ అవగాహన ప్రచారం కింద, ఈ వారపు థీమ్ “మహిళల రక్షణ పిల్లల సంరక్షణ” ఆధారంగా, విద్యార్థుల్లో సైబర్ నేరాలపై అవగాహన పెంపొందించాలనే ఉద్దేశంతో మెదక్ పట్టణంలోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ డిగ్రీ కళాశాలలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మెదక్ జిల్లా అదనపు ఎస్పీ ఎస్. మహేందర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ అవగాహన కార్యక్రమంలో సుమారు 200 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డేటింగ్ యాప్‌ల ద్వారా జరిగే మోసాలు, సైబర్ బుల్లీయింగ్, సైబర్ స్టాల్కింగ్, మ్యాట్రిమోనియల్ ఫ్రాడ్స్, చైల్డ్ సెక్సువల్ అబ్యూస్ ఫ్రాడ్స్, ఆన్‌లైన్ ఫ్రాడ్స్, ఫేక్ లింకులు, ఓటీపీ మోసాలు, సోషల్ మీడియా హ్యాకింగ్ వంటి వివిధ రకాల సైబర్ నేరాలపై వీడియోల ద్వారా స్పష్టమైన అవగాహన కల్పించారు. సైబర్ మోసాలు ఎలా జరుగుతాయో, వాటి వల్ల బాధితులకు కలిగే ఆర్థిక నష్టాలను ప్రత్యక్ష ఉదాహరణలతో వివరించారు.అలాగే మహిళలపై జరుగుతున్న సైబర్ నేరాలు ఆన్‌లైన్ వేధింపులు, సైబర్ స్టాల్కింగ్, బ్లాక్‌మెయిల్, డిజిటల్ దుర్వినియోగం వంటి అంశాలపై భయం లేకుండా, ఆలస్యం చేయకుండా వెంటనే ఫిర్యాదు చేయాల్సిన అవసరాన్ని ప్రత్యేకంగా తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు ఎస్పీ ఎస్. మహేందర్ మాట్లాడుతూ, నేటి డిజిటల్ యుగంలో స్మార్ట్‌ఫోన్‌లు, సోషల్ మీడియా వినియోగం పెరిగిన కొద్దీ సైబర్ నేరాలు కూడా వేగంగా పెరుగుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులు మరియు యువత సైబర్ మోసాలకు సులభంగా బలవుతున్నారని పేర్కొన్నారు. డేటింగ్ యాప్‌లు, సోషల్ మీడియా ద్వారా పరిచయాలు పెంచుకుని నమ్మకం పొందిన అనంతరం మోసాలకు పాల్పడుతున్న ఘటనలు అధికంగా జరుగుతున్నాయని, అపరిచితులపై వెంటనే నమ్మకం పెట్టుకోవద్దని సూచించారు. వ్యక్తిగత సమాచారం, బ్యాంక్ వివరాలు, ఓటీపీలు ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులతో పంచుకోకూడదని, అనుమానాస్పద లింకులు, కాల్స్, మెసేజ్‌లకు స్పందించవద్దని హెచ్చరించారు. ప్రతి విద్యార్థి తాను తెలుసుకున్న సైబర్ భద్రతా సమాచారాన్ని కనీసం ముగ్గురు స్నేహితులకు చేరవేయాలని పిలుపునిచ్చారు. ఏదైనా సైబర్ మోసానికి గురైతే భయపడకుండా వెంటనే 1930 జాతీయ సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్‌కు కాల్ చేయాలని లేదా వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయాలని తెలిపారు. సమయానికి ఫిర్యాదు చేస్తే ఆర్థిక నష్టాన్ని తగ్గించే అవకాశం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో సైబర్ నేరాల నివారణపై ప్రతిజ్ఞ చేయించి, సైబర్ మోసాలకు దూరంగా ఉండాలని, అనుమానాస్పద లింకులు క్లిక్ చేయకూడదని, బాధ్యతాయుతమైన డిజిటల్ పౌరులుగా వ్యవహరించాలని అవగాహన కల్పించారు. సైబర్ అవగాహన క్విజ్ పోటీలో చురుకుగా పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సైబర్ క్రైమ్ డీఎస్పీ సుభాష్ చంద్ర బోస్, కళాశాల ప్రిన్సిపాల్ ఉమాదేవి, అధ్యాపకులు, సైబర్ క్రైమ్ సిబ్బంది సయ్యద్, సతీష్, సాయి కిరణ్, స్వప్న మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించడమే లక్ష్యం





**– వ్యక్తిత్వ వికాస నిపుణులు అప్పల ప్రసాద్**

**పటాన్చెరు నియోజకవర్గం జనవరి 7 తెలంగాణ పత్రిక** గుమ్మడిదల మున్సిపాలిటీ కేంద్రానికి చెందిన మైత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల విద్యార్థులకు ప్రత్యేక వ్యక్తిత్వ వికాస కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వ్యక్తిత్వ వికాస నిపుణులు అప్పల ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. చదువుతో పాటు మానసిక బలం, సానుకూల ఆలోచనలు, క్రమశిక్షణ, సమయ నిర్వహణకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. యువతలో లక్ష్య సాధన పట్ల స్పష్టత, స్వీయ నియంత్రణ, బాధ్యతాయుతమైన ప్రవర్తన ఉంటేనే జీవితంలో విజయాలు సాధించగలరని అన్నారు. స్వామి వివేకానంద ఆలోచనలు నేటి యువతకు కూడా మార్గదర్శకంగా నిలుస్తున్నాయని వివిధ ఉదాహరణల ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో 800 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని వ్యక్తిత్వ వికాసానికి సంబంధించిన పలు అంశాలపై సందేహాలు వ్యక్తం చేశారు. తమ భవిష్యత్తుకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని విద్యార్థులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ పౌలినీ రెడ్డి, మైత్రి ఫౌండేషన్ చైర్మన్ చెన్నంశెట్టి ఉదయ్ కుమార్, పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నో హెల్మెట్ -నో పెట్రోల్ అవగాహన కల్పించేందుకు హెల్మెట్లతో బైకులపై భారీ ర్యాలీ








**-రోడ్లపై హెల్మెట్ లేకపోవడం వలన జరిగే ప్రమాదాలపై అవేర్నెస్ ప్రోగ్రాం....**
**- సీఐ పీ ఎన్ డి ప్రసాద్**

**మాడ్గులపల్లి/నల్గొండ/జనవరి 07:(తెలంగాణపత్రిక):-** జాతీయ రహదారి భద్రత అవగాహన2026 కార్యక్రమంలో భాగంగా నల్గొండ ఎస్పీ శరత్ చంద్ర పవర్ ఆదేశాల మేరకు మిర్యాలగూడ రూరల్ సి ఐ. పి ఎన్ డి ప్రసాద్ ఆధ్వర్యంలో వేములపల్లి మండల ఎస్సై వెంకటేశ్వర్లు, మాడ్గులపల్లి మండల ఎస్ ఐ కృష్ణయ్య, మరియు పోలీస్ వారితో కలిసి వేములపల్లి పోలీస్ స్టేషన్ నుండి మాడుగులపల్లి టోల్గేట్ వరకు బైకులపై హెల్మెట్లతో భారీ ర్యాలీ నిర్వహించారు. మాడ్గులపల్లి మండల కేంద్రం లోని పెట్రోల్ బంకుకు వెళ్లి అక్కడికి వచ్చే కస్టమర్లకు హెల్మెట్ యొక్క ప్రయోజనాల గురించి వివరించడం జరిగింది. అనంతరం సీఐ పి ఎన్ డి ప్రసాద్ మాట్లాడుతూ రోడ్డుపై వెళ్లే ప్రయాణికులకు ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ ప్రాముఖ్యతపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. హెల్మెట్ ధరించకుండా వాహనం నడిపే వారికి పెట్రోల్ సరఫరా నిలిపివేయాలనే ‘నో హెల్మెట్ నో పెట్రోల్’ నిబంధనను కఠినంగా అమలు చేయనున్నట్లు పోలీసులు తెలిపారు. రోడ్డు పై వెళ్తుండగా బైక్ పై నుండి కింద పడిన యెడల ప్రమాదాల్లో తల గాయాల తగిలి ప్రాణనష్టం అధికంగా జరుగుతున్న నేపథ్యంలో, ప్రతి ద్విచక్ర వాహనదారుడు తప్పనిసరిగా ఐ ఎస్ ఐ బ్రాండ్ గల హెల్మెట్ ధరించాలని సూచించారు. హెల్మెట్ ధరించడం చట్టపరమైన బాధ్యత మాత్రమే కాకుండా, వ్యక్తిగత భద్రతతో పాటు కుటుంబ భవిష్యత్తును కాపాడే కీలక అంశమని పోలీసులు పేర్కొన్నారు. ప్రజలు స్వచ్ఛందంగా హెల్మెట్ ధరించి, ట్రాఫిక్ నిబంధనలను పాటించి, సురక్షిత ప్రయాణానికి సహకరించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణం కోసం వినతి పత్రం

### అందజేసిన మాజీ జెడ్పిటిసి తీగల తిరుమల గౌడ్



**కామారెడ్డి, జనవరి7,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)** కామారెడ్డి జిల్లా కేంద్రంలో జాతీయ రహదారి బి టి ఎస్ వద్ద44 అండర్ పాస్ బ్రిడ్జి భారీ వాహనాలు వెళ్ళుటకు వీలుగా నిర్మాణం చేపట్టడం మంజూరు గురించి జహీరాబాద్ ఎంపీ సురేష్ షట్కర్ కు, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ ఆలీ సమక్షంలో వినతి పత్రం అందజేసిన మాజీ జెడ్పిటిసి తీగల తిరుమల గౌడ్డీనికి ఎంపీ సురేష్ షట్కర్ సానుకూలంగా స్పందించి మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయం చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, మాచారెడ్డి మాజీ ఎంపీపీ లోయపల్లి నర్సింగరావు, పండ్ల రాజు, మాజీ ఎంపీటీసీ నల్లపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రహదారి భద్రత ప్రతీ ఒక్కరి బాధ్యత

**-హుజురాబాద్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కంచి వేణు.**



**హుజురాబాద్ జనవరి 07 (తెలంగాణ పత్రిక)** జాతీయ రహదారి భద్రత మాసోత్సవం సందర్భంగా జాతీయ రహదారి కి సంబంధించిన కారు లారీలు, మోటార్ క్యాబ్, మ్యాక్స్ క్యాబ్, త్రీ వీలర్ ఫోర్ వీలర్ వాహనముల డ్రైవర్లకు రహదారి భద్రత పై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది..రహదారి భద్రత మరియు ట్రాఫిక్ నియమాలులో భాగంగా ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలు తెలుసుకుని వాటిని ప్రతి వాహనదారుడు విధిగా పాటించిన నాడే ప్రమాదాలను నివారించవచ్చునని హుజురాబాద్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కంచి వేణు అన్నారు. రోడ్లపై వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు ఖచ్చితంగా పాటించాలని భద్రతా నియమాలను పాటిస్తే రోడ్డు ప్రమాదాలను నివారించగలమని హుజురాబాద్ వాహనముల తనిఖీ అధికారి కంచి వేణు అన్నా రు.వాహనదారులు బయటకు వెళ్లేటప్పుడు, కుటుంబ సభ్యులు తమ కోసం వెయ్యి కళ్లతో ఎదురు చూస్తుంటారన్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. ప్రమాదాల్లో పెద్ద దిక్కును కోల్పోతే కుటుంబం మొత్తం రోడ్డున పడుతుందన్నారు. కాబట్టి వాహనం నడిపేట ప్పుడు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని సూచిం చారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, కార్లు నడిపేవారు సీటు బెల్టు పెట్టుకోవాలని, అతివేగం అనర్థదాయకమని, మద్యం తాగి వాహనం నడపవద్దని చెప్పారు. ఫోన్లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయొద్దని హెచ్చరించారు. ఈ విషయాలను ప్రతి వాహనదారులు గమనించాలని సూచించారు.ఎక్కువ శాతం అధిక వేగంతో రోడ్డుపై వాహనాలను నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణ నష్టం జరుగుతుందని వాపోయారు. రోడ్డుపై వాహనాలు నడిపే ప్రతి ఒక్క వ్యక్తి రూల్స్ ను పాటించి ఇతరులకు ఇబ్బంది కలగకుండా జాగ్రత్తగా వాహనాలను నడపాలని సూచించారు. ఈ రోడ్డు భద్రత ప్రతి ఒక్కరికి వాటిపై పూర్తిస్థాయి అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని చెప్పారు.రోడ్డు బద్రతపై ప్రత్యేక కార్యక్రమాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించనున్నామన వివరించారు. ప్రయాణికులను గమ్య స్థానాలకు చేరవేసే ఆటోలు, జీపులు, ఇతర ప్రైవేటు రవాణా వాహనాలు పరిమితికి మించి తీసుకెళ్లకూడదని తెలిపారు.ప్రమాదాలను ఆరికట్టడం, వాహనా లు నడపడం, ఆతివేగం వల్ల దుష్పరిణామాలు, ఆ తర్వా త ఆ కుటుంబం పరిస్థితి ఎలా ఉంటుందనే అంశాలపై అవగాహన కల్పిస్తామన్నారు.డ్డు ప్రమాదాలను నియంత్రించేందుకు నిరంతరం వాహన తనిఖీలు చేపడుతున్నామన్నారు. తాగి వాహనాలు నడిపేవారిపై కఠినంగా వ్యవహరిస్తున్నామని ఇంకా పర్యవేక్షణ పెంచి ప్రమాదాలు తగ్గించేందకు ప్రయత్నిస్తామని తెలిపారు. రోడ్డు నిబంధన లు పాటించి వాహనాలు నడిపితే ఎలాంటి ప్రమాదాలు చోటుచేసుకునేందుకు అవకాశం ఉండదన్నారు.ముఖ్య సూచనలు హెల్మెట్ ధరించండి, సీట్ బెల్ట్ పెట్టుకోండి.మొబైల్ ఫోన్ వాడకండి తాగి నడపకండి, వేరేవారిని నడవనివ్వకండి.వేగాన్ని తగ్గించండి.ట్రాఫిక్ నియమాలు పాటించండి ట్రాఫిక్ నియమాలు, సంకేతాల ప్రాముఖ్యతను తెలియజేయడం.ప్రధాన లక్ష్యాలు అవగాహన కల్పించడం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ సిబ్బంది ట్రాన్స్పోర్ట్ కానిస్టేబుల్ కత్తుల నాగరాజు, హోంగార్డ్ బుర్ర సురేష్ మరియు నేషనల్ పర్మిట్ కలిగి ఉన్న లారీ డ్రైవర్స్ మరియు డైవర్స్ పాల్గొన్నారు.

## కామారెడ్డి జిల్లాలో పెద్ద మొత్తంలో తహశీల్దార్ల బదిలీలు



కామారెడ్డి , జనవరి 7, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాలో భారీ సంఖ్యలో తహశీల్దార్లను బదిలీ చేస్తూ జిల్లా కలెక్టర్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ బదిలీలు రానున్న మున్సిపల్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని చేసినట్లుగా తెలుస్తోంది. జిల్లాలోని పిట్లం తహశీల్దార్ రాజా నరేందర్ గౌడ్ను బాన్సువాడకు బదిలీ చేశారు. బాన్సువాడ తహశీల్దార్ వరప్రసాద్ను కామారెడ్డి కలెక్టరేట్ సూపరిండెంట్గా పంపించారు. కలెక్టరేట్ సూపరిండెంట్ మహేందర్ను పిట్లం తహశీల్దార్గా నియమించారు. నిజాంసాగర్ తహశీల్దార్ భిక్షపతి పెద్దకొడప్గల్కు ట్రాన్స్ఫర్ చేశారు. బాన్సువాడ సబ్ కలెక్టర్ కార్యాలయంలో పనిచేస్తూ పెద్ద కొడప్గల్ ఇన్చార్జి తహశీల్దార్గా విధులు నిర్వర్తిస్తున్న అనిల్ కుమార్ను ఎల్లారెడ్డి ఆర్డీవో కార్యాలయానికి బదిలీ చేశారు. ఎల్లారెడ్డి ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో కార్యాలయంలో పనిచేస్తున్న సవాయి సింగ్ను బీర్కూర్ తహశీల్దార్గా నియమించారు. ఎల్లారెడ్డి ఆర్డీవో కార్యాలయంలో విధులు నిర్వర్తిస్తున్న సాయి భుజంగరావును నిజాంసాగర్కు బదిలీ చేశారు. కామారెడ్డి ఆర్డీవో కార్యాలయంలో విధులు నిర్వర్తిస్తున్న వసంతను బాన్సువాడ సబ్ కలెక్టర్ కార్యాలయానికి పంపించారు. భిక్కనూరు తహశీల్దార్ రోజా కామునిని బీబీపేటకు, రాజంపేట తహశీల్దార్ సంతోషిని భిక్కనూరుకు, బీబీపేట తహశీల్దార్ శృతిని రాజంపేటకు బదిలీ చేశారు. నాయబ్ తహశీల్దార్ భిక్షపతిని ఖాళీగా ఉన్న దోమకొండ నాయబ్ తహశీల్దార్గా బదిలీ చేశారు.

## ముదిరాజ్ కులస్తుల నూతన సర్పంచ్ వార్డ్ మెంబర్ లకు ఘన సన్మానం



నర్సంపేట జనవరి 07 తెలంగాణ పత్రిక

నర్సంపేట మండలం, రాజేశ్వరరావు పల్లె గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సర్పంచిగా, వార్డు మెంబర్లుగా విజయం సాధించిన ముదిరాజ్ కుల బంధువులను పీఆర్ ముదిరాజ్ సేవా సమితి నాయకులు జటబోయిన రాజేందర్ ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పీఆర్ ముదిరాజ్ సేవా సమితి రాష్ట్ర నాయకులు పులి సదానంద, ముదిరాజ్ సింగారపు రామకృష్ణ, ముదిరాజ్ మాట్లాడుతూ, ముదిరాజు బిడ్డలు రాజకీయాలతో పాటు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతూ, ప్రజాస్వామ్యంలో ప్రజాప్రతినిధులుగా ఎన్నికవ్వడం అర్థపూర్ణమని అన్నారు. గెలిచిన అభ్యర్థులు ప్రజల మౌలిక సదుపాయాలు, విద్య, గ్రామ అభివృద్ధి పై నిరంతరం కృషి చేయాలని సూచించారు.గ్రామంలో నిరుపేద ముదిరాజు లకు ఎలాంటి సమస్యలు ఎదురైతే, పీఆర్ ముదిరాజ్ సేవా సమితి ఎల్లవేళలా అండగా నిలుస్తుందని నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో నూతన సర్పంచ్ బొజ్జ సుమలత – కృష్ణంరాజు ముదిరాజ్, వార్డు మెంబర్లు కీసరీ శ్రావణి, రంజిత్, మోటం హరీష్, బొజ్జ హరిత, రాకేష్, వార్డ్ కీసరి స్రవంతి, రమేష్ రెడ్డి, గణేష్, తాటికొండ గణేష్ తదితరులు పాల్గొన్నారు. పీఆర్ ముదిరాజ్ సేవా సమితి రాష్ట్ర నాయకులు పులి సదానంద, ముదిరాజ్ సింగారపు రామకృష్ణ, జటబోయిన రాజేందర్, ముదిరాజ్ బొజ్జ శంకర్, ముదిరాజ్ ఎన్ ఎం ఆర్ ముదిరాజ్ సేవా సమితి సేవకులు దండు చిరంజీవి కుల బంధువులు తదితరులు హాజరయ్యారు

# భగవద్గీతే నిజమైన విద్యకు పునాది





**– పదో తరగతి విద్యార్థులకు దేవనాథ జీయర్ స్వామీజీ బోధ**

**–జగిత్యాలలో సిద్ధార్థ విద్యా సంస్థల అధినేత స్వామీజీకి ఘనస్వాగతం**

తెలంగాణ పత్రిక జనవరి 7 జగిత్యాల జిల్లా ప్రతినిధి

భగవద్గీత నిజమైన విద్యకు పునాదిలాంటిదని, దీన్ని ప్రతి ఒక్కరు పటించాలని శ్రీ శ్రీ శ్రీ త్రిదండి దేవనాత రామానూజ జీయర్ స్వామీజీ హిందూ సమాజానికి సూచించారు. జగిత్యాల పట్టణంలోని సిద్దార్థ విద్యాసంస్థ ఆధ్వర్యంలో మానస స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ పాఠశాలలో సూర్య గ్లోబల్ స్కూల్, జ్యోతి హై స్కూల్, మానస హై స్కూల్ విద్యార్థుల భవిష్యత్తును దిశానిర్దేశం చేసే ఉద్దేశంతో పదవ తరగతి విద్యార్థులకోసం "ఎగ్జామ్ ఛాలెంజెస్ మోటివేషనల్ సెషన్ " అనే ప్రేరణాత్మక కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీశ్రీశ్రీ త్రిదండి దేవనాథ రామానుజ జీయర్ స్వామీజీ పాల్గొని విద్యార్థులకు అమూల్యమైన సందేశాన్ని అందించారు. ఈ సందర్భంగా జీయర్ స్వామీజీ ప్రవచనం చేస్తూ పిల్లలకు భారతీయ సంస్కృతి, సంప్రదాయ విలువలు తప్పనిసరిగా నేర్పాలని అన్నారు. విద్యకు ఎప్పటికీ ఫుల్ స్టాప్ ఉండదని, ప్రతి వ్యక్తి జీవితాంతం విద్యార్థిగానే ఉండాలని స్పష్టం చేశారు. నేటి విద్యా విధానం కేవలం డబ్బు సంపాదించి సెటిల్ అవ్వడానికే పరిమితం అయిపోతోందని, విద్య అసలు ఉద్దేశం అది కాదని హితవు పలికారు. ప్రస్తుత చదువు విద్యార్థిని వ్యక్తిత్వంతో కూడిన వ్యక్తిగా నిలబెట్టడం లేదని, అందులో విలువలు, సంస్కారం లోపిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. 1940 ప్రాంతంలో భారతీయులను బానిసలుగా మార్చే ఉద్దేశంతో మెకాలే రూపొందించిన విద్యా విధానం ఇప్పటికీ ప్రభావం చూపుతోందని, అయితే ప్రస్తుత ప్రధాని నరేంద్ర మోదీ ఆ వ్యవస్థను మార్చే ప్రయత్నాలు చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రపంచంలోని అనేక దేశాల్లో భగవద్గీతను బోధిస్తున్నారని, పాకిస్తాన్ వంటి దేశాల్లో కూడా గీతను మూలభాష అయిన సంస్కృతంలోనే బోధిస్తున్నారని తెలిపారు. మనం ఎంత సంపాదించాలనే దానికోసమే చదువుతున్నామని, ప్రపంచానికి విజ్ఞానం అందిస్తున్నామనుకుంటూ మనమే చీకట్లో ఉన్నామని ఆలోచనాత్మకంగా వివరించారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా భగవద్గీతను అధ్యయనం చేయాలని, దాని ద్వారా క్రమశిక్షణ, ఒత్తిడి నుండి ఉపశమనం,ఆత్మవిశ్వాసం పెరుగుతాయని తెలిపారు. నేటి చదువు కేవలం ఉద్యోగం కోసం కాకుండా, మంచి మనిషిగా తీర్చిదిద్దేలా ఉండాలని స్వామీజీ అక్కక్షించారు. జీయర్ స్వామీజీ సందేశాలు విద్యార్థుల్లో నూతన ఆలోచనలు రేకెత్తించాయి. ప్రజ్ఞా వికాస్ కో ఆర్డినేటర్ ట్రస్మా జిల్లా అధ్యక్షులు యాదగిరి శేఖర్ రావు ఆధ్వర్యంలో నిర్వహించబడటం గర్వకారణమని పాఠశాల నిర్వాహకులు శ్రీధర్ రావు, హరిచరణ్ రావు,రజిత రావు ,మౌనిక రావు ,సుమన్ రావు అన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఈ కార్యక్రమాన్ని అత్యంత ఆసక్తితో వీక్షించి, జీయర్ స్వామీజీ ప్రసంగానికి మంత్రముగ్ధులయ్యారు.

# అవసరానికి మించి యూరియా వాడొద్దు





**–మండల వ్యవసాయ అధికారి హరిప్రసాద్ బాబు**

పరకాల/గీసుకొండ జనవరి 07 తెలంగాణ పత్రిక

గీసుకొండ మండలం వంచనగిరి,ఊకల్ కొమ్మల గ్రామాల్లో సహకార సంఘాల ద్వారా యూరియా పంపిణి చేయడం జరిగింది. గత వారం రోజులుగా రైతులందరికి రెండవ విడత ఎకరాకు ఒక బస్తా చొప్పున యూరియా అందజేయడం కోసం వ్యవసాయ శాఖ, సహకార శాఖ,రెవెన్యూ పంచాయతీరాజ్ శాఖలు పరస్పర సహకారంతో పనిచేసి గ్రామాల వారీగా పంటల ఆరోగ్య దీపిక కార్డులపై అడ్వాన్సుగా టోకెన్లు రాస్తూ మరుసటి రోజు ఆయా సొసైటీల ద్వారా యూరియా పంపిణీ చేయడం జరిగింది. ఈ యాసంగి సీజన్లో ఇప్పటివరకు మండలంలో 976 మెట్రిక్ టన్నుల యూరియా(21,689 బ్యాగ్స్ ) పంపిణీ చేయడం జరిగింది. ఇప్పటివరకు మండలంలోని ప్రతి గ్రామంలో వారి అవసరం శాస్త్రవేత్తలు సూచనల ప్రకారం సరిపడా యూరియా అందజేయడం జరిగింది. అదే సమయంలో నత్రజని ఎరువులను యూరియా రూపంలో భూమిపై వేయడం వల్ల జరిగే దుష్పరిణామలను రైతులకు వివరిస్తూ దాని వినియోగాన్ని తగ్గించుకోవాలని వారిని కోరడం జరిగింది. రాబోయే రోజుల్లో గులికల రూపంలో ఉన్న యూరియాను తగ్గించి ద్రవరూప నత్రజని వాడుకునే విధంగా రైతులను ప్రోత్సహించడం జరిగింది. గత వారం రోజులుగా క్యాంపెయిన్ మోడ్లో దాదాపు 12,151 బస్తాలు వెంట వెంటనే తెప్పించి రైతులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారులతో పాటు వ్యవసాయ విస్తరణ అధికారులు జిపిఓలు పంచాయతీ కార్యదర్శులు పాల్గొనడం జరిగింది. ఈ పంపిణీ ప్రక్రియను పర్యవేక్షించడంలో మండల ప్రత్యేక అధికారి తహసిల్దార్ ఎంపీడీవో మరియు వ్యవసాయ శాఖ ప్రత్యేకంగా కేటాయించిన ఏవో తదితరులు పాల్గొన్నారు.పి హరి ప్రసాద్ బాబు, మండల వ్యవసాయ అధికారి, గీసుకొండ

## బొల్లారం డంప్ యార్డ్ నుంచి జవహర్ నగర్‌కు చెత్త తరలింపు ప్రారంభం

పటాన్చెరు నియోజకవర్గం జనవరి 7 తెలంగాణ పత్రిక



స్పెషల్ శానిటేషన్ డ్రైవ్‌లో భాగంగా బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని డంపింగ్ యార్డ్‌లో పేరుకుపోయిన చెత్తను జవహర్ నగర్ ప్రాసెసింగ్ యూనిట్‌కు తరలించే ప్రక్రియను ప్రారంభించనున్నారు. ఈ మేరకు జిహెచ్ఎంసి అమీన్పూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్ ఆధ్వర్యంలో రామ్కీ సంస్థ అధికారులు బొల్లారం డంప్ యార్డ్‌ను బుధవారం సందర్శించారు. డంపింగ్ యార్డ్‌లో పేరుకుపోయిన చెత్తను పూర్తిస్థాయిలో జవహర్ నగర్‌కు తరలించాలని డిప్యూటీ కమిషనర్ రామ్కీ అధికారులకు ఆదేశించారు. చెత్త పరిమాణాన్ని పరిశీలించిన అధికారులు, తరలింపునకు అవసరమైన ఏర్పాట్లపై ప్రణాళికలు సిద్ధం చేశారు. మరో వారం రోజుల్లో చెత్త తరలింపు ప్రక్రియ ప్రారంభమవుతుందని రామ్కీ సంస్థ అధికారులు తెలిపారు. అలాగే బొల్లారం డివిజన్‌లో పనిచేస్తున్న అధికారులు, పారిశుద్ధ్య సిబ్బంది పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, బొల్లారం మున్సిపాలిటీని చెత్త రహిత మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు తగిన కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలని డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకటరమణని డిప్యూటీ కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్లు టి. నరసింహులు, మల్లికార్జున స్వామి, రామ్కీ డివిజనల్ హెడ్ నిరాకర్ మాలిక్, సెక్టార్ హెడ్ రామకృష్ణారెడ్డి, ఏఈలు, సానిటరీ ఇన్‌స్పెక్టర్లు మధు, వినోద్‌తో పాటు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# సమీకరణాలకు మించి మారుతున్న మెదక్ మునిసిపాలిటీ ఓటర్ల జాబిత

-గ్రామలలోని ఓటర్లు మెదక్ మునిసిపాలిటీ లోకి
-ఇంటి నంబర్లలో మాయాజాలం
-ఒక వార్డ్‌లోని ఓట్లు వేరే వార్డులలోకి
-బి ఎల్ ఓ ఆదికారుల అలసత్వం
-జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ చోరవ తీసుకుంటే సద్దుమణి జరిగే అవకాశము

(మెదక్ జిల్లా ప్రతినిధి) తెలంగాణ పత్రిక జనవరి 07



బి ఎల్ ఓ ఆదికారుల అలసత్వం మరియు పై ఆదికారుల నిర్లక్ష్యం రాజకీయ నాయకులు ప్రజలు ఎదురుచూస్తున్న మున్సిపల్ ఎన్నికల పాలిట శాపము కానున్నది. గత మునిసిపల్ కార్యవర్గం రద్దయి ఒక సంవత్సరం కావోస్తుంధి ఒక సంవత్సరం కాలములో మెదక్ లోని మొత్తం 32 వార్డులలో ఓటర్ల జాబితా లో చనిపోయినా వారి పేర్లు తొలగించి,ఒకే కుటుంబనికి ఒకే ఇంటి నెంబర్లు గల వారిని వారి ఓటర్లను ఒకే పోలింగ్ బూత్‌లో వచ్చేలా చేస్తు సవరన చేసి తప్పులు లేకుండా సరిదిద్దే అవకాశం ఉన్నప్పటికీ కాలయాపన చేసి ఇప్పుడూ మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో అదరబాదరగా ఎన్నికల నిర్వహణ కోరకు మెదక్ పట్టణంలో ఓటరు లిస్టులు వార్డు లా వారిగా మున్సిపల్ కార్యాలయంలో ఉంచారు. ఈ ఓటర్లా జబితలో అభ్యంతరాలు ఎవైనా ఉంటే తెలపమని అధికారులు ప్రజలను కోరారు. ప్రజలు వారి వారి అభ్యంతరాలు తేలపడానికి కార్యాలయానికి వస్తే ప్రజలకు నిరాసక్తతే ఎదురవుతుంధీ అక్కడ దరఖాస్తు ఫారం తీసుకునే అధికారులు వారికే సరైన అవగాహన లేక అభ్యంతరాలు తేలపడనికి వచ్చే ప్రజలను ఈసాడించుకుంటున్నారు. వారికి సరైన సమాధానం చెప్పకుండా మీరు ఇప్పుడూ అభ్యంతరాల అప్లికేషన్ ఫారం నింపితే ఎన్నికలలో మీ ఓటు గల్లంతవుతుందని బయ పెడుతున్నారు.ఎన్నికల కమిషన్ జిల్లా కలెక్టర్ ద్వార ఒక మంచి ఉద్దేశంతో ఓటర్లు ఎక్కువ సంఖ్యలో పాల్గోని ఓటింగ్ శతం పెరగాలని ఉద్దేశంతో అభ్యంతరాల కోసం ప్రత్యేకంగా సమయమిస్తే అధికారుల అవగాహన లోపం, బద్దకం వల్ల ఎన్నికల కమిషన్, జిల్లా కలెక్టర్ల 100% ఓటింగ్ లక్ష్యం అనేధి ప్రశ్నార్ధకం కానున్నది. ఓటర్లలో అభ్యంతరాలు అనేటివి ముఖ్యంగా ఓటర్లు అద్దెకు ఉందే వాల్ల వాల్లనో కోత్త గా మెదక్ కు వలస వచ్చే వాల్ల వాల్లనో, కోత్త గా ఓటర్ నమోదు చేయించుకునే వాల్ల వాల్లనో రకారకాల కారనలవల్లా వార్డ్ విబజనాలు జరిగినప్పుడు ఒకే కుటుంబానికి సంబంధంచిన ఓట్లు వేరే వేరే పోలింగ్ స్టేషన్లలో వస్తు ఉంటాయ్. వాటి వల్ల పోలింగ్ స్టేషన్ ల దగ్గరికి తిరగ లేక ఎన్నికలు జరిగే రోజు నానా అవస్థలు పడుతు ఉంటారు. ఒక కుటుంబానికీ సంబందించిన చిన ఓట్లు అన్నీ ఒకే పోలింగ్ స్టేషన్ లో ఉంటే ఓటర్లకు సౌకర్యంగా ఉంటుండి. పోలింగ్ లక్ష్యం కూడ నెరవెరుతుంధని ప్రజలు బావిస్తున్నారు. ఈ విషయం పై అధికారులు చోరవ తీసుకుని ఓటర్ల అభ్యంతరల గురించి మోధట కింద స్థాయి అధికారులకు అవగాహన కల్పిస్తే ప్రతిసారి జరిగే తప్పు తిరిగి ఉత్పన్నం కాకుండా ఉంటుంధి.ఇప్పటికే మున్సిపల్ ఎన్నికలాలో పోటీ చేయడానికి అన్ని పార్టీలలో ఆశావాహు వారి స్థాయిల లో దగ్గట్టు గా 'ప్రయత్నాలు' అటూ పార్టీల పెద్దలను ఇటు ఓటర్లను ప్రసన్నం చేసుకునే పనిలో పడ్డారు. ఓటర్ల తుధీ జాబిత వచ్చి వార్డులో రిజర్వేషన్ కరారయ్యే నాటికి ఎవరీ ప్రయాత్నాలు ఎంత మెరకు పనిచేస్థయో ఎవరెవారు ఎఎ వార్డ్ లలోనుండి ఎవరెవరు పోటి చేస్తారో తెలుస్తుంది.

# రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని

-విద్యార్థి దశలోనే రోడ్డు భద్రతపై అవగాహన కలిగి ఉండాలని
-వెల్దుర్తి ఎస్ఐ రాజు సూచించారు



వెల్దుర్తిమండల ప్రతినిధి,జనవరి 07 (తెలంగాణ పత్రిక):

రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని వెల్దుర్తి ఎస్సై రాజు సూచించారు. మండల పరిధిలోని కుక్కునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రోడ్డు భద్రత మహోత్సవాల సందర్భంగా బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. గంజాయి, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థి దశలోనే రోడ్డు భద్రతపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వెల్దుర్తి మండల విద్యాధికారి సీతారాం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# అమ్మకు అక్షరమాలపై అవగాహన

హుజురాబాద్ జనవరి 07 (తెలంగాణ పత్రిక)



అమ్మకు అక్షరమాల పై ఆర్పీలకు, ఓబీలకు జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని పాత మున్సిపల్ కార్యాలయంలో మెప్మా ఆధ్వర్యంలో బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, మెప్మా టిఎంసి మల్లీశ్వరి సిఆర్పిలు అరుణ, శోభరాణిలతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణాల్లో అక్షరాస్యత పెంచడానికి రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించట్లు వారు తెలిపారు. ప్రతి ఒక్కరికి ఏ విధంగా చదివించాలి అనే అంశంపై ప్రతి ఒక్కరికి విశదీకరంగా వివరించారు. జ్ఞానం, వివేకం తెలుసుకోవాలని, నవసమాజ స్థాపనకు భాగస్వామ్యం కావాలని వారు అన్నారు. మహిళలు చదువుకుంటేనే ప్రతి ఇల్లు చదువుకుంటుందన్నారు. అక్షరాస్యత, ప్రాథమిక విద్య ప్రతి వ్యక్తి జీవితంలో అత్యనత కీలకమైనవి, ఇవి ఉంటేనే నేటి ఆధునిక సమాజంలో మనిషి మనుగడ సుఖంగా సాగుతుందన్నారు. వివిధ కారణాల వల్ల 15 సంవత్సరాలు, ఆ పైబడిన చదువుకొని వయోజనులందరూ ఈ కార్యక్రమం ద్వారా అక్షరాస్యతతో పాటు, కీలకమైన జీవన నైపుణ్యాలు నేర్చుకుంటారన్నారు. చదువు నేర్చుకున్న వారికి సర్టిఫికెట్ ఇవ్వబడుతుందన్నారు. తద్వారా పై చదువుకు కొనసాగించవచ్చన్నారు. వయస్సు దాటిపోయింది ఇప్పుడు చదువు వస్తుందా...? ఇప్పుడు అవసరమా ..? అనుకొనే వయోజనులలో ఏ వయసులోనైనా చదువు వస్తుందన్నారు. ఇది మనమే వారికి చెప్పే విధానంలోనే ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సి.ఎల్.అర్పిలు జ్యోతి, మంజుల, అర్పిలు, ఓబీలు పలువురు పాల్గొన్నారు.

# ప్రైవేట్ వెంచర్ నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలి - డిపిఓ యాదయ్య

నార్సింగి జనవరి 7 తెలంగాణ పత్రిక



మెదక్ జిల్లా నార్సింగి మండలంలోని శంకాపూర్ గ్రామంలో రైతులకు సరైన దారి ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్న వెంచర్ నిర్వాహకుల పై వెంటనే చర్యలు తీసుకోవాలని డీపీఓ యాదయ్య సంబంధిత అధికారులను ఆదేశించారు.ఇటీవల రైతులు తమ వ్యవసాయ భూములకు పోనివ్వకుండా శ్రీకర హౌసింగ్ ప్రాజెక్ట్ లిమిటెడ్ ఏర్పాటు చేసిన వెంచర్ లో అడ్డుగోడలు గేటు ఏర్పాటు చేశారని తమకు తగిన న్యాయం చేయాలని డీపీఓ కు వినతి పత్రం అందజేశారు.సమస్య పరిష్కారం కాకపోవడం తో రైతులు రోడ్డు పై బైఠాయించి నిరసన తెలిపారు.స్థానిక తహసీల్దార్ గ్రేస్ బాయి,ఎస్ఐ బీమరి సృజన వెంచర్ నిర్వాహకులతో మాట్లాడి రైతులకు ఇబ్బందులు కలగకుండా గేటు తాళం చెవులు రైతులకు అందజేసి సమస్యను తాత్కాలికంగా పరిష్కరించారు.ఇది జరిగి వారం దాటినా రైతులకు శాశ్వత పరిష్కారం లభించక పోవడంతో స్థానిక విలేఖరులు డీపీఓ యాదయ్యను జిల్లా కేంద్రంలోని కార్యాలయంలో సంప్రదించి సమస్య గురించి ప్రశ్నించారు.వెంచర్ కు సంబంధించిన పత్రాలను పరిశీలించిన డీపీఓ ఆ వెంచర్ పై డీటీసీపీఓ జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం ఓపెన్ వెంచర్ గా అనుమతులు పొందారని దానికి విరుద్ధంగా అడ్డుగోడలు గేటు అక్రమంగా ఏర్పాటు చేశారని వాటిని వెంటనే తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని డీ.ఎల్.పీ.ఓ యాదయ్య,నార్సింగి మండల ఎంపీడీఓ ప్రీతీ రెడ్డి, శంకాపూర్ పంచాయతీ కార్యదర్శి మౌనిక లకు ఆదేశించారు.డీపీఓ ఆదేశాలపై అధికారులు వెంటనే స్పందించి అనుమతులకు విరుద్ధంగా ఏర్పాటు చేసిన గోడలు గేటు రెండు రోజులలో తొలగించించాలని లేకపోతే పంచాయతీ రాజ్ చట్టం 2018 ప్రకారం చర్యలు తీసుకుంటామని నోటీసును వెంచర్ గేటు పై అంటించారు. మండలంలో ఏమైనా సరైన అనుమతులు లేకుండా వెంచర్లు నిర్వహించినా పంచాయతీ కు సంబంధించిన సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకుని రావాలని పరిష్కారానికి తగిన చర్యలు తీసుంటానని డీపీఓ యాదయ్య అన్నారు.

# నాయి బ్రాహ్మణ జిల్లా ప్రధాన కార్యదర్శికి ఘన సన్మానం

కోటగిరి పోతంగల్ మండల అధ్యక్షుల వారి ఆధ్వర్యంలో....

కోటగిరి తెలంగాణ పత్రిక జనవరి 7.



కోటగిరి మండల కేంద్రంలోని పోచారం కాలనీలో నాయి బ్రాహ్మణ భవన ఆవరణలో పోతంగల్ కోటగిరి మండలాల నాయి బ్రాహ్మణ కమిటీ సభ్యులు నాయకులు జిల్లా నాయి బ్రాహ్మణ ప్రధాన కార్యదర్శి చంపేవార్ దయానంద్ నియమించడం జరిగింది ఆయన సేవలను గుర్తించి జిల్లా నాయి బ్రాహ్మణ సంఘంలో ప్రధాన కార్యదర్శిగా నియమించినందుకు కోటగిరి ఉమ్మడి మండలాల నాయి బ్రాహ్మణ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వారి ఆధ్వర్యంలో చంపేవార్ దయానంద్ ను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎంపికైన సందర్భంగా దయానంద్ మాట్లాడుతూ.... జిల్లాలోని 33 మండలాల అధ్యక్షులకు ప్రధాన కార్యదర్శులకు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్నికకు మద్దతు పలికిన వారందరికీ పేరుపేరునా శుభాకాంక్షలు తెలుపుతూ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా ప్రధాన కార్యదర్శిగా 33 మండలాల వారు నియమించడం పట్ల ఆనందంగా ఉందన్నారు. నా సేవలను గుర్తించి జిల్లా ప్రధాన కార్యదర్శి నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నానన్నారు. గత 22 సంవత్సరాలుగా కోటగిరి ఉమ్మడి మండలాల నాయి బ్రాహ్మణ అధ్యక్షులుగా నియమితులై కులానికి ఎన్నో సేవలు చేశానని ఆయన సభలో పేర్కొన్నారు. ఏ సమస్య వచ్చిన ముందుండి మండలాల నాయి బ్రాహ్మణ సంఘ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులకు తెలుసుకొని సమస్యలను పరిష్కరిస్తూ ముందుకు అడుగు వేస్తానని అన్నారు. నాయి బ్రాహ్మణ కమిటీ సభ్యులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరిస్తానని కృషి చేస్తానని అన్నారు. అనంతరం ఎత్తోండ గ్రామపంచాయతీలో నూతనంగా ఎన్నుకోబడిన ఏడవ వార్డు సభ్యుడు శ్రీనివాస్ ను ఉమ్మడి మండలాల నాయకులు నాయి బ్రాహ్మణ సంఘ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అందరూ కలిసి ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయనకు శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విఠల్ హనుమాన్లు విశ్వనాథం కామయ్య శంకర్ ఎత్తోండ నాగేష్ కొత్తపల్లి సంజీవ్ కుమార్ కోటగిరి పోతంగల్ మండలాలలోని మండల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు ఆయ గ్రామాల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవం ఏర్పట్లకు రంగ సిద్ధం

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక జనవరి 7

77 వ గణతంత్ర దినోత్సవ సెంట్రల్ ఫంక్షన్ వేడుకల లో నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ కొరకు వివిధ పాఠశాలల పిఈటి లతో పర్సనల్ డిపార్ట్మెంట్ అధికారుల సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. సింగరేణి కార్పొరేట్ ఆధ్వర్యం లో కొత్తగూడెం ప్రకాశం స్టేడియం నందు జనవరి 26 న నిర్వహించే 77 వ గణతంత్ర దినోత్సవ సెంట్రల్ ఫంక్షన్ వేడుకల లో ప్రదర్శించే సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ పై కొత్తగూడెం నందు గల వివిధ పాఠశాలల కళాశాలల నుండి వచ్చిన పిఈటి లతో డిజిఎం(పర్సనల్) లు బి.శివకేశవ రావు, ముకుంద సత్యనారాయణ పర్సనల్ డిపార్ట్మెంట్ అధికారులు బుధవారమున సింగరేణి ప్రధాన కార్యాలయము నందు సమీక్షించారు.ఈ సంధర్భముగా వారు పాఠశాలల కళాశాలల నుండి వచ్చిన పిఈటి లతో 77 వ గణతంత్ర దినోత్సవ సెంట్రల్ వేడుకల లో ప్రదర్శించే సాంస్కృతిక కార్యక్రమాల గురించి ఎవరెవరు ఏమేమి సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శిస్తారో, ఎంత మంది విద్యార్థులు పాల్గొంటారో వివరముగా అడిగి తెలుసుకున్నారు. ఈ యొక్క వేడుకలలో మన సంప్రదాయాలు ఉట్టి పడేలా ప్రదర్శించి కార్యక్రమాన్ని విజయవంతం చేయటం లో సహాయ పడాలని అన్నారు. ఈ కార్యక్రమములో బి.శివకేశవ రావు, ముకుంద సత్యనారాయణ, డివై.పిఎం కే.శివకుమార్, సీనియర్ పిఓ ఎం.శ్రీనివాస్ కమ్యూనికేషన్ ఆఫీసర్ ఎన్.సుజ్ఞాన్, వెల్ఫేర్ పిఏ వర ప్రసాద్, బిఎస్‌జి కొ ఆర్డినేటర్ పి.సాయి నిరంజన్, సీనియర్ రోవర్ స్కౌట్ లీడర్లు వి.వెంకట స్వామి, ఎల్.గోపాల కృష్ణయ్య పాఠశాలల కళాశాలల నుండి వచ్చిన పిఈటి లు పాల్గొన్నారు.



# కర్ల రాజేష్ సంతాప సభను విజయవంతం చేయండి





- ఎం ఎస్ పి రాష్ట్ర నాయకులు వడ్డేపల్లి కోటేష్ మాదిగ.

చిలుకూరు జనవరి 07: ( తెలంగాణ పత్రిక )

ఈనెల 10న కోదాడలో జరిగే కర్ల రాజేష్ సంతాప సభను విజయవంతం చేయాలంటూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మ శ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు వడ్డేపల్లి కోటేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ చిలుకూరు మండల అధ్యక్షులు మల్లేపంగు సూరిబాబు మాదిగలు చిలుకూరు మండలంలోని గ్రామ గ్రామాన తిరుగుతూ బుధవారం కొండాపురం, మాధవ గూడెం, జన సమీకరణ చేస్తూ చైతన్య సమావేశంలో నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి రాష్ట్ర నాయకులు వడ్డేపల్లి కోటేష్ మాదిగ మాట్లాడుతూ. రాజేష్ మృతికి కారణమైన మొదటి ముద్దాయి చిలుకూరు ఎస్సై సురేష్ రెడ్డిని అధికారికంగా సస్పెండ్ చేసి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు మరియు హత్యా నేరం కింద కేసు నమోదు చేసి వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేస్తూ, అలాగే రాజేష్ కుటుంబానికి న్యాయం జరిగేంతవరకు ఈ ఉద్యమం ఉధృత కొనసాగుతుందని అలాగే కోదాడ లో జనవరి 10వ తేదీన బాలుర హైస్కూల్లో జరిగే కర్ల రాజేష్ సంతాప సభకు వేలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్ పి జిల్లా నాయకులు మేరిగా రామారావు, ఎమ్మార్పీఎస్ మండల అధికార ప్రతినిధి గద్దల వీరబాబు, ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు మేరీగా వీరబాబు, చిలక నాగరాజు, మాదాసు నాగరాజు, పెడమర్తి విజయ్, పిడమర్తి సావిత్రమ్మ, మాతంగి తిరుపమ్మ, నేరుగా సీతమ్మ, గద్దల సైదమ్మ, బచ్చల లింగమ్మ, మీరు రేణుక, మేరుగా అన సూర్య, పేర్ల విజయ్, ప్రమీల, పిచ్చమ్మ, నక్క లక్ష్మి, నేరుగా గురువమ్మ, కలకొండ మైసమ్మ, నేరుగా పిచ్చయ్య, చిలక గోపి, మేరుగా వినయ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# తిరుమలాయపాలెం గ్రామంలో శ్రమదానం చేసిన ఎన్ఎస్ఎస్ వింటర్ స్పెషల్ క్యాంప్ వాలంటీర్లు:







తెలంగాణ పత్రిక జనవరి 7 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో

ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల ఖమ్మం, శీతాకాల శిబిర విద్యార్థులు ఆరవ రోజు కార్యక్రమంలో భాగంగా తిరుమలాయపాలెం గ్రామ శాఖ గ్రంథాలయం మరియు రామాలయంలో శ్రమదానం చేసి పిచ్చి మొక్కలను తీసివేసి పరిసరాలను పరిశుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో లైబ్రరియన్ కె. రేణుక, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు, విద్యార్థులు పాల్గొన్నారు. గ్రంథాలయంలోని కొన్ని పుస్తకాలను ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు చదివి కొత్త విషయాలను తెలుసుకున్నారు. మధ్యాహ్నం భోజనం తర్వాత డాక్టర్ రామిశెట్టి ప్రవీణ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ ఫిజిక్స్, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, ఖమ్మం డ్రగ్స్ రహిత సమాజంపై ఉపన్యసించారు. విద్యార్థులు డ్రగ్స్ బారిన పడి జీవితాన్ని, చదువును నాశనం చేసుకోవద్దని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీమతి శ్యామలాదేవి ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ యూనిట్ వన్ , శ్రీ రామ కుమారస్వామి, శ్రీమతి విజయ కుమారి జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు మరియు అధ్యాపకులు పాల్గొన్నారు

# బాధిత కార్యకర్తను పరామర్శించిన నాయకులు



కామారెడ్డి ,జనవరి 7, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలం యాచారం గ్రామానికి చెందిన టిఆర్ఎస్ సీనియర్ నాయకుడు లచ్చిరాం నాయక్ భారీ అనారోగ్యానికి గురైన విషయం తెలుసుకొని ఆ కుటుంబాన్ని మాజీ జెడ్పిటిసి పడిగేల రాజేశ్వరరావు టిఆర్ఎస్ నాయకులు పరామర్శించారు గత కొంతకాలంగా తీవ్ర అనారోగ్యానికి గురైన హైదరాబాదులో వైద్య శిక్షలు చేయించుకొని ఇంటికి తిరిగి రావడంతో బుధవారం ఆయన ఇంటికి వెళ్లి మాజీ జెడ్పిటిసి పడిగేల రాజేశ్వరరావు తో పాటు సీనియర్ నాయకులు విజయ పాల ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షుడుదొడ్ల రవి మాజీ డిసిఎంఎస్ డైరెక్టర్ మంగ్యా నాయక్ మైనార్టీ జిల్లా నాయకుడు దస్తగిరి మాజీం ఎంపీటీసీ మంగ్యా నాయక్ ఉత్తనూర్ పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ పబ్బ సంజీవ్ వెంకట్రావు రమేష్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# కబ్జాకు గురైన ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్థలాన్ని కాపాడాలి

-మంత్రి బండి సంజయ్‌కు వినతి పత్రం అందజేసిన టంగుటూరి రాజకుమార్
-సానుకూలంగా స్పందించిన మంత్రి

హుజురాబాద్ జనవరి 07 (తెలంగాణ పత్రిక)

జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన విలువైన స్థలం కొంతమంది అక్రమ కబ్జాదారుల చేతుల్లోకి వెళ్లిందని, ఆ స్థలాన్ని తిరిగి కళాశాలకు చెందే విధంగా తక్షణమే చర్యలు తీసుకోవాలని కళాశాల పూర్వ విద్యార్థి, ప్రభుత్వ డిగ్రీ కళాశాల సీపీడీసీ సభ్యుడు టంగుటూరి రాజకుమార్ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ను కోరారు.బుధవారం జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో మంత్రి బండి సంజయ్ కుమార్‌కు ఆయన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాజకుమార్ మాట్లాడుతూ, 1997 నుంచి కళాశాల భూకబ్జాపై నిరంతరం పోరాటాలు చేస్తున్నామని, 200102లో తెలంగాణ సాధన విద్యార్థి సేన వ్యవస్థాపక అధ్యక్షుడిగా 30 రోజుల రిలే నిరాహార దీక్షలు, మూడు రోజుల ఆమరణ నిరాహార దీక్షలు చేపట్టినట్లు తెలిపారు. 2002 మార్చి 19న అలంపూర్ ఎమ్మెల్యే రావుల రవీంద్రనాథ్ రెడ్డి ఈ అంశాన్ని అసెంబ్లీలో ప్రస్తావించగా, అప్పటి ప్రతిపక్ష నాయకుడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి చర్చకు పట్టుబట్టారని గుర్తు చేశారు. దాంతో అప్పటి జిల్లా కలెక్టర్ సుమిత ధాబా ఆదేశాలతో డీఆర్వో అజీమ్‌ను ప్రత్యేక విచారణ అధికారిగా నియమించి, కళాశాల స్థలం కబ్జా అయినది నిజమేనని నివేదిక రూపొందించి రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించారని వివరించారు.కళాశాల స్థలంలో 24 అక్రమ ఇండ్లు నిర్మించారని, దీనిపై ల్యాండ్ అండ్ రెవెన్యూ అథారిటీ కమిషనర్ 2023 నవంబర్ 7న జీఓ నెం.1115 జారీ చేసినప్పటికీ, ఇప్పటివరకు అమలు జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పైగా 16 ప్లాట్లు మరింతగా అన్యాక్రాంతం కావడం, అక్రమ గృహాలకు ప్రభుత్వం నిర్ణయించిన రేట్లు చెల్లించకపోవడం, రాత్రికి రాత్రే రోడ్లు నిర్మించడం వంటి అక్రమాలపై తక్షణ విచారణ జరిపించాలని కోరారు.అలాగే, రూ.6 కోట్ల 50 లక్షలతో సింథటిక్ ట్రాక్ నిర్మాణానికి మంజూరు చేసినందుకు పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని, ఆ ట్రాక్‌ను కళాశాల పరిధిలోకి తీసుకువచ్చే విధంగా అనుమతులు ఇప్పించాలని మంత్రి బండి సంజయ్‌ను కోరారు.దీనికి స్పందించిన మంత్రి బండి సంజయ్ కుమార్, తాను మొదటి నుంచి కబ్జాలకు వ్యతిరేకమని, ప్రభుత్వ భూములను అక్రమంగా ఆక్రమిస్తే ఎట్టి పరిస్థితుల్లోనూ ఊరుకునేది లేదని స్పష్టం చేశారు. ఈ అంశంపై తప్పకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఏ.బూసి శ్రీనివాస్, బీసీ విద్యార్థి విభాగం హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆవుల తిరుపతి, బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షుడు ముద్రగడ నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# సీఎం సహాయ నిధి చెక్కును లబ్ది దార్లలకు అందజేసిన పిసిసి సెక్రెటరీ



కామారెడ్డి, జనవరి 7, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా కేంద్రంలో గడ్డం చంద్రశేఖర్ రెడ్డి నివాసంలో బిక్నూర్ మండలం పెద్దమల్లారెడ్డి గ్రామానికి చెందిన భూపతి సత్తయ్య కుటుంబానికి టీపీసీసీ స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి 60,000 వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి కింద చెక్కును ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో, పిడుగు మమత సాయిబాబా,బండారి శ్రీకాంత్,శ్రీకాంత్, లో పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత నిబంధనలు పాటించండి, క్షేమంగా ఇంటికి చేరండి

- ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఉమార్

కోదాడ : జనవరి 07(తెలంగాణ పత్రిక)

రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత అని కోదాడ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఉమార్ అన్నారు. రోడ్డు భద్రత మాసోత్సవంలో భాగంగా బుధవారం కోదాడ పట్టణంలోని లారీ అసోసియేషన్ కార్యాలయంలో డ్రైవర్లు, యజమానులకు మరియు తేజ పాఠశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను తూచా తప్పక పాటించాలని, చిన్నపాటి నిర్లక్ష్యం నిండు ప్రాణాలను బలి తీసుకుంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల చట్టాలకు అనుగుణంగా ట్రాఫిక్ నియమ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. ఈ సందర్భంగా పలు రకాల చట్టాలను వివరించారు. మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ షేక్ జిలాని మాట్లాడుతూ. డ్రైవర్లు అతివేగాన్ని నియంత్రించుకోవాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని సూచించారు. లారీ యజమానులు తమ వాహనాల ఫిట్నెస్ విషయంలో రాజీ పడకూడదని తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ చిత్తలూరి సత్యనారాయణ, బార్ సోసియేషన్ అధ్యక్షులు చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, ఉపాధ్యక్షులు ఉయ్యాల నరసయ్య, కోదాడ అసోసియేషన్ అధ్యక్షులు తునాం కృష్ణ, సెక్రటరీ యలమందల నరసయ్య, జిల్లా గౌరవ అధ్యక్షులు పైడిమర్రి వెంకటనారాయణ, ఆవుల రామారావు, ట్రాఫిక్ ఎస్ఐ అంజిరెడ్డి,లారీ అసోసియేషన్ జానీ, సమ వెంకటరెడ్డి, పెద్ది చంద్రమౌళి, గుండపునేని నాగేశ్వరరావు, విలాస కవి నరసరాజు, పెద్ది అంజయ్య పాఠశాల యాజమాన్యం సంతోష్ కుమార్, జానకి రాములు, సోమ నాయక్ డ్రైవర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# సైన్స్ పేర్లు ఆకర్షించిన రోడ్డు భద్రత పై ఏర్పాటు చేసిన స్టాల్

కామారెడ్డి,జనవరి 7,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



రాష్ట్ర స్థాయి సైన్స్ ఫెయిర్ కార్యక్రమం విద్యానికేతన్ పాఠశాలలో ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో పలు వినూత్న సైన్స్ ప్రాజెక్టులు ప్రదర్శించగా, వాటిలో రహదారి భద్రతపై రూపొందించిన ప్రాజెక్టులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.జిల్లా రవాణా శాఖతో పాటు ఎస్ పి ఆర్ స్కూల్స్కూల్ విద్యార్థుల సహకారంతో ఏర్పాటు చేసిన రహదారి భద్రత స్టాల్‌ను సందర్శకులు మరియు ముఖ్య అతిథులు ఆసక్తిగా పరిశీలించి అభినందించారు. రహదారి ప్రమాదాలను నివారించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, రహదారి నిబంధనల ప్రాధాన్యతను విద్యార్థులు తమ ప్రాజెక్టుల ద్వారా స్పష్టంగా వివరించారు.ఈ సందర్భంగా జిల్లా రవాణా అధికారి మాట్లాడుతూ, ఇలాంటి రాష్ట్ర స్థాయి సైన్స్ ఫెయిర్‌లను విద్యార్థులు అధిక సంఖ్యలో సందర్శించి తమ విజ్ఞానాన్ని విస్తరించుకోవాలని, ముఖ్యంగా రహదారి భద్రతపై అవగాహన పెంచుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# నందమూరి తారక రామారావు నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ.

మునగాల ; జనవరి 07(తెలంగాణ పత్రిక)



ఎన్టీఆర్ ఫ్యాన్స్ అసోసియేషన్ కోదాడ డివిజన్ అధ్యక్షులు ఏపూరి సత్యరాజు మాదిగ,ఆధ్వర్యంలో సినీ నటుడు నందమూరి తారక రామారావు నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కోదాడ నియోజకవర్గ టిడిపి పార్టీ మాజీ నియోజకవర్గ ఇన్చార్జి ఓరుగంటి ప్రభాకర్,మునగాల మండలం సామాజిక సేవకర్త నరసింహాపురం గ్రామ సర్పంచ్ డా.వేమూరి సత్యనారాయణ లు పాల్గొని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ముందు ముందు జూనియర్ ఎన్టీ రామారావు ఫ్యాన్స్ ఆధ్వర్యంలో వివిధ సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించాలని.అలాగే భవిష్యత్తులో మీరు చేసే కార్యక్రమాలకు మేము అండగా ఉంటామని. యువత సామాజిక సేవ దృక్పథంతో ముందుకు వెళ్లాలని. అభిమాన నటుడి పేరుమీద వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించి మిగిలిన వారికి ఆదర్శంగా నిలవాలని కోరుతూ అన్నారు. తదుపరి ఇటీవల నూతనంగా సర్పంచ్ గా ఎన్నికైన వేమూరి సత్యనారాయణ ను ఎన్టీఆర్ ఫ్యాన్స్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కోదాడ టౌన్ మాజీ అధ్యక్షులు జనపనేని కృష్ణారావు,కోదాడ పట్టణ టిడిపి పార్టీ మాజీ ఉపాధ్యక్షులు గవాని శ్రీనివాసరావు, మరియు కోదాడ మండల ఎన్టీఆర్ ఫ్యాన్స్ అధ్యక్షులు బండ్ల దాసు, మునగాల మండల అధ్యక్షులు మెడిసిన్ మెట్ల నవీన్, కోదాడ మండలం ఉపాధ్యక్షులు జవ్వాజి ప్రవీణ్ చౌదరి,రంగారావు,నాగుల్ మీరా, ఎస్.కె జానీ పాషా,పి.గోపి,అశోక్,శివ, నవీన్,అరవింద్,నరేష్,గోపి,ఎస్.కె ఖాజా,లోకేష్ తదితరులు అభిమాన యువకులు పెద్దలు పాల్గొన్నారు.

# రామారెడ్డి లో భారత కమ్యూనిస్టు పార్టీ జెండా ఆవిష్కరణ

కామారెడ్డి ,జనవరి 7, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండలం కేంద్రంలో సిపిఐ పార్టీ 100 సంవత్సరాల శతజయంతి ఉత్సవాల సందర్భంగా నాయకులు పార్టీ జెండాను బుధవారం ఎగరవేశారు.100 సంవత్సరాల శతజయించి ఉత్సవాల సందర్భంగా రామారెడ్డి మండలం కేంద్రంలో జండావిష్కరణ. సిపిఐ రామారెడ్డి కార్యదర్శి హైదర్. అనంతరం ఈ ఆవిష్కరణకు ముఖ్యఅతిథిగాసిపిఐ కామారెడ్డి జిల్లా కార్యదర్శి ఎల్. దశరథ్ మాట్లాడుతూ వంద సంవత్సరాల సందర్భంగా చలో ఖమ్మం18 తేదీ జనవరి.2026 రోజున.5. లక్షలాది మందితో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు ఆయన అన్నారు కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని ఆయన అన్నారు ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు నిత్యవసర ధరలు బ్యాంకింగ్ ఎల్ఐసి ఇతర ప్రభుత్వ రంగాలను రైతు చట్టాలను అంబానా ఆదాని కార్పోరేట్ శక్తులకు అప్పజెప్పడం జరుగుతుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ కామారెడ్డి జిల్లా కార్యదర్శి. ఎల్ దశరథ్ సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పి బాలరాజు జిల్లా




నాయకులు దేవయ్య ఈశ్వర్ హైదర్ లక్ష్మి శుక్రు బాయ్ రాజా మమ్మద్. షేక్ మదర్షార్షత్ నర్సింలు. బడే మియా నరసింహుల శంకర్ రాజమణి ఈ కార్యక్రమంలో 60 మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

# 'నిప్పుల' కుంపటి పరిశ్రమలొద్దు.. ప్రాణాలు ముద్దు!





-- ప్రజాభిప్రాయ సేకరణలో వెల్లువెత్తిన జనాగ్రహం

-అధికారులపై నిప్పులు చెరిగిన వక్తలు..నేతలకు హెచ్చరికలు

-దాదాపు 200 మంది పోలీసులతో భారీ బందోబస్తు

-కంపెనీలు వద్దురా వ్యవసాయం ముద్దుల

-పచ్చని పంట పొలాలు కావాలి, గొడ్డు,గోదా మనకు ముద్దు

-ప్రాణాలైనా అర్పిస్తాం ఇక్కడ మాత్రం ఫార్మా కంపెనీలు వద్దు

భిక్కనూరు, జనవరి 07(తెలంగాణ పత్రిక మండలప్రతినిధి )

భిక్కనూరు మండల కేంద్రంతో పాటు చుట్టుపక్కల వివిధ గ్రామల ప్రజలు, రైతులు యువకులు పెద్ద సంఖ్యలో బుధవారం రోజున కొత్తగా ఫ్యూజన్ హెల్త్ కేర్ ఫార్మా కంపెనీ పేరుతో కొత్త కంపెనీ ఏర్పాటు చేసేందుకు నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణలో, అఖిలపక్ష ఆధ్వర్యంలో రాజకీయ నాయకులు, రైతులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని కొత్తగా ఫార్మా కంపెనీలు ఒకే వద్ద వద్దంటూ ముక్తకంఠంతో వ్యతిరేకించిన వైనం ఉద్రిక్తతకు వేదికైంది. ప్రతిపాదిత పరిశ్రమల స్థాపనపై ఏర్పాటు చేసిన ప్రజాభిప్రాయ సేకరణ సభ రణరంగాన్ని తలపించింది. మండల ప్రజలు ముక్తకంఠంతో పరిశ్రమల ఏర్పాటును వ్యతిరేకించారు. "మా ఊరులో పరిశ్రమ వద్దు.. మా భూములు పరిశ్రమల కోసం వద్దు.. కాలుష్యం చిమ్మే విషపు కౌగిలి అస్సలే వద్దు" అంటూ ఆందోళనకారులు చేసిన నినాదాలతో సభా ప్రాంగణం హోరెత్తిపోయింది, ఎం ఎస్ ఎన్ కంపెనీ మూసివేయాలని 125 రోజులు దీక్ష చేస్తే పట్టించుకున్న పాపాన లేని మీరు, మళ్లీ కొత్త కంపెనీ ఏర్పాటు కోసం ప్రజాభిప్రాయ సేకరణ ఏర్పాటు చేస్తారా అంటూ మండిపడ్డారు, అంతే కాకుండా అడిషన్ కలెక్టర్ గారిని, పొల్యూషన్ నియంత్రణ అధికారులను రైతులు పలు ప్రశ్నలు వేస్తూ, మా బాధలు మీకు తెలువది మేము తాగుతున్న నీళ్లు ఇప్పుడు మీకు ఇస్తాము మీరు తాగాలి, మేము పీల్చే గాలి మీరు పిలవాలి అప్పుడు తెలుస్తుంది మా బాధలు మా బతుకులు అని ఆవేదన చెందారు, అంతటితో ఆగకుండా మాజీ సర్పంచ్ మాట్లాడుతు రైతుల వద్ద నుండి భూములను తక్కువ ధరకు భూములను కొనుగోలు చేసి, కంపెనీ యజమానులకు కోట్ల రూపాయలతో అమ్ముకుంటు ఇక్కడ కంపెనీ ఏర్పాటుకు సహకరిస్తూ ప్రజల ప్రాణాలతో ఆటలాడుతున్న మీరు ఏ ముఖంతో ప్రజల ముందుకు వస్తున్నారు అని అన్నారు, మండలంలో ముఖ్యమైన నాయకులు ఇద్దరు ముఖ్యమైన పదవిలో ఉంటూ ప్రజలను పట్టించుకోని పాపాన లేరు,వారే ఇంద్రుడు,చంద్రుడు అని ఎద్దేవా చేశారు, ఈ మాటలు విన్న రైతులు యువకులు పెద్ద సంఖ్యలో ఫార్మా హటావోబిభిక్కనూర్ బచావో అంటు నినాదాలు చేశారు.లి పోలీసు వలయంలో ప్రజాభిప్రాయ సేకరణ ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వస్తుందన్న ముందస్తు సమాచారంతో యంత్రాంగం భారీ ఏర్పాట్లు చేసింది. దాదాపు 200 మంది పోలీసులతో సభా ప్రాంగణం చుట్టూ కట్టుదిట్టమైన బందోబస్తు నిర్వహించారు. పోలీసుల పహారా మధ్య ప్రజాభిప్రాయ సేకరణ జరపడంపై స్థానికులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలిపే హక్కును కాలరాస్తున్నారని మండిపడ్డారు. ప్రాంగణం అంత ఒక జైలులో ఉన్నట్లు ఉంది అని ప్రజలు వాపోయారు.

**అధికారుల తీరుపై ఆగ్రహం**

సమావేశం ప్రారంభం కాగానే అధికారుల వివరణలను విన్న వక్తలు వారిపై నిప్పులు చెరిగారు. "ఏసీ గదుల్లో కూర్చుని మ్యాపులు గీస్తే సరిపోదు.. క్షేత్రస్థాయిలో రైతుల గోడు వినండి" అంటూ గర్జించారు. పర్యావరణ అనుమతుల పేరుతో నాటకాలు ఆడుతున్నారని, కాలుష్యం వల్ల రాబోయే తరాల ఆరోగ్యం బుగ్గిపాలవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. కాలుష్యంపై పోరాటం చేయడానికి ఎంత దూరమైనా వెళతామని, అవసరమైతే ప్రాణత్యాగానికైనా వెనకాడబోమని వక్తలు స్పష్టం చేశారు.

**-నేతలకు 'వెన్నుపోటు' సెగ**

ఈ సందర్భంగా ప్రజాప్రతినిధుల తీరుపై ప్రజలు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పరిశ్రమల యాజమాన్యాల వద్ద లంచాలు తీసుకుని ప్రజల నోట్లో మట్టి కొడుతున్నారని ఆరోపించారు. అక్కడ కొంతమంది నాయకులను ఉద్దేశించి మాట్లాడుతూ.. "ఓట్ల కోసం వచ్చినప్పుడు కాళ్లు మొక్కి, గెలిచాక పరిశ్రమల పేరుతో మా వెన్నుపోటు పొడుస్తారా?" అని నిలదీశారు. ప్రజల పక్షాన నిలబడని నాయకులను గ్రామాల్లోకి రానివ్వబోమని, వారికి తగిన బుద్ధి చెబుతామని వేదికపై నుండే హెచ్చరికలు జారీ చేశారు.

**తీర్మానం అదే..**

ఎంతమంది అధికారులు నచ్చజెప్పినా, ఎంతటి పోలీస్ బందోబస్తు ఉన్నా ప్రజలు మాత్రం తమ పట్టు వీడలేదు. తమ మండలంలో పరిశ్రమలు వద్దే వద్దని తెగేసి చెప్పారు. ప్రజల ఏకగ్రీవ వ్యతిరేకత మధ్య ప్రజాభిప్రాయ సేకరణ ఉద్రిక్తంగా ముగిసింది, ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ విక్టర్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు, ఇద్దరు ఏఎస్పీలు, డీఎస్పీలు, జిల్లాకు చెందిన ఏడుగురు సిఐ,ల ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు, ఆమె వెంట భిక్కనూరు సిఐ సంపత్ కుమార్, ఎస్సై ఆంజనేయులు ఉన్నారు.

# సొంత గూటికి చేరిన యువనేత మద్దుల ప్రశాంత్ పటేల్

-కేంద్రమంత్రి బండి సంజయ్ ,జిల్లా అధ్యక్షుడు కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ప్రశాంత్ చేరిక..

వీణవంక ప్రతినిధి, జనవరి 7 ( తెలంగాణ పత్రిక).

లస్మక్కపల్లి యువ నాయకుడు మద్దుల ప్రశాంత్ పటేల్ సొంతగూటికి చేరారు. బుధవారం ఆయన హుజురాబాద్ లో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సమక్షంలో, పార్టీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో కాషాయ పార్టీలో చేరారు. ప్రశాంత్ కు కేంద్రమంత్రి బండి సంజయ్ స్వయంగా పార్టీలోకి ఆహ్వానించారు. కృష్ణారెడ్డి బిజెపి కండువా కప్పి యువ నాయకుడు ప్రశాంత్ ను పార్టీలోకి ఆహ్వానించారు. ప్రశాంత్ గతంలో బిజెపిలో క్రియాశీలకంగా పనిచేసిన సంగతి తెలిసిందే. కరోనా కష్టకాలంతో పాటు ఇతర సందర్భాల్లోనూ పలు సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు అండగా నిలిచిన మద్దుల ప్రశాంత్ పటేల్ బిజెపిలో చేరడంతో పలువురు సంతోషం వ్యక్తం చేశారు. బండి సంజయ్ నాయకత్వంలో క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా ముందుకు సాగుతానని, ప్రజా శ్రేయసు యే ధ్యేయంగా పనిచేస్తానని ఈ సందర్భంగా బిజెపి నాయకుడు ప్రశాంత్ వెల్లడించారు. కార్యక్రమంలో బిజెపి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, పార్టీరాష్ట్ర కౌన్సిల్ నెంబర్ పుప్పాల రఘు,వీణవంక మండల అధ్యక్షులు బత్తిని నరేష్ గౌడ్, బిజెపి జిల్లా నాయకులు చెన్నమనేని నరసింహారాజు, రామిడి ఆదిరెడ్డి, గొడుగు వినోద్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.





# ఈ నెల 9వ. తేదీన అప్రెంటిషిప్ జాబ్ మేళా

-ఐ.టి.ఐ ప్రిన్సిపల్ శ్రీనివాస్

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 07 జనవరి



మెదక్ పట్టణంలోని ప్రభుత్వ ఐ.టి.ఐ కళాశాలలో ఈ నెల 9వ. తెదిన అప్రెంటిషిప్ జాబ్ మేళా నిర్వహించనున్నట్లు ప్రభుత్వ ఐ.టి.ఐ. కళాశాల ప్రిన్సిపాల్ జి. శ్రీనివాస్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు ఈ మేళాలో మహేంద్ర అండ్ మహేంద్ర లిమిటెడ్ ఆటోమోటివ్ డివిజన్ ఇండస్ట్రియల్ అప్రెంటిషిప్ కు ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు.ఐ.టి.ఐ లో ఫిట్టర్, ఎలక్ట్రిషి యన్, డిజిల్ మెకానిక్. మోటర్ మెకానిక్, వెల్డర్ మొదలైన ట్రేడ్లలో పాసైన అభ్యర్థులు ఆసక్తిగల నిరుద్యోగులు ఉదయం 10 గంటలకు తమ ఓర్జినల్ సర్టిఫికెట్లు, ఆధార్ ధ్రువపత్రాలతో ప్రభుత్వ ఐ.టి.ఐ. కళాశాల కార్యాలయానికి హాజరు కావాలని సూచించారు. మరిన్ని వివరాల కోసం 8500464377 నెంబర్ను సంప్రదించగలరు

# మున్సిపల్ ఎన్నికల నిర్వహణ సన్నద్ధతపై వీడియో కాన్ఫరెన్స్

-వార్డువారీ ఓటర్ల తుది జాబితా ప్రచురణకు సూచనలు రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణీకుమిది





సంగారెడ్డిజనవరి 07(తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి...

మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి చేపట్టాల్సిన ముందస్తు సన్నద్ధతపై జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లతో రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణీకుమిది బుధవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, తెలంగాణ మున్సిపాలిటీ చట్టం2019లోని సవరించిన సెక్షన్ 195ఎ ప్రకారం వార్డువారీ ఓటర్ల తుది జాబితాను ఈ నెల 12 న తప్పనిసరిగా ప్రచురించాలని సూచించారు. ఈ నెల 13వ తేదీన పోలింగ్ స్టేషన్ల వివరాల ముసాయిదా జాబితాను ప్రచురించి, వాటిని 'టిపోల్'లో అప్‌లోడ్ చేయాలని ఆదేశించారు. అదేవిధంగా ఈ నెల 16న పోలింగ్ స్టేషన్ల వివరాలతో పాటు ఫోటోతో కూడిన ఓటర్ల తుది జాబితాను ఆయా వార్డులలోని పోలింగ్ స్టేషన్ల వద్ద స్పష్టంగా ప్రచురించాలని తెలిపారు. పోలింగ్ నిర్వహణలో భాగంగా అవసరమైన రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు, జోనల్ అధికారులు, ఎఫ్ఎస్టీ, ఎస్ఎస్టీ బృందాల నియామకాన్ని వెంటనే పూర్తి చేయాలని, ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా అన్ని ఏర్పాట్లను ముందస్తుగా చేపట్టాలని కమిషనర్ సూచించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య పలు అంశాలను కమిషనర్ దృష్టికి తీసుకురాగా, ఆయా విషయాలపై కమిషనర్ తగిన సూచనలు, మార్గదర్శకాలను అందించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా నుండి అదనపు కలెక్టర్ పాండు, మున్సిపల్ కమిషనర్లు, ఎన్నికల విభాగపు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# యాదవ కులస్తులు బిఆర్ఎస్ పార్టీలో చేరిక

గంభీరావుపేట తెలంగాణ పత్రిక జనవరి 7



రాజన్న సిరిసిల్ల జిల్లా గంబీరావుపేట మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య ఆధ్వర్యంలో యాదవ కులస్థులు దాదాపు 30 మంది యువకులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ నారాయణరావు, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వెంకటస్వామి గౌడ్, మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు బాలరాజు గౌడ్ ఉప సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు లక్కిరెడ్డి కమలాకర్ రెడ్డి, పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వెంకటి యాదవ్, గండ్యడపు రాజు చేరాల వెంకట స్వామిగౌడ్ హైమద్ పిట్ల శ్రీమతి లతా రెడ్డి రాజారాం ఎగదండి స్వామి బండ రమేష్ తోపాటు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# సర్పంచులు అంకితభావంతో పనిచేయాలి

-నర్సాపూర్ నియోజకవర్గ వ్యాప్తంగా 174 మంది లబ్ధిదారులకు రూ 70 లక్షల విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ
-మెదక్ జిల్లా సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షురాలుగా ఎన్నికైన సర్పంచ్ బాలయ్య గారి సంధ్యా రామకృష్ణారావును సన్మానించారు
నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి





వెల్దుర్తిమండల ప్రతినిధి,జనవరి 07 (తెలంగాణ పత్రిక):
వెల్దుర్తి మండల కేంద్రంలోని బాలాజీ ఫంక్షన్ హాల్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన సర్పంచుల ఘన సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా నర్సాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆవుల రాజిరెడ్డి హాజరై కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా మెదక్ జిల్లా సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షులుగా ఎన్నికైన మంగల్పర్తి సర్పంచ్ బాలయ్య గారి సంధ్యా రామకృష్ణారావును ప్రత్యేకంగా సన్మానించి అభినందనలు తెలిపారు. అలాగే మండలంలోని పలు గ్రామాల నుంచి కాంగ్రెస్ పార్టీ తరపున ఎన్నికైన సర్పంచులను ఘనంగా సత్కరించి, ప్రజాసేవలో మరింత నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. అనంతరం లబ్ధిదారులకు మొత్తం రూ.4,84,500 విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ, పేదల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు. గత రెండేళ్ల పాలనలో కాంగ్రెస్ పార్టీ అమలు చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు ప్రజల జీవితాల్లో గణనీయమైన మార్పులు తీసుకువచ్చాయని తెలిపారు. నర్సాపూర్ నియోజకవర్గం వ్యాప్తంగా ఇప్పటివరకు 174 మంది లబ్ధిదారులకు సుమారు రూ.70 లక్షల విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేసినట్లు ఆయన వివరించారు. ప్రజల సంక్షేమమే ధ్యేయంగా గ్రామాల సమగ్ర అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు నరేందర్ రెడ్డి వెల్దుర్తి మండల పార్టీ అధ్యక్షుడు మహేష్ రెడ్డి రాష్ట్ర ఫిషర్ మెన్ కార్యదర్శి తలారి మల్లేశం మాజీ అధ్యక్షులు నరసింహారెడ్డి వివిధ గ్రామాల సర్పంచులు ఉపసర్పంచులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# షీ టీం భరోసా అవగాహన సదస్సు

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- జనవరి 07. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-
మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డాక్టర్. శబరీష్ ఐపీఎస్ ఆదేశాల మేరకు, గూడూరు పిఎస్ పరిధిలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల, జూనియర్ కళాశాలల నందు షీ టీం భరోసా ఏ హెచ్ టి యు ఆధ్వర్యంలో, షీ టీం ఎస్ఐ సునంద ఈ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గూడూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ జి. సూర్య ప్రకాష్, సబ్ ఇన్ స్పెక్టర్ బి. గిరిధర్, షీ టీం సబ్ ఇన్ స్పెక్టర్ సునంద లు విద్యార్థినిల తో మాట్లాడుతూ.. సోషల్ మీడియా ద్వారా తెలియని వ్యక్తులతో పరిచయాలు పెంచుకోకూడదని, తద్వారా నీ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోకూడదని సూచించారు. చదువు మీద దృష్టి పెట్టాలని, చెడు ఆలోచనలకు తావివ్వకూడదని, అపరిచితుల ఫోన్ కాల్స్‌కి వ్యక్తిగత వివరాలు ఇవ్వకూడదని, వేధింపులు ఎదురైతే ధైర్యంగా ఫిర్యాదు చేయాలని, విద్యార్థినిల భద్రతే షీ టీం లక్ష్యం అని తెలిపారు. అలాగే మహిళలు ఎక్కువగా తెలిసిన వ్యక్తుల నుండే వేధింపులకు గురి అవుతున్నారని, అలాంటి సందర్భాల్లో ఎలాంటి భయం లేకుండా షీ టీంను సంప్రదించాలని, ఫిర్యాదుదారుల వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. ఫిర్యాదుల కోసం సంప్రదించాల్సిన నంబర్లు: అత్యవసర నంబర్: 100, షీ టీం వాట్సాప్ నెంబర్ : 8712656935 సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ: 1930. అలాగే విద్యార్థినిలు టి - సేఫ్ యాప్ ఉపయోగించడం ద్వారా ప్రయాణాన్ని సురక్షితంగా చేసుకోవచ్చని, సోషల్ మీడియాలో వ్యక్తిగత వివరాలు పంచుకోవద్దని, అనుమానాస్పద లింకులను క్లిక్ చేసి సైబర్ నేరాల బారిన పడకూడదని సూచించారు. ఒకవేళ సైబర్ నేరాల బారిన పడిన అధైర్య పడకుండా వెంటనే సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930 ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా గుడ్ టచ్ - బ్యాడ్ టచ్ అవగాహన, పోక్సో చట్టం, మహిళా అలాగే బాలల రక్షణ చట్టాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కస్తూరిబాగాంధీ బాలికల పాఠశాల, జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్ సునీత, అధ్యాపక సిబ్బంది, 300 మంది విద్యార్థినీలు, షీ టీం సిబ్బంది ఏ ఎస్ ఐ. సుధాకర్, హెడ్ కానిస్టేబుల్ సుధాకర్, అరుణ, పార్వతి, సౌభాగ్య, భరోసా సిబ్బంది మౌనిక, బేబీ, ఏ హెచ్ టి యు సుప్రజ, తదితరులు పాల్గొన్నారు.

# నూతన కార్యక్రమానికి శ్రీకారం- స్వచ్ఛ సింగితం







-మన మహనీయులు -మన బాధ్యతలు.
సంగారెడ్డి జనవరి 07 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.
రాయికోడ్ మండలంసింగితం గ్రామ ప్రజలకు నమస్కారం, మన సింగితం గ్రామంలో మహనీయుల మరియు త్యాగధనుల విగ్రహాలు ఉన్నాయి. వారు మన దేశం కోసం, సమాజం కోసం చేసిన సేవలను గుర్తుచేసుకుంటూ ఆ విగ్రహాలను ఏర్పాటు చేసుకున్నాం. కానీ, దుమ్ము ధూళితో ఉన్న ఆ విగ్రహాలను చూసి ఊరుకోవడం మన సంస్కారం కాదు. మన గ్రామానికి అలంకారంగా, మనందరికీ స్ఫూర్తిగా నిలిచిన ఆ మహనీయుల విగ్రహాలను శుభ్రం చేసి, వారికి తగిన గౌరవం ఇవ్వాలని మన గ్రామ సర్పంచ్ మరియు నూతన పాలకవర్గం నిర్ణయించారు.
అందుకే,
“స్వచ్ఛ సింగితం - మన మహనీయులు మన బాధ్యత“ పేరుతో మన గ్రామంలోని అన్ని విగ్రహాలను నీటితో కడిగి, శుభ్రం చేయాలి అని సంకల్పించాము. ఈ మంచి పనిలో మీ వంతు సహాయం అందించడానికి, లేదా మాతో కలిసి పాల్గొనడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని కోరుతున్నాము. రండి.. మన ఊరి గొప్పతనాన్ని చాటుదాం మన గ్రామంలోని మహనీయుల విగ్రహాలు
1.Dr.B.=. అంబేద్కర్
2.ఛత్రపతి శివాజి
3.మహాత్మా బసవేశ్వర
మరియు
4.ముస్లిం జండా కట్ట వద్ద

కార్యక్రమం వివరాలు:
1.ప్రతి నెల మొదటి వారం లో ఒక్క రోజు.
2. మహనీయుల విగ్రహాలని నీటితో కడిగి శుభ్రపరచడం.
3. పరిసరాలను శుభ్రపరచడం
ఇట్లు
శ్రీమతి శ్రీ K.శ్రావణి నిరంజన్
సర్పంచ్ -సింగితం
గ్రామ పంచాయతీ కార్యాలయం సింగితం.

# జన్నారం ‘ఫాస్ట్ ఫుడ్‘ దందాపై అధికారుల ఉక్కుపాదం: “తెలంగాణ పత్రికా“ కథనంతో కదిలిన యంత్రాంగం!






జన్నారంలో ఫాస్ట్ ఫుడ్ మాఫియా: చికెన్ పేరుతో పిండి ముద్దలు.. ప్రజల ప్రాణాలతో చెలగాట

-హోటళ్లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లపై ఫుడ్ ఇన్‌స్పెక్టర్ ‘మెరుపు దాడులు‘
-అధికారుల రాకతో దుకాణాలు మూసి యజమానుల పరారీ..
-చికెన్ పేరుతో విషాన్ని వడ్డిస్తే జైలుకే: ఫుడ్ ఇన్‌స్పెక్టర్ వాసురామ్ హెచ్చరిక

తెలంగాణ పత్రిక ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో జితేందర్ జనవరి 7 :
జన్నారం మండల కేంద్రంలో యథేచ్ఛగా సాగుతున్న ఫాస్ట్ ఫుడ్ మాఫియా ఆగడాలపై “తెలంగాణ పత్రిక“ లో ప్రచురితమైన కథనం జిల్లా యంత్రాంగాన్ని ఉలిక్కిపడేలా చేసింది. “చికెన్ పేరుతో పిండి ముద్దలు.. ప్రజల ప్రాణాలతో చెలగాటం“ అనే శీర్షికతో వెలువడిన వార్తకు స్పందించిన ఫుడ్ సేఫ్టీ అధికారులు, బుధవారం జన్నారంలో ముమ్మర తనిఖీలు చేపట్టారు.

హడలెత్తిన నిర్వాహకులు.. షట్టర్లు వేసి పరారీ!
ఫుడ్ ఇన్‌స్పెక్టర్ వాసురామ్ ఆధ్వర్యంలో అధికారులు తనిఖీలకు వస్తున్నారనే సమాచారం తెలియగానే మండల కేంద్రంలోని పలు ఫాస్ట్ ఫుడ్ సెంటర్ల నిర్వాహకులు హడలిపోయారు. లోపల జరుగుతున్న అక్రమాలు బయటపడతాయనే భయంతో మెజారిటీ సెంటర్లను హుటాహుటిన మూసివేసి యజమానులు పరారయ్యారు. ఈ పరిణామం జన్నారంలో ఫాస్ట్ ఫుడ్ వ్యాపారం ఎంత అస్తవ్యస్తంగా ఉందో అద్దం పడుతోంది.

‘న్యూ స్వాద్‘ బరితెగింపుపై విచారణ
ఇటీవల కవ్వాల్ ఉపాసర్పంచ్ నల్ల తెగల విష్ణు పట్ల ‘న్యూ స్వాద్ ఫాస్ట్ ఫుడ్‘ యజమాని రమేష్ ప్రవర్తించిన తీరుపై అధికారులు ఆరా తీశారు. చికెన్ పేరుతో పిండి ముద్దలు వడ్డిస్తూ, ప్రశ్నించిన ప్రజాప్రతినిధికే ఎదురుసమాధానం చెప్పడంపై స్థానికుల నుంచి ఫిర్యాదులు వెల్లువెత్తాయి. నాణ్యత లేని ఆహారం విక్రయిస్తూ అహంకారంతో వ్యవహరిస్తే లైసెన్సులు రద్దు చేస్తామని అధికారులు హెచ్చరించారు.

తనిఖీల్లో బయటపడ్డ చేదు నిజాలు!
తెరచి ఉన్న పలు హోటళ్లు, రెస్టారెంట్లు మరియు బేకరీలలో ఫుడ్ ఇన్‌స్పెక్టర్ స్వయంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా షాకింగ్ విషయాలు వెలుగులోకి వచ్చాయి:
**నల్లటి ఆయిల్:** పదే పదే మరిగించిన క్యాన్సర్ కారక నల్లటి ఆయిల్‌ను వాడుతున్నట్లు గుర్తించారు.
**నిబంధనల ఉల్లంఘన:** కమర్షియల్ సిలిండర్లకు బదులు గృహ వినియోగ గ్యాస్ సిలిండర్లను యథేచ్ఛగా వాడుతున్నట్లు తేలింది.
**అపరిశుభ్రత:** కిచెన్ పరిసరాలు ఈగలు, మురికితో నిండి ఉండటంపై అధికారులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

నమూనాల సేకరణ.. నోటీసుల జారీ
అధికారులు వివిధ హోటళ్ల నుండి ఆహార నమూనాలను సేకరించి ల్యాబ్‌కు పంపారు. నిబంధనలు పాటించని పలువురు యజమానులకు అక్కడికక్కడే షోకాజ్ నోటీసులు జారీ చేశారు. ఫుడ్ ఇన్‌స్పెక్టర్ వాసురామ్ మాట్లాడుతూ.. “ప్రజల ఆరోగ్యం కంటే ఎవరి లాభాలూ ముఖ్యం కాదు. చికెన్ స్కిన్ వాడినా, మోతాదుకు మించి టెస్టింగ్ సాల్ట్ కలిపినా కఠిన చర్యలు తప్పవు. తనిఖీలు ఇక్కడితో ఆగవు, నిరంతరం కొనసాగుతాయి. ముందస్తు సమాచారంతో షాపులు మూసివేసిన వారిపై కూడా నిఘా ఉంచుతాం“ అని స్పష్టం చేశారు.

# జాతీయ రహదారి 65పై రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమం

-డెక్కన్ టోల్ ప్లాజా లిమిటెడ్ ఆధ్వర్యంలో వాహనదారులకు విస్తృత ప్రచారం
తెలంగాణ పత్రిక ప్రతినిధి జనవరి 7





సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలం జాతీయ రహదారి మాసోత్సవంలో భాగంగా డెక్కన్ టోల్ ప్లాజా లిమిటెడ్ ఆధ్వర్యంలో జాతీయ రహదారి65 పై ద్విచక్ర నాలుగు చక్రాల వాహనదారుల కోసం రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో రోడ్డు భద్రతకు సంబంధించిన ముఖ్యమైన నియమాలు ట్రాఫిక్ నిబంధనలను ఖచ్చితంగా పాటించాల్సిన ఆవశ్యకత గురించి వాహనదారులకు వివరించారు హెల్మెట్ సీటుబెల్ట్ వినియోగం వేగ నియంత్రణ మద్యం సేవించి వాహనం నడపకూడదనే అంశాలపై ప్రత్యేకంగా అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వాహనదారులకు అభినందనగా ఫ్లయర్లు స్టిక్కర్లు పంపిణీ చేశారు అలాగే రాత్రి వేళల్లో వాహనాలు స్పష్టంగా కనిపించేలా మూడు చక్రాల ఆటోలు మరియు ట్రక్కుల వెనుక భాగాలకు రెట్రో-రిఫ్లెక్టివ్ టేప్‌ను అమర్చారు ఇది ప్రమాదాలను నివారించడంలో కీలక పాత్ర పోషిస్తుందని నిర్వాహకులు తెలిపారు ఈ కార్యక్రమంలో మోటార్ వాహన తనిఖీ అధికారి మహేష్ కుమార్ పాల్గొని రోడ్డు భద్రతపై విలువైన సూచనలు అందించారు డీటీపీఎల్ సిబ్బంది సమన్వయంతో నిర్వహించిన ఈ అవగాహన కార్యక్రమం రహదారులను మరింత సురక్షితంగా మార్చే దిశగా తీసుకున్న కీలక ముందడుగుగా నిలిచింది. రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే లక్ష్యంగా ఇటువంటి అవగాహన కార్యక్రమాలను భవిష్యత్తులో కూడా కొనసాగిస్తామని డీటీపీఎల్ ప్రతినిధులు తెలిపారు. కార్యక్రమంలో డీటీపీఎల్ మేనేజర్లు విజయేందర్ రెడ్డి నాగరాజు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



# ముదిరాజ్ కులస్తుల నూతన సర్పంచ్ వార్డ్ మెంబర్ లకు ఘన సన్మానం

నర్సంపేట జనవరి 07 తెలంగాణ పత్రిక

నర్సంపేట మండలం, రాజేశ్వరరావు పల్లె గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సర్పంచిగా, వార్డు మెంబర్లుగా విజయం సాధించిన ముదిరాజ్ కుల బంధువులను పీఆర్ ముదిరాజ్ సేవా సమితి నాయకులు జటబోయిన రాజేందర్ ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పీఆర్ ముదిరాజ్ సేవా సమితి రాష్ట్ర నాయకులు పులి సదానంద, ముదిరాజ్ సింగారపు రామకృష్ణ, ముదిరాజ్ మాట్లాడుతూ, ముదిరాజు బిడ్డలు రాజకీయాలతో పాటు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతూ, ప్రజాస్వామ్యంలో ప్రజాప్రతినిధులుగా ఎన్నికవ్వడం అర్థపూర్ణమని అన్నారు. గెలిచిన అభ్యర్థులు ప్రజల మౌలిక సదుపాయాలు, విద్య, గ్రామ అభివృద్ధి పై నిరంతరం కృషి చేయాలని సూచించారు. గ్రామంలో నిరుపేద ముదిరాజు లకు ఎలాంటి సమస్యలు ఎదురైతే, పీఆర్ ముదిరాజ్ సేవా సమితి ఎల్లవేళలా అండగా నిలుస్తుందని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నూతన సర్పంచ్ బొజ్జ సుమలత - కృష్ణంరాజు ముదిరాజ్, వార్డు మెంబర్లు కీసరీ శ్రావణి, రంజిత్, మోటం హరీష్, బొజ్జ హరిత, రాకేష్, వార్డ్ కీసరి స్రవంతి, రమేష్ రెడ్డి, గణేష్, తాటికొండ గణేష్ తదితరులు పాల్గొన్నారు. పీఆర్ ముదిరాజ్ సేవా సమితి రాష్ట్ర నాయకులు పులి సదానంద, ముదిరాజ్ సింగారపు రామకృష్ణ, జటబోయిన రాజేందర్, ముదిరాజ్ బొజ్జ శంకర్, ముదిరాజ్ ఎన్ ఎం ఆర్ ముదిరాజ్ సేవా సమితి సేవకులు దండు చిరంజీవి కుల బంధువులు తదితరులు హాజరయ్యారు



## కేటీఆర్ ని కలిసిన మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక జనవరి 7

స్థానిక సంస్థల ఎన్నికలలో ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా బిఆర్ఎస్ పార్టీ బలపరిచి గెలుపొందిన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు మెంబర్ల ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో భాగంగా బుధవారం ఖమ్మానికి విచ్చేసిన బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసిన ఇల్లందు మాజీ శాసనసభ్యులు & నియోజకవర్గ ఇంచార్జ్ బానోతు హరి ప్రియ నాయక్, బిఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపక సభ్యులు దిండిగాల రాజేందర్, ఇల్లందు నియోజకవర్గ సీనియర్ భూక్య దళ్ సింగ్ నాయక్,



మాజీ పిఎసిఎస్ చైర్మన్ లక్కినేని సురేందర్



తదితరులు పాల్గొన్నారు

## కామారెడ్డి మున్సిపల్ అధికారులతో సమావేశమైన జిల్లా కలెక్టర్






కామారెడ్డి, జనవరి 7, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మున్సిపల్ కార్యాలయము లో బుధవారం మున్సిపల్ ఎన్నికల పై మున్సిపల్ అధికార్లు, వార్డు ఆఫీసర్ & బిల్ కలెక్టర్ లతో రివ్యూ మీటింగ్ తీసుకోవడం జరిగినది ఈ మీటింగ్ లో భాగముగా డ్రాఫ్ట్ పబ్లికేషన్ చేసిన ఓటరు లిస్ట్ లో అభ్యంతరాలు వచ్చిన వాటిని సవరించి మరియు ఫైనల్ ఓటర్ జాబితా తయారు చేసి రేపు మధ్యాహ్నం 4.00 గంటల వరకు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ఇట్టి మీటింగ్ లో అడిషనల్ కలెక్టర్ & ప్రత్యేక అధికారి, ఎమ్మార్వో ఇంచార్జీ కమిషనర్ డిపిఓ కార్యాలయ అధికారులు & సిబ్బంది పాల్గొన్నారు.

## మూడు కిలోల గంజాయి పట్టివేత ఇద్దరు వ్యక్తులు అరెస్ట్




నర్సంపేట /దుగ్గొండి జనవరి 07 తెలంగాణ పత్రిక

దుగ్గొండి మండలంలోని గిర్ని బావి సెంటర్లో దుగ్గొండి ఎస్సై తో పాటు పోలీస్ సిబ్బంది తన తో డ్యూటీ భాగంలో గిర్నిబావి దగ్గరలో బుధవారం రోజు మధ్యాహ్నం సమయంలో వెహికల్ చెకింగ్ చేస్తుండగా ఇద్దరు వ్యక్తులు ఆటో లో అనుమానాస్పదంగా కనిపించగా వారి ఆటోను తనికి చేయగా వారి దగ్గర సుమారు 3 కేజీల గంజాయి దొరికినది. ఆ దొరికిన గంజాయి తో పాటు ఆటో ను, 2 మొబైలు ఫోన్లు సీజ్ చేసి ఆ ఇద్దరి వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారని, దుగ్గొండి ఎస్సై రావుల రణధీర్ రెడ్డి తెలిపారు.

## కోదాడ బాలాజీనగర్ కాలనీకి , డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కు నిధులు మంజూరు చేయాలని మంత్రుల కు విజ్ఞప్తి



-హుజూర్నగర్ లో మంత్రులకు స్వాగతం పలికి సన్మానించిన కోదాడ మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం బాబు



కోదాడ : జనవరి 07(తెలంగాణ పత్రిక)

హుజూర్‌నగర్‌లో బుధవారం రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇందిరమ్మ ఇళ్ల కాలనీతో పాటు నియోజకవర్గంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించారు. ఈ సందర్భంగా చేపట్టిన పనుల పురోగతి, ప్రజలకు కల్పిస్తున్న మౌలిక సదుపాయాలపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. మంత్రుల పర్యటన సందర్భంగా కోదాడ మాజీ సర్పంచ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎర్నేని వెంకట్ రత్నం బాబు పుష్పగుచ్చాలు అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కోదాడ పట్టణంలోని బాలాజీనగర్ లో డబుల్ బెడ్ రూం ఇళ్ల కాలనీ అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేసి రహదారులు, డ్రైనేజీ, తాగునీటి వంటి మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని మంత్రులను కోరారు. కోదాడ లో డబుల్ బెడ్ రూం ఇళ్లు పూర్తి చేయాలని ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అన్ని కాలనీల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## షీ టీం భరోసా అవగాహన సదస్సు







పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- జనవరి 07. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-

మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డాక్టర్. శబరీష్ ఐపీఎస్ ఆదేశాల మేరకు, గూడూరు పిఎస్ పరిధిలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల, జూనియర్ కళాశాలల నందు షీ టీం భరోసా ఏ హెచ్ టి యు ఆధ్వర్యంలో, షీ టీం ఎస్ఐ సునంద ఈ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గూడూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ జి. సూర్య ప్రకాష్, సబ్ ఇన్ స్పెక్టర్ బి. గిరిధర్, షీ టీం సబ్ ఇన్ స్పెక్టర్ సునంద లు విద్యార్థినిల తో మాట్లాడుతూ.. సోషల్ మీడియా ద్వారా తెలియని వ్యక్తులతో పరిచయాలు పెంచుకోకూడదని, తద్వారా నీ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోకూడదని సూచించారు. చదువు మీద దృష్టి పెట్టాలని, చెడు ఆలోచనలకు తావివ్వకూడదని, అపరిచితుల ఫోన్ కాల్స్‌కి వ్యక్తిగత వివరాలు ఇవ్వకూడదని, వేధింపులు ఎదురైతే ధైర్యంగా ఫిర్యాదు చేయాలని, విద్యార్థినిల భద్రతే షీ టీం లక్ష్యం అని తెలిపారు. అలాగే మహిళలు ఎక్కువగా తెలిసిన వ్యక్తుల నుండే వేధింపులకు గురి అవుతున్నారని, అలాంటి సందర్భాల్లో ఎలాంటి భయం లేకుండా షీ టీంను సంప్రదించాలని, ఫిర్యాదుదారుల వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. ఫిర్యాదుల కోసం సంప్రదించాల్సిన నంబర్లు: అత్యవసర నంబర్: 100, షీ టీం వాట్సాప్ నెంబర్ : 8712656935 సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ: 1930. అలాగే విద్యార్థినిలు టి - సేఫ్ యాప్ ఉపయోగించడం ద్వారా ప్రయాణాన్ని సురక్షితంగా చేసుకోవచ్చని, సోషల్ మీడియాలో వ్యక్తిగత వివరాలు పంచుకోవద్దని, అనుమానాస్పద లింకులను క్లిక్ చేసి సైబర్ నేరాల బారిన పడకూడదని సూచించారు. ఒకవేళ సైబర్ నేరాల బారిన పడిన అధైర్య పడకుండా వెంటనే సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930 ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా గుడ్ టచ్ - బ్యాడ్ టచ్ అవగాహన, పోక్సో చట్టం, మహిళా అలాగే బాలల రక్షణ చట్టాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కస్తూరిబాగాంధీ బాలికల పాఠశాల, జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్ సునీత, అధ్యాపక సిబ్బంది, 300 మంది విద్యార్థినీలు, షీ టీం సిబ్బంది ఏ ఎస్ ఐ. సుధాకర్, హెడ్ కానిస్టేబుల్ సుధాకర్, అరుణ, పార్వతి, సౌభాగ్య, భరోసా సిబ్బంది మౌనిక, బేబీ, ఏ హెచ్ టి యు సుప్రజ, తదితరులు పాల్గొన్నారు.

## ఇషా ఫౌండేషన్ సందర్శించినబిబీపేట అయ్యప్ప స్వాములు

కామారెడ్డి, జనవరి 7, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాబిబిపేట మండల కేంద్రంలోని అయ్యప్ప స్వాములు శబరిమలై పోయే సందర్భంలో బుధవారం కోయంబత్తూర్ లో గల సద్గురు శ్రీ జగ్గీ వాసుదేవ్ నిర్వహణలో ఉన్న ఇషా ఫౌండేషన్ సందర్శించి ధ్యాన లింగం మరియు లింగ భైరవి ఆలయాలను సద్గురు తో పాటు అయ్యప్ప మాల స్వాములు పాల్గొన్నారు.

